ప్రజాబలం

14 మార్చ్ 2025 శుక్రవారం

# సుంకాలపై రణమా.. శరణమా?

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికైన నాటినుండీ దూకుడుగా వ్యవహరిస్తూ వాణిజ్య భాగస్వామ్య దేశాలు దిగుమతి సుంకాలు భారీగా తగ్గించకపోతే అమెరికా కూడా దీటుగా ప్రతీకార సుంకాలు విధిస్తుందని బెదిరించడం అనేక దేశాలకు కలవరం కలిగిస్తోంది. అమెరికాను మళ్ళీ గొప్పదేశంగా, ప్రబల ఆర్థికశక్తిగా రూపొందిస్తామని ట్రంప్ చెప్పడం శ్వేత జాతీయులకు, ఎలాన్‌మస్క్ వంటి ఆయన మద్దతుదారులకు శ్రవణ పేయంగా ఉన్నా సుంకాలపోరు వాణిజ్య యుద్ధాలకు దారి తీస్తుందేమోనని పలు దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికే ట్రిలియన్ డాలర్ల ద్రవ్యలోటులో ఉన్న అమెరికా పారిశ్రామిక రంగం కూడా సమస్యలతో సతమతమవుతున్నది. అమెరికాలో ఆదాయపు పన్ను శాఖను అంతర్గత రెవెన్యూ శాఖగా వ్యవహరిస్తారు. ఇప్పుడు విదేశీ రెవెన్యూ శాఖను ఏర్పరచి విదేశీ కంపెనీలు, వాణిజ్య సంస్థలనుండి సుంకాల పెంపుద్వారా అధిక ఆదాయాన్ని ఆర్జించి అమెరికా ఆర్థిక శక్తిని పెంచుతామని ట్రంప్ అంటున్నారు. ఎగుమతులు చేస్తున్న అన్ని దేశాలకు అమెరికా అతిపెద్ద వినియోగదారుల మార్కెట్‌గా వుంది. అయితే ఇలా ఎగుమతులు చేస్తున్న దేశాలు అమెరికా నుండి వచ్చే వస్తువులపై భారీగా దిగుమతి సుంకాలు విధిస్తూ ఆదాయం పొందుతూ, లాభపడుతూ సొంత పరిశ్రమలను కాపాడుకుంటూ అమెరికాకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నాయని, అమెరికా ఎగుమతిదార్ల ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నాయని ట్రంప్ ధ్వజమెత్తుతున్నారు. వివిధ దేశాల నుండి వచ్చే వివిధ రకాల వస్తువులపై వేర్వేరు సుంకాలు విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధమే అయినా ట్రంప్ ఖాతరు చేయడం లేదు. దిగుమతి సుంకాలు పెంచడం వల్ల వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం పెరిగినా ట్రంప్ పట్టించుకోవడం లేదు. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు సంపన్న దేశాల ఉత్పత్తులపై అధిక దిగుమతి సుంకాలు విధించడం ద్వారా తమ సొంత పరిశ్రమలను రక్షించుకునే వెసులుబాటు ఉండేది. ఆదిలో ధనికదేశాలు వీటిని అంతగా పట్టించుకోలేదు. వర్ధమాన దేశాలలో విద్యుత్ చార్జీలు అధికంగా ఉండటం, మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ ఖర్చు చేయాల్సి రావడం, రుణసౌకర్యాలలేమి, వడ్డీరేట్లు అధికంగా ఉండటం, కార్మికుల ఉత్పాదక సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల వస్తూత్పత్తి వ్యయం ఎక్కువగా ఉండి సంపన్న దేశాలతో పోటీపడలేవు. అందుకే గతంలో గాట్, ప్రపంచ వాణిజ్య సంస్థ చర్చల్లో బడుగు దేశాలకు అధిక దిగుమతి సుంకాలు విధించుకునే వెసులుబాటు కల్పించాయి. యాంత్రీకరణ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్ల సంపన్న దేశాల వస్తూత్పత్తి వ్యయం తక్కువ గనుక ధనిక దేశాలతో పేదదేశాలు పోటీపడలేకున్నాయి. వ్యవసాయేతర వస్తువులపై దిగుమతి సుంకాలు భారీగా తగ్గించాలని, లేదంటే ఆయా దేశాలపై దీటుగా సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యంలో భారత్‌కే మిగులు ఉన్నందున మన దేశం అమెరికాకు అవసరమైన మరిన్ని వస్తువులను ఎగుమతి చేయడం ద్వారా ఆ లోటును భర్తీ చేయవలసి వుంది. ఎగుమతులు పెరగాలంటే అమెరికా సుంకాలు సముచితంగా ఉండాలి. భారత్ దిగుమతి సుంకాలు ఎక్కువగా విధిస్తున్నందున దానికి దీటుగా సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. అందువల్ల ఇప్పుడు ఎగుమతి దిగుమతులలో ఉభయతారకమైన రీతిలో సంస్కరణలు చేపట్టి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. 2015 నుండి నాలుగైదు శాతం, వ్యవసాయేతర ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు 15% పెరిగాయి. అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వాములు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 5.6 శాతం వాణిజ్యం పెరిగింది. ఏప్రిల్, డిసెంబర్‌లో 45 బిలియన్ల వాణిజ్యం జరిగింది. భారత్‌కు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులుంది. సమాచార సాంకేతిక విజ్ఞానం, ఐటి సేవల ఎగుమతులు పెరిగాయి. భారత్ 17 శాతం దిగుమతి సుంకాలు విధిస్తుండగా, అమెరికా విధిస్తున్నది 3.3 శాతం. 60 బిలియన్ డాలర్ల వాణిజ్యంలో అమెరికా తదితర దేశాలకు 30 బిలియన్ స్మార్ట్ ఫోన్‌లే ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. అమెరికా గనుక భారత ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు పెంచితే మందులు, ఔషధాలు, ఎలక్ట్రానిక్, ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తుల ధరలు పెరిగి పోటీకి నిలవలేకపోవడం, దేశీయంగా ఉత్పత్తి తగ్గించవలసి రావడం, లే ఆఫ్‌లు, పాక్షిక నిరుద్యోగానికి దారితీయవచ్చు. సానబట్టిన వజ్రాలు, శుద్ధిచేసిన చమురు ఉత్పత్తులు, వాటిలో వాడేందుకు దిగుమతులు ఎక్కువ గనుక పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చు. అమెరికా నుండి మరింత ముడిచమురు కొనుగోలుపై చర్చలు జరుగుతున్నాయి. ఖరీదైన హార్లీ డేవిడ్సన్ మోటార్ సైకిళ్ళు, బోర్బన్ విస్కీ దిగుమతులపై ప్రధాని మోడీ పర్యటనకు ముందే మన దేశం సుంకాలు తగ్గించి అమెరికాను ప్రసన్నం చేసుకుంది. అమెరికాకు భారత్ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు ఎక్కువ గనుక వాటిపై దిగుమతి సుంకాలు పెంచితే భారత్‌కు నష్టం. అమెరికా పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలైన ఇవై, ఆక్సెంచర్, ఐబిఎం, గూగుల్, మైక్రోసాఫ్ట్, జైన్ ప్యాక్ట్ తదితర కంపెనీలలో వేలాది మంది భారతీయులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, పుణె నగరాల్లో, అమెరికాలోని వివిధ నగరాలలో పని చేస్తున్నారు. భారత్ ఐటి ఇంజనీర్ల సామర్థ్యంపై అమెరికా కంపెనీలకు కొండంత నమ్మకముంది. న్యూయార్క్, న్యూజెర్సీ, టెక్సాస్, వర్జీనియా సహా పలు రాష్ట్రాలు, నగరాలలో వేలాది మంది భారతీయులు పని చేస్తూ అమెరికా ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకు ఎంతో దోహదపడుతున్నారు. ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడు, సూపర్ అధ్యక్షుడిగా పేరొందిన అమెరికా పారిశ్రామిక దిగ్గజం ఎలాన్ మస్క్ భారత్‌లో వాణిజ్య విస్తరణకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రపంచంలో ఎక్కువ వస్తువులను దిగుమతి చేసుకునే దేశాలలో 3.3 ట్రిలియన్లతో అమెరికా అగ్రస్థానంలో ఉంది. చైనా 2.6 ట్రిలియన్లు, జర్మనీ 1.5 ట్రిలియన్ల వస్తువులు దిగుమతి చేసుకుంటున్నాయి. నెదర్లాండ్స్, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, భారత్, హాంకాంగ్, దక్షిణ కొరియాలది ఆ తర్వాత స్థానం. వాటికి కస్టమ్స్ సుంకాలను పెంచే శక్తి వుంది. అమెరికా 180 దేశాల నుండి వివిధ వస్తువులను దిగుమతి చేసుకుంటోంది. అందువల్ల దిగుమతి సుంకాలు పెంచుతామని ట్రంప్ చేసే హెచ్చరికల అమలు సాధ్యం కాకపోవచ్చు. ఈలోగా బెదిరింపుల ద్వారా కొంతైనా ఫలితం సాధించాలని ట్రంప్ ఎత్తుగడ. సేవల ఎగుమతులపై ట్రంప్‌కు అంత పట్టింపులేదంటున్నారు. మన దేశం నుండి మందులు ఔషధాలు, టెలికాం, ఎలక్ట్రానిక్, జౌళి వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, కంప్యూటర్లు, ఆటో విడిభాగాలు, జౌళి వస్త్రాల తయారీ యంత్రాల ఎగుమతులు ఎక్కువ. ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తి అమెరికాలో లేనందున వాటి దిగుమతులు తప్పవు. పూర్తిగా తయారైన వాహనాలపై ప్రస్తుతం భారత్ విధిస్తున్న 125 శాతం సుంకాన్ని 20 శాతానికి తగ్గించాలని అమెరికా డిమాండ్. అలా చేస్తే ఎలాన్ మస్క్ ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులకు మేలు. ట్రంప్ ప్రారంభించిన సుంకాల పోరు, వాణిజ్య యుద్ధాలకు సదా సంసిద్ధమని, వెనక్కు తగ్గేది లేదని చైనా ఇప్పటికే స్పష్టం చేసింది. మెక్సికో, కెనడా, చైనా తదితర దేశాలు కూడా ప్రతీకార సుంకాలు విధించాయి. భారత్ కూడా భారీగా సుంకాలు విధిస్తున్నందున దీటుగా చర్యలుంటాయని, మినహాయింపు లేదని ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో మన వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ హుటాహుటిన అమెరికా వెళ్లి వాణిజ్య మంత్రితో, అధికారులతో వారం రోజులపాటు చర్చలు జరిపి వచ్చారు. ప్రస్తుతం భారత పారిశ్రామిక ప్రతినిధులతో చర్చిస్తున్నారు. ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని, సహకారాన్ని పెంపొందించుకోవాలని సంయుక్త ప్రకటనలో ఆకాంక్షించారు. గ్రీన్‌లాండ్‌ను, గాజాను కొంటాం, పనామా కాలువను స్వాధీనం చేసుకుంటాం,





# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13 :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విలువలు కలిగిన గుణాత్మక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం,జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు,వంట శాల,హాజరు పట్టిక,పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వేసవికాలంలో వడదెబ్బకు గురి కాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని,విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులు పఠనా సామర్థ్యాలను పరీక్షించి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సామరస్య వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకోవాలి

## - రాత్రి 10 గంటల వరకు బిర్యాని పాయింట్ మూసివేయాలీ

## - ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు

జమ్మికుంట గుల్జార్ మసీదు దగ్గర ఉపవాస దీక్షలో ఉన్న పలువురు ముస్లింలతో సమావేశమైన సీఐ, హెూలీ, రంజాన్ మాసంలో శుక్రవారం రేపు ఒకే రోజు రానున్న సందర్భంలో ప్రజలందరూ సౌభ్రాతృత్వంతో మెలగాలని, హెూలీ అన్ని మతాలవారు జరుపుకుంటారు కావున అందరు కూడా వారి వారి అభీష్టం మేరకే హెూలీ సంబరాల్లో పాల్గొనాలని, అన్య మతాల వారిపై బలవంతంగా రంగులు చల్లె ప్రయత్నం చేయవద్దని, ఎవరైనా అలా ప్రయత్నిస్తే వారినీ సున్నితంగా తెలపాలని అన్నారు. ఏవైనా ఘర్షణ వాతావరణం నెలకొంటే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు. అలాగే హెూలీ సందర్భంగా స్థానిక ప్రజలు మరియు బిర్యానీ పాయింట్ సెంటర్ వారితో మాట్లాడుతూ రాత్రి 10 గంటల వరకు బిర్యాని పాయింట్ మూసివేయాలని మరియు హెూలీ రోజున వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వెళ్లకూడదని మరియు రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలని, వాహనాలపై వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రశాంత వాతావరణంలో వారి వారి ఇంటి వద్ద హెూలీ సంబరాలు జరుపుకోవాలని సిఐ సూచించారు.



# ఈ నెల 15 నుంచి ఏ.ఐ . ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -13 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఈ నెల 15 వ తేదీ నుంచి జిల్లాలలో ఎంపిక చేసిన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఏ.ఐ ను వినియోగిస్తూ సులభతరంగా విద్యాబోధన చేసేందుకు చర్యలు చేపట్టాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విద్యా బోధన పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఫిబ్రవరి నెలలో సర్కార్ బడిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద 6 జిల్లాలో ప్రారంభించామని,ప్ అది మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని మార్చి 15 నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, అభ్యాస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి జిల్లాలో కొన్ని ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ముందస్తుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఏ.ఐ వినియోగిస్తూ సులభతరంగా విద్యా బోధన చేయాలని అన్నారు. ఏ.ఐ. కోర్సు ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు వీలుగా ప్రతి పాఠశాలలో ఐదు కంప్యూటర్లు, అవసరమైన ఇంటర్నెట్ కనెక్షన్, హెడ్ ఫోన్స్ ఇతర సామాగ్రి అందుబాటులో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు.

జిల్లాలో ముందుగా ఎంపిక చేసిన పాఠశాలలో ఏ ఏ కోర్సు ద్వారా విద్య బోధన జరుగుతుందని, ఇక్కడ వచ్చే ఫలితాలను అంచనా వేస్తూ భవిష్యత్తులో దీన్ని మరింత విస్తరించి ఎందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లను ఉపయోగించి విద్యార్థులకు శిక్షణ ఇప్పించాలని పేర్కొన్నారు ముందుగా విద్యార్థులు తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి వారితో వారికి ఎఫ్ఎల్ఎం తో వచ్చే ఫలితాలను వివరించాలని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చదవడం రాయడం లో ఇలాంటి ఇబ్బంది పడకుండా చూడాలని ఉంది ప్రధాన ఉద్దేశం కంప్యూటర్లు ఇతర సామాగ్రి కోసం స్వచ్ఛంద సంస్థలను ఇతర సంస్థలను నుంచి సహాయం తీసుకోవచ్చు అని తెలిపారు అలాగే ఆయా జిల్లాల్లో అవసరమైన సామాగ్రి ఇతర పరికరాలు వివరాలను తమకు పంపించాలని సెక్రెటరీ విద్యాశాఖ సెక్రటరీ సూచించారు.

# రాజకీయ పార్టీల సమన్వయంతో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13 :** గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ లోగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు తమ జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఓటరు జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణ అంశాలపై సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశం తీరు తెలిసేలా వీడియో,ఫొటోలు కవరేజ్ చేయాలని,రిజిస్టర్లు నిర్వహించాలని,మినిట్స్ ఆఫ్ మీటింగ్ సి.ఈ.ఓ. రాష్ట్ర వెబ్సైట్లో నమోదు చేయాలని తెలిపారు. పార్టీల ప్రతినిధులకు ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తు ఫారాలు 6,7,8 లపై వివరించాలని,నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై వచ్చే దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీలోగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల 15వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, మినిట్స్ ఆఫ్ మీటింగ్ పూర్తి వివరాలు ఫొటోలు, వీడియోలతో ఎన్నికల సంఘం వెబ్సైట్లో నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో 1 వేయి 470 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని,2, 3 రోజులలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రామారావు,హరికృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారి కె.వై.ప్రసాద్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి అధ్యక్షతన యాసంగి 2024 - 25 కాలము సన్నాహక సమావేశం



ప్రజాబలం ప్రతినిధి తేది.13.3.2025.ములుగు జిల్లా.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి అధ్యక్షతన యాసంగి 2024 - 25 కాలము సన్నాహక సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కాంట తార్పొలిన్, మంచినీరు ప్రతి కొనుగోలు కేంద్రం

నందు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ కూడా అందుబాటులో ఉండవలసిందిగా సంబంధిత శాఖ అధికారులకు మరియు స్టేట్ హెూల్డర్స్ కు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రంలో సదుపాయాలను కల్పించవలసిందిగా ఆదేశించినారు. %ఖీూా% ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి మిల్లు ట్యాగ్ చేయబడిన రైస్ మిల్లు పంపవలసిందిగా ఆదేశించారు.

ఇందులో వరి కొనుగోలు సేకరణలో భాగస్వాములైన, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పౌర సరఫరాధికారి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ ములుగు, డిస్టిక్ట్ కోపరేటివ్ ఆఫీసర్, డిస్టిక్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్, మేనేజర్ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్, హార్టికల్చర్ ఆఫీసర్, డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఎఫ్ సి ఐ మేనేజర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు ప్రతినిధులు హాజరయ్యారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా ఎస్పి మహేష్ బి గితే



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో జిల్లా ఎస్పీకి స్వస్థితో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు వేద పండితులు.ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారి కళ్యాణ మండపంలో అర్చుకులు వేదోక్త ఆశీర్వాదం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు.ఎస్పి వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత చారి ఉన్నారు.

# దివ్యాంగులు తప్పనిసరిగా యు.డి.ఐ.డి.పొందాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13 : ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని దివ్యాంగులు తప్పనిసరిగా యునిక్ డిసెబిలిటి ఐ.డి. కార్డు పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, ఆర్.ఎం.ఓ.భీష్మ లతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,సహాయ ప్రాజెక్టు మేనేజర్లు,ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మీ-సేవ ఆపరేటర్లకు సదరం నుండి యు.డి.ఐ.డి.బదిలాయింపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత సదరం సర్టిఫికెట్కు బదులుగా యు.డి.ఐ.డి. పొందేందుకు అర్హులు పోర్టల్ %ఓఓఓ.ఝఘజశ్రీఖఎఝఖఝతీఎ.వ్రశీజ.అఅ%,మీ-సేవ కేంద్రాల ద్వారా వారి వివరాలు నమోదు చేసి యు.డి.ఐ.డి. కార్డు పొందాలని, ఈ విషయంపై గ్రామాలు, మండలాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.మార్చి-2025 నుండి 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి పత్రము పొందేందుకు యు.డి.ఐ.డి. పోర్టల్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన లబ్ధిదారులకు యు.డి.ఐ.డి.కార్డు పోస్టు ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు అందించడం జరుగుతుందని,ఆన్ లైన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చుని తెలిపారు.ఇప్పటికే సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్న దివ్యాంగులు రాష్ట్రంలో ఫించన్లు,ఇతర ప్రయోజనాలను పొందే విధాలను వివరించారు. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు తమ వివరాలు నమోదు చేసుకొని యునిక్ డిసెబిలిటి ఐ.డి.కార్డు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి విక్రయదారుల దుకాణాలు కేటాయింపు కొరకై దరఖాస్తులు

రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి-13 (ప్రజాబలం ప్రతినిధి)సిరిసిల్ల పట్టణములో గుర్తించబడి ఉన్న వీధి విక్రయదారులకు వారి వ్యాపార అభివృద్ధి కొరకై వీధి విక్రయదారుల దుకాణాలు దిగువ చూపిన ఏరియాలో మెప్మా మునిసిపల్ కమిషనర్, ఆధ్వర్యంలో స్థాపించబడి ఉన్నవి. బతుకమ్మ ఘాట్ (16), నెహ్రూ పార్క్ (2), శివనగర్(8) బి. వై నగర్ (10), తారక రామారావు నగర్ (15). చొప్పున మొత్తం (51 ) కావున పై ఏరియాలో అందుబాటులో ఉన్న వీధి విక్రయదారుల దుకాణాలు కేటాయింపు కొరకై ఆసక్తి కలిగిన వీధి విక్రయదారులు తేది: 20.03.2025 లోపు సిరిసిల్ల పురపాలక సంఘం ద్వారా జారి చేసిన స్ట్రీట్ వెండర్ ఐడి కార్డుతో పాటు, ఆధార్ కార్డు, వోటర్ ఐడి, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, వెండింగ్ ఫోటో, పాస్ పోర్ట్ సైజు ఫోటో లు జత చేస్తూ మునిసిపల్ ఆఫీస్ నందు మెప్మా సెక్షన్ లో ధరఖాస్తులను సమర్పించగలరు. ఒక షాప్ కు ఒకటి కంటే ఎక్కువ అప్లికేషన్స్ వచ్చిన పిదప డ్రా పద్ధతి లో కేటాయించబడుతుందని. మున్సిపల్ కమిషనర్ వి సమ్మయ్య తెలిపారు.

## అన్నదాతల ఆక్రందనలు కనిపించడం లేదా? తెలంగాణ ప్రభుత్వం పై మండిపడ్డ బండి

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:మార్చి 13 : కాలువల్లో నీళ్లు ఉన్న పొలాల్లోకి ఎందుకు వదలడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. పది లక్షల ఎకరాల్లో పంటలు ఎండినా కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని విమర్శలు గుప్పించారు. గురువారం బండి మీడియాతో మాట్లాడారు. అన్నదాతల ఆక్రందనలు కనిపించడం లేదని మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించుకోవాలని అడిగారు. రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని, రుణమాఫీ పూర్తి చేయలేదని, పంటన నష్ట పరిహారం ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. రైతు సంక్షేమ రాజ్యమంటే ఇదేనా? అని ఎద్దేవా చేశారు. రాజకీయ నాయకుల స్టేచర్ గురించి మాట్లాడడం కాదు రైతుల భవిష్యత్ గురించి ఆలోచన చేయాలని బండి కోరారు. అసెంబ్లీలో రైతుల సమస్యలపై చర్చలు జరిపి కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి విషయం కేంద్రంపై నెట్టేయడం సరికాదని చురకలంటించారు.

# ఎం జె పి గురుకులాల్లో బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి ,ఆర్ సి ఓ గోపీచంద్ రాథోడ్



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 13: మహాత్మ జ్యోతిబాపూలే బాలుర,బాలికల గురుకులాల్లో6,7,8,9 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలనిఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గురుకులాల ఆర్ సి ఓ గోపీచంద్ రాథోడ్ తెలిపారు.మార్చి 31 వరకు అప్లై చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 20వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 1,50000, పట్టణ పరిసర ప్రాంత విద్యార్థులకు రెండు లక్షలకు మించరాదన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు బోనఫైడ్,ఆధార్ కార్డ్, ఫోటోపై సంతకం,ఫోన్ నెంబర్ ఈమెయిల్ ఐడి, కులధృవీకరణ పత్రం, ఆదాయపత్రం ఉండాలన్నారు.ఆరవ తరగతి ప్రవేశానికి 31. 8.2025 నాటికి 12 సంవత్సరాలు మించ కూడదు అన్నారు 10 సంవత్సరముల లోపు వయసు కలిగి ఉండాలన్నారు.ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు రెండు సంవత్సరాలు మినహాయింపు కలదన్నారు.హాల్ టికెట్లు ఏప్రిల్ 15న డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.150 రూపాయలు చెల్లించి ఈమెయిల్ ఐడి నెంబర్ %www.mjptbcwreis.telangana.gov.in% వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫోన్ నెంబర్040.23328266సంప్రదించాలన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

## -ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు సైకిళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:: కార్యకర్తల ఆనందోత్సహాలు, కోలాహలం నడుమ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి గురువారం నాడు ఉదయం పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, తెలంగాణ జాగృతి శ్రేణులు, అభిమానులు ఆమె నివాసానికి తరలివచ్చారు. హైదరాబాద్లోని నంది నగర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆశిస్సులు తీసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా తన నివాసానికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు డప్పు చప్పులు, గజమాలతో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలందరినీ కలుసుకున్న ఎమ్మెల్సీ కవిత... ప్రతి ఒక్కరిని పేరుపేరున పలకరించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.మరోవైపు, ఎమ్మెల్సీ కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని జాగృతి సీనియర్ నాయకులు పర్వతనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు సైకిళ్ల పంపిణీ జరిగింది. ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా శ్రీధర్ రావు సైకిళ్లను పంపిణీ చేయించారు. అదే విధంగా వికలాంగుడికి ట్రై స్కూటీ కూడా పంపిణీ చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు బొల్ల శివ శంకర్ ఆధ్వరంలో బీసీ కుల సంఘాల నేతలు ఎమ్మెల్సీ కవిత ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు కాగా, తన నివాసంలో వేడుకల తర్వాత శాసన మండలికి వెళ్లగా... అక్కడ బీఆర్ఎస్ పార్టీ శాసన మండలి పక్షం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూధనా చారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా, శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్ష కార్యాలయంలోనూ కేక్ కట్ చేయించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ



మంత్రులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రా రెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎంఎల్సీ సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ చైర్మన్లు దేవి ప్రసాద్ , అయాచితం శ్రీధర్, రాజీవ్ సాగర్ , దూదిమెట్ల బాల్ రాజ్, రామ్ చందర్ నాయక్ , వెంకటేశ్వర్ రెడ్డి, రజిని సాయి చంద్ , గెల్లు శ్రీను, మఠం భిక్షపతి, గజ్జెల నగేష్, టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్ర తనోభ, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్, శుభప్రద పటేల్ , ఇంతియాజ్ ఇషాక్ , నిజామాబాద్ మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మోహన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అయేషా ఫాతిమా, విజిత్ రావు, అభిలాష్ రావు, రూప్ సింగ్, రామ్ బాబు యాదవ్ , హమాలీ శ్రీను, మారయ్య, జాగృతి నాయకులు మరియు శ్రేణులు ఎమ్మెల్సీ కవిత నివాసానికి వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. వినూత్న రీతిలో కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో వేడుకలు బీఆర్ ఎస్ పార్టీ, తెలంగాణ జాగృతి కార్యకర్తలు వినూత్న రీతిలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఒడిశాలోని పూరీలో సముద్ర తీరంలో ఎమ్మెల్సీ కవిత సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. జన్మదినం సందర్భంగా ఒడిశా కళాకారుల నృత్యాలు స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. పూరీ సముద్రం చెంద రూపుదిద్దిన సైకత శిల్పం చూపరులను ఆకట్టుకుంటుంది. సైకత శిల్పంలో "కవిత ది ఫేస్ బిహైండ్ బతుకమ్మ గ్లోబల్ రీచ్" అని అందులో పేర్కొన్నారు. కళాకారులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు.ఎమ్మెల్సీ కవితపై చిన్నూ గౌడ్, మట్టా చౌదరి లఘు చిత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నూ గౌడ్, మట్టు చౌదరి రూపొందించిన ప్రత్యేక లఘు చిత్రం అందర్నీ ఆకట్టుకుంటోంది. నాలుగు నిమిషాల నిడివి గల ఈ లఘు చిత్రం దక్షిణ కన్నడ జిల్లాలో చిత్రీకరించారు. అక్కడ పారే సెలయేరులు, నదుల్లో పడవలపై విన్యాసాలతో కూడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. "హ్యాపీ బర్డే కవితక్క" అని పేర్కొని బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాలను ఆహ్లాదకరమైనటువంటి ప్రకృతి రమణీయ ప్రాంతాల్లో రెపరెపలాడించారు.

## రాబోయే 5 ఏళ్లలో ఏపీలో 6,702 కొత్త డెయిరీలు: అమిత్ షా

న్యూఢిల్లీ, దేశవ్యాప్తంగా పాు పాల ఉత్పత్తులను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించిందని కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. రాజ్యసభలో ఎంపీ అడిగిన ప్రశ్నకు ఆయన రాత పూర్వకంగా బదులిచ్చారు. శ్వేత విప్లవం 2.0లో భాగంగా దేశవ్యాప్తంగా 56,586 కొత్త డెయిరీ సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో 6,702 కొత్త డెయిరీ సహకార సంఘాలు ఏర్పాటు చేస్తాం. నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డుబ్ఎన్డీడీబీ ఆధ్వర్యంలో వీటిని నెలకొల్పుతాం మొత్తం పాల ఉత్పత్తిలో ఏపీ వాటా 6 శాతం అని అమిత్ షా తెలిపారు.

# విజయసాయి అప్రూవర్ గా మారుతున్నారా...



విజయవాడ, మార్చి 13, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి మనసులో తాను లేనన్న విషయం తెలియగానే మనసు విరిగిపోయిందని వైసీపీలో తను ఒక్కొక్క మెట్టు దిగుతున్న కొద్ది కొంతమంది ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ జగన్ చుట్టూ ఒక కోటరీ లా తయారయ్యారని " వైసిపి మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. పార్టీ నుంచి బయటికి వెళ్లిపోతున్న టైంలో అధినాయకత్వంపై ఎలాంటి విమర్శలు చేయని సాయి రెడ్డి విజయవాడలో సిఐడి ముందు విచారణకు హాజరైన సమయంలో మీడియా ముందు తన వేదనంతా బయట పెట్టేశారు. కాకినాడ పోర్టులో వాటాలను విజయసాయిరెడ్డి, అల్లుడి సోదరుడు శరత్ చంద్రరెడ్డి,వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్‌రెడ్డి బలవంతంగా లాగేసుకున్నారని పోర్టు యజమాని ఐఎ రావు సిఐడికి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు పెట్టి సీఐడీ నోటీసులు అందజేసింది. మొదట్లో చంద్రబాబు నాయుడిపై విజయ సాయిరెడ్డి నిప్పులు చెరిగారు. అది గతం ఇప్పుడు ఆయన వైసీపీ మాజీ నేత. అందుకే కానీ బుధవారం విచారణకు హాజరైన తర్వాత ఆయన శైలి మారిపోయింది. ప్రధానంగా వైసిపి హైకమాండ్‌ని టార్గెట్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు.కాకినాడ పోర్టు వివాదంలో తన పాత్ర లేదని చేసిందంతా వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి అని చెప్పారు. వాళ్ళు అమెరికా వెళ్ళినప్పుడు కేసు వేసిన కె.వి రావు ఇంట్లోనే ఉండేవారిని ఆరోపించారు విజయసాయిరెడ్డి. అలాగే ఈ కేసుకు సంబంధం లేని మద్యం స్కాంపై కూడా మాట్లాడుతూ అప్పటి జగన్ ప్రభుత్వం అడ్వైజర్ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కనుసన్నల్లోనే వ్యవహారం నడిచిందని బాంబు పేల్చారు. ఆ కేసులో కూడా విజయసాయిరెడ్డి సహా వైసీపీకి చెందిన చాలా ముఖ్యమైన వాళ్ళ పేర్లు ఉన్నాయి. దీనిపై సిట్ వేశారు ప్రస్తుతం విచారణ సాగుతోంది. త్వరలోనే కొన్ని పెద్ద తలకాయల అరెస్టులు తప్పవని అంటున్నారు.వైసీపీ నుంచి ఎవరైనా తనపై విమర్శలు చేస్తే చాలా విషయాలు మాట్లాడతా అంటూ విజయసాయిరెడ్డి వార్నింగ్ పంపించారు. దీనితో విజయసాయిరెడ్డి త్వరలో అప్రూవర్‌గా మారతారా అంటూ ఏపీ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. విచిత్రంగా సాయి రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేసినా పార్టీ నుంచి పెద్ద లీడర్లు ఎవరూ ఇంతవరకూ స్పందించలేదు. దాంతో విజయసాయి రెడ్డి దగ్గర పార్టీకి చెందిన చాలా రహస్యాలు ఉన్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. పార్టీ వదిలి తాను వెళ్తాను అన్నప్పుడు “తనకు విశ్వసనీయత లేదని, భయపడ్డానని, ప్రలోభాలకు లొంగి పోయానని “ జగన్ అన్నారు. కానీ తనకు అలాంటివేవీ లేవని.. సిబిఐ,ఈడీ కేసులు ఉన్నా భయపడలేదని చెప్పుకొచ్చారు విజయసాయి రెడ్డి. జగన్ చుట్టూ ఏర్పడిన కోటరీ ఆయనకు వాస్తవాలు తెలియకుండా చేస్తుందని ఆరోపించారు. నాయకుడు చెప్పుడు మాటలు వినడం మొదలుపెడితే పార్టీకి ప్రజలకు తీవ్ర నష్టమని హెచ్చరించారు. గత మూడున్నర ఏళ్లుగా అవమానాలు ఎదుర్కొంటూ వచ్చానని సాయిరెడ్డి అన్నారు. సజ్జల రామకృష్ణ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఒకోను ఉద్దేశించి విజయ సాయిరెడ్డి ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. విజయ సాయి రెడ్డిని ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించి వైవి సుబ్బారెడ్డిని పంపించారు. ఢిల్లీలోనూ వైవి సుబ్బారెడ్డికి ప్రాధాన్యత పెంచారు. సీఎం క్యాంపు కార్యాలయంలో మొత్తం సజ్జలదే హవా కావడం తనను దూరం పెట్టారనేది విజయసాయి రెడ్డి అభిప్రాయం. అధినాయకుడు జగన్ దగ్గరే తనకు విలువ లేదని తెలిసి మనసు విరిగిపోయిందని ఆయన మొదటిసారిగా మీడియా ముందు బాధ వెళ్లబుచ్చారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే త్వరలోనే విజయ సాయి రెడ్డి తనపై నమోదైన కేసుల్లో అప్రూవర్‌గా మారే అవకాశం లేకపోలేదని అంటున్నారు. అదే గనుక జరిగితే వైసీపీలో పెద్ద తలకాయలకు చాలా ఇబ్బందులు తప్పవని అప్పుడే రాజకీయ వర్గాల్లో చర్చలు ఊపందుకున్నాయి.

# ఓడిపోయాక గుర్చొచ్చాయ... నాయనా సోషల్ మీడియాలో జగన్ పై సెటైర్లు

గుంటూరు, మార్చి 13, వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ప్రారంభోత్సవం నాడు అధ్యక్షుడు చేసే పనే కదా అనుకోవచ్చు. అలా అయితే ఇప్పుడు మాట్లాడుకోవలసిన పనేముంది.2011, మార్చి 12న యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అనగా వైఎస్సార్సీపీని ప్రారంభించారు. అంటే ఇప్పటికి 14 వార్షికోత్సవాలు జరిగాయి. అయితే వీటిలో ఇప్పటి వరకూ ఆ పార్టీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు అయిన జగన్ మోహనరెడ్డి ఎన్నిసార్లు జెండా ఎగరేశారో తెలుసా? రెండు లేదా మూడుసార్లు మాత్రమే?ఓ రాజకీయ పార్టీకి ఆవిర్భావ దినోత్సవం అన్నది చాలా ముఖ్యమైంది. అలాగే పార్టీ మీటింగ్‌లు, అప్పుడప్పుడు పార్టీ ప్లీనరీలు వంటివి చేస్తుంటారు. తెలుగుదేశం పార్టీ తమ వార్షిక వేడుకలు మహానాడు పేరుతో జరుపుకుంటుంది. జనసేన తొలిసారిగా ప్లీనరీని జరుపుకోబోతోంది. వైఎస్సార్సీపీ ఇంతకు ముందు రెండుసార్లు ప్లీనరీని నిర్వహించింది. ఇవాళ విజయవాడలోని పార్టీ కార్యాలయంలో జగన్ మోహనరెడ్డి తమ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండాను ఎగురేశారు.పార్టీ జెండాలను ఆయా పార్టీల అధ్యక్షులు తరచుగా ఏమీ ఆవిష్కరించరు కానీ ఆవిర్భావం రోజు మాత్రం తప్పనిసరిగా ఆ పనిచేస్తారు. కానీ 2011లో పార్టీని ప్రారంభించి హైదరాబాద్ జూబ్లిహిల్స్ లో కార్యాలయం ఏర్పాటు చేసినప్పుడు తొలిసారిగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఆ తర్వాత ఉపఎన్నికల్లో విజయం తర్వాత పార్టీ అడ్రెస్ విజయవాడకు మారింది. అక్కడ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినా జగన్ మోహనరెడ్డి మాత్రం పార్టీ కార్యాలయానికి ఎక్కువగా వెళ్లలేదు. ఈ పద్నాలుగేళ్లలో ఆయన జెండాను ఆవిష్కరించింది. పార్టీ కండువాను ధరించింది చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి 2014లో హైదరాబాద్ లో శాసనసభ లో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో జగన్ మోహనరెడ్డి పార్టీ కండువాను ధరించారు. ఆ తర్వాత ఎప్పుడూ లేదు. 2019 ఎన్నికలకు ముందు గుంటూరులో నిర్వహించిన ప్లీనరీలో కూడా పార్టీ కండువా వేసుకోలేదు. 2019 ఎన్నికల్లో భారీ విజయం సాధించి అసెంబ్లీకి వచ్చేప్పుడు కూడా వేసుకోలేదు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు.. అంతకు ముందు చాలా తక్కువగా మాత్రమే పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయన.. సీఎం అయిన తర్వాత ఇక పార్టీ కార్యాలయం వైపే చూడలేదు. చాలా సార్లు విజయవాడ కార్యాలయంలోనూ.. ఆ తర్వాత తాడేపల్లి బైపాస్ కార్యాలయాల్లోనూ సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలే జెండాను ఆవిష్కరించారు.జగన్ మోహనరెడ్డికి జనంలో ఉన్న చరిష్మా వల్ల ఆయన తిరుగులేని మెజార్టీ సాధించారు కానీ.. ఆయన పార్టీని మాత్రం? జనరల్‌గా పార్టీని నడిపించే ప్రిన్సిపల్స్ ప్రకారం నడపలేదు. వైఎస్సార్సీపీకి కూడా హై లెవల్ నాయకుల కమిటీ ఉంది కానీ వాళ్ల సమావేశం అయ్యేది తక్కువ. వాళ్లతో జగన్ మీటింగ్ పెట్టేది మరీ తక్కువ .

ఇక పార్టీ కార్యవర్గం, విస్తృత స్థాయి సమావేశాలు, పార్టీ అనుబంధ విభాగాలు మీటింగ్స్ గురించి మాట్లాడుకోవడానికి ఏం లేదు. వైఎస్సార్సీపీలో రాజకీయ వ్యవహారాలు అప్పట్లో ఉన్న త్రిమూర్తులు సజ్జల, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి చూసుకునేవారు. విజయసాయిరెడ్డి పూర్తిగా ఉత్తరాంధ్రను.. వైవీ గోదావరి , రాయలసీమలను చూస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా నాయకుల వ్యవహారాలను సజ్జల చూసేవారు. అలాగే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి- పార్టీకి మధ్య వారధిగా కూడా సజ్జలనే ఉన్నారు.

ఇక జగన్ కుటుంబ ఆంతరంగిక బృందంలో చెవిరెడ్డి ఉంటూ.. పార్టీకి సంబంధించిన సర్వేలు, ఫీడ్‌బ్యాక్ మెకానిజం చూసేవాళ్లు. మొత్తం మీద పార్టీ సెటప్ ఇదే. అధికారంలోకి వచ్చిన తర్వాత అయితే ఆయన పూర్తిగా పార్టీకి అందుబాటులో లేరు.ముఖ్యమంత్రిగా రాష్ట్రం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి పార్టీ కార్యకలాపాల్లో ఉండకూడదని నిర్ణయించుకున్నారని వైసీపీ నేతలు కవర్ చేయడానికి ప్రయత్నిస్తారు కానీ అదంత సమంజసంగా అనిపించదు. వైఎస్ జగన్ పార్టీని వద్దనుకోలేదు. పైగా ఆయన ఇంత వరకూ చరిత్రలో లేని విధంగా ఆ పార్టీకి జీవితకాల అధ్యక్షుడిగానూ ప్రకటించుకున్నారు. అయితే ఎలక్షన్ కమిషన్ ఒప్పుకోలేదు అది వేరే సంగతి. జాతీయ పార్టీల్లో పార్టీ అధ్యక్షులుగా లేని సీఎంలు.. పార్టీ కార్యక్రమాలకు హాజరవుతారు. అంతెందుకు ప్రధాని నరేంద్ర మోదీ సైతం బీజేపీ జాతీయ ప్లీనరీలో పాల్గొంటారు. ఇతర మీటింగ్‌లకు వెళతారు. తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పుడు అలాగే చేస్తున్నారు. చంద్రబాబు తెలుగుదేశం అధ్యక్షుడు, సీఎం కూడా ఆయన ఈ దఫా కూడా చాలాసార్లు పార్టీ ఆఫీసుకు వెళ్లారు. అంతకు ముందూ చేశారు. అంతెందుకు జగన్ తండ్రి, వైఎస్ రాజశేఖరరెడ్డి సైతం సీఎంగా పార్టీ కార్యక్రమాలకు అటెండ్ అయ్యారు.ఈ విషయంపై పార్టీలో చర్చ జరిగినా ఆ విషయాన్ని ధైర్యంగా జగన్ కు చెప్పగలిగే వాళ్లు అప్పట్లో లేరు. కేవలం జగన్ ఇమేజ్ మీదనే తాము గెలిచాం కానీ.. గ్రామ, మండల , జిల్లా స్థాయిలో పార్టీ కార్యకలాపాలు లేవని ఆ పార్టీ నేతలు అంటుండేవారు.

పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పార్టీ ఆర్గనైజేషన్ ను బలపరచడానికి కొంత ప్రయత్నం చేసినప్పటికీ.. అదేమీ సక్సెస్ కాలేదు.2024లో ఘోరమైన ఓటమి తర్వాత పార్టీ అధినేత జగన్ మోనహరెడ్డిలో కొంత మార్పు వచ్చింది అనుకోవచ్చు. ఓడిపోయిన వెంటనే ఆయన పార్టీ నేతల మీటింగ్ పెట్టారు. ఇక నుంచి నేను మీ తోనే అని చెప్పారు. ఎక్కువగా పార్టీ నేతలను కలిశారు. ఐదేళ్లు పోరాటం చేద్దాం అని చెప్పారు. అంతే కాదు.. మొన్న అసెంబ్లీకి వైసీపీ కండువాను మెడలో వేసుకొని వచ్చారు. బహుశా ఈ 14 ఏళ్లలో ఆయన్ను పార్టీ కార్యకర్తలు ఓ 2-3 సార్లు మాత్రమే అలా కండువాతో చూసి ఉంటారు అంతే. ఇప్పుడు తరచుగా పార్టీ కార్యాలయానికి కూడా వస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ కార్యాలయం ఆయన ఇంటి ప్రాంగణంలోనే ఉంది. ఒకప్పుడు సీఎం క్యాంప్ ఆఫీసుగా పనిచేసిన కార్యాలయాన్నే ఇప్పుడు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయంగా మార్చారు. ఆయన ఇప్పుడు తరచుగా అక్కడకు వస్తున్నారు నేతలతో మాట్లాడుతున్నారు.

చాలా మారిపోయారు. ఆ మార్పులో భాగమే.. ఇప్పుడు పార్టీ జెండా ఎగరేయడం. ఓడిపోయాక కానీ పార్టీని పట్టించుకోవాలని తెలిసిరాలేదు అని కొంతమంది సణుగుతుంటే.. ఏదైతే ఏంటి మాకు కావలసింది ఇదే అని ఆ పార్టీ కార్యకర్తలు ఖుషీ అవుతున్నారు.

# పవన్ కళ్యాణ్ శాఖలో లోకేష్ చొరవ



విజయవాడ, మార్చి 13, నారా లోకేష్ క్షమాపణ చెప్పారు. నల్లమల లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కాశీనాయన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేశారు. నిరంతర అన్నదానం జరిగే కట్టడాలు కూడా ఇందులో ఉన్నాయి. టైగర్ జోన్ ఏర్పాటు, అటవీ శాఖ నిబంధనల వల్ల ఫారెస్ట్ అధికారులు నల్లమల అటవీ ప్రాంతంలోని కాశీనాయన ఆశ్రమాన్ని కూల్చేశారు. దీనిపైనే నారా లోకేష్ క్షమాపణ చెబుతూ ప్రజల మనోభావాల్ని విజ్ఞప్తులను అధికారులు దృష్టిలో పెట్టుకుని ఉంటే బాగుండేదని.. ఈ ఘటన కు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అలాగే కూల్చేసిన కట్టడాలని తిరిగి తాను నిర్మిస్తానని భక్తులకు హామీకు ఇచ్చారు.నారా లోకేష్ ప్రకటన భక్తులకు ఊరట కలిగించిన మాట వాస్తవమే కానీ ఆ శాఖ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి చెందింది కావడం విశేషం. అటవీ శాఖ బాధ్యతలు ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్నారు. కాశీనాయన కట్టడాలని కూల్చేయొద్దు అంటూ పవన్ కళ్యాణ్ కి ఇప్పటికే చాలా వినతులు అందాయి. కానీ ఆయన నుండి స్పందన రాలేదు. ఇప్పుడు విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఎంటర్ కావడం తో భక్తులకు ఊరట కలిగింది. కానీ ఇలా జనసేనకు చెందిన మంత్రిత్వ శాఖలో నారా లోకేష్ ఎంట్రీ ఇవ్వడం ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. గతంలో హోంశాఖ బాధ్యతలు టిడిపి సరిగా నిర్వహించడం లేదంటూ హోం మంత్రి అనితను పవన్ కళ్యాణ్ బహిరంగంగానే విమర్శించిన ఘటన ఇంకా ఎవరూ మరువలేదు.తాను గనుక హోంశాఖ తీసుకుంటే పరిస్థితి వేరేలా ఉంటుందని కూడా పవన్ కళ్యాణ్ అప్పట్లో ప్రత్యర్థులకు వార్నింగ్ ఇచ్చారు. కానీ ఇలా వేరే మంత్రిత్వ శాఖ గురించి బహిరంగంగా పవన్ కళ్యాణ్ మాట్లాడడం పై అప్పట్లో పెద్ద చర్చే జరిగింది. ఇప్పుడు ఆయనకు సంబంధించిన శాఖలో నారా లోకేష్ ఎంట్రీ ఇవ్వడంపై అది కూడా జనసేన ప్లీనరీకి ఒక్కరోజు ముందు ఈ పరిణామం జరగడంతో ఏపీ రాజకీయాలు కొత్త చర్చ మొదలైంది. కానీ ఇంత ముఖ్యమైన విషయంలో పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదు అనేది కాశీనాయన భక్తులకు అర్థం కావడం లేదు.ఉమ్మడి నెల్లూరు జిల్లా బెడుసుపల్లిలో 1895లో పుట్టిన కాశీ రెడ్డి బాల్యంలోనే ఆధ్యాత్మిక చింతనలో పడ్డారు. దేశంలోని అనేక తీర్థాలు పుణ్యక్షేత్రాలు సందర్శించి కాశి నాయనగా మారారు. ఆయన పేరు మీద రాష్ట్రంలో అనేక ఆశ్రమాలు వెలసాయి. కడప జిల్లాలోని బద్వేలు సమీపంలో ఉన్న ఆశ్రమం అతి ముఖ్యమైనది. ఇక్కడ నిత్య అన్నదానం జరుగుతూ ఉంటుంది. దానికి సంబంధించిన ఏర్పాట్లు తాను బతికి ఉండగానే కాశి నాయన 104 ఏళ్ల వయస్సు లో 1999లో దేహం చాలించారు. ఆయన పేరు మీద అప్పటి ప్రభుత్వం ఒక మండలాన్ని కూడా ఏర్పాటు చేసింది. రాయలసీమ ప్రాంతంలో కాశీనాయనకు ఎంతో మంది భక్తులు ఉన్నారు. ఇప్పుడు అటవీ నిబంధనల పేరుతో ఆయన ఆశ్రమాన్ని అన్నదాన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేయడం పై ఆందోళన మొదలైంది. ప్రస్తుతం లోకేష్ ఎంట్రీ ఇవ్వడంతో ఆ ఆందోళన సద్దుమణిగినా అది పవన్ కళ్యాణ్ కు చెందిన శాఖ కావడంతో జనసేన దీనిపై ఎలా స్పందిస్తుందో చూడాలి అంటున్నారు రాజకీయ పరిశీలకులు.

# టీడీపీకి ట్రబుల్ షూటర్ కావలెను...

విజయవాడ, మార్చి 13, ఏపీ రాజకీయాలు గమనిస్తున్న వాళ్లకి స్పష్టంగా ఒక విషయం అయితే అర్థమవుతోంది. టీడీపీలో నెమ్మదిగా సీనియర్లను పక్కన పెడుతూ యువరక్తాన్ని పార్టీలోకి ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వంలోని కీలక పదవులు వాళ్లకే దక్కుతున్నాయి. 2024 ఎన్నికల్లో గెలిచాక అధిక శాతం మంత్రి పదవులు యువకులకు కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వాళ్లకు దక్కాయి. ప్రస్తుత జనరేషన్‌కి ఇది కరెక్టే. కానీ దీనిలో ఒక చిన్న ఇబ్బంది కూడా కనిపిస్తోంది. చాలామంది సీనియర్లు సైలెంట్ అయిపోవడంతో కీలకమైన అంశాల్లో ఇంకా చెప్పాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైనప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో తడబాటు కనిపిస్తోంది. సంక్షోభాన్ని పరిష్కరించి పరిస్థితులను పార్టీకి అనుకూలంగా మార్చే ట్రబుల్ షూటర్స్ కరవైపోయారు. ఏదైనా ఇబ్బంది కరమైన పరిస్థితి ఎదురైనప్పుడు పరిష్కరించాలంటే దానికి కచ్చితంగా సీనియారిటీ కావాలి. ప్రత్యర్థి పార్టీలు ఏదైనా అంటే కౌంటర్ ప్రెస్‌మీట్ పెట్టి ఇటువైపు నుంచి మరో తిట్టే వాళ్లే ఉంటున్నారు. కానీ ఆ విమర్శలను పార్టీకి అనుకూలంగా మార్చే నైపుణ్యం సీనియారిటీతోనే వస్తుంది. ప్రస్తుత టిడిపిలో అది లోపించిందన్న అభిప్రాయం ఉంది. ఒకప్పుడు చంద్రబాబుకి అండగా ఎర్రన్నాయుడు, కడియం శ్రీహరి, అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, లాల్ జన్ బాషా లాంటి నేతలు ఉండేవారు. తర్వాత కాలంలో దేవినేని ఉమా, తలసాని శ్రీనివాస్ యాదవ్, మోత్కుపల్లి నరసింహులు ఇలా లిస్టు పెద్దగానే ఉండేది. ఇప్పుడు పార్టీలో ఉన్నవాళ్లు ఎక్కువ మంది వ్యాపారస్థులు, యువకులు కావడంతో ఆ ట్రబుల్ షూటర్ స్థానం లోపించిందన్న మాటలు పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. టిడిపి ఇటీవల కాలంలో రెండు ఘటనల్లో సీనియరిటీ లేమిని ఎదుర్కొంది. మొదటిది గ్రూప్ 2 ఎగ్జామ్స్‌కు సంబంధించిన ఇష్యూ. రెండోది గుంటూరు మిర్చి యర్డు అంశం. గ్రూప్ 2 ఎగ్జామ్స్‌కు సంబంధించి ఉన్న ఇబ్బందులను, రిజర్వేషన్ వివాదాన్ని నారా లోకేష్ దృష్టికి సరైన సమయంలో అధికారులు తీసుకెళ్లలేదని అంటారు. ఆ తర్వాత జరిగిన తతంగం అందరికీ తెలిసిందే. తాము ఇచ్చిన జీవో 77కు విరుద్ధంగా తామే ఇచ్చిన నోటిఫికేషన్ కావడంతో విపక్ష వైసిపి దీనిలో పెద్దగా కలుగజేసుకోలేదు. కానీ టిడిపికి చాలా ఇబ్బంది కలిగించే పరిణామాలే గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో ఉన్నాయి. దాదాపు 90 వేలమంది అభ్యర్థులకు సంబంధించిన అంశం కావడంతో వారిలో ఎంత మందిలో ఇంకా దీనిపై వ్యతిరేకత ఉందో బయటకు తెలియని పరిస్థితి. ఈ ఇష్యూని డీల్ చేయడంలో కూటమి ఫెయిల్యూర్ అనే చెప్పాలి. రెండోది గుంటూరు మిర్చి యార్డ్‌లో జగన్ నిరసనకు వెళ్లిన అంశం. మిర్చి రేటు పెంపు అంశంలో తన నిరసన తర్వాతే కేంద్రంతో మాట్లాడిన టిడిపి ప్రభుత్వం ఆచరణలోకి తెచ్చిందని ఆ క్రెడిట్ తమదేనని వైసిపి ఓన్ చేసుకుంది. దీనిపై ఒకటి రెండు ప్రెస్ మీట్‌లు పెట్టి జగన్‌ని విమర్శించడం మినహా పెద్దగా చేసింది ఏమి లేదు. ఇలాంటి అంశాల్లోనే సీనియారిటీ అనేది పనికొస్తుంది. జరిగిన ఇష్యూలోని అన్ని వివరాలను పార్టీకి అనుకూలంగా మార్చుకుంటూ ప్రజల్లో అవగాహన పెంచడం సీనియర్ల వల్ల మాత్రమే అయ్యే పని. 'కాంగ్రెస్‌లో సీనియర్ మోస్ట్ లీడర్, తమిళనాడుకు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజ్ రూపొందించిందే కామరాజ్ ప్లాన్. దీని ప్రకారం సీనియర్లు ప్రభుత్వ పదవులు నుంచి దిగిపోయి పార్టీకి పరిమితం కావాలి యంగ్ జనరేషన్ మంత్రి పదవిలో ఉండాలి. స్వయంగా తానే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయి 1963లో ఈ ప్లాన్ ప్రకటించారు. నిజానికి ఇది లాల్ బహదూర్ శాస్త్రి, తర్వాత ఇందిరాగాంధీని ప్రధానులు చేయడానికి మొరార్జీ దేశాయ్‌ని దెబ్బ కొట్టడానికి తీసుకొచ్చిన ప్లాన్ అనే విమర్శలు కూడా ఉన్నాయి. కానీ ఇందిరా గాంధీకి తర్వాత కాలంలో ఇది ఎంతో ఉపయోగపడింది. ఈ ప్లాన్ పేరుతో సీనియర్లను పార్టీ పదవుల్లో ఉండిపోయేలా చేసి తనకు కావలసిన యంగ్ టీమ్‌ని ప్రభుత్వ పదవుల్లో నియమించుకున్నారామె. అప్పట్లో సరైన విపక్షం ఉండేది కాదు కాబట్టి కాంగ్రెస్‌కి ఆ ప్లాన్ వర్కౌట్ అయింది. కానీ ఇప్పుడు టిడిపి జగన్ రూపంలో బలమైన ప్రత్యర్థిని ఎదుర్కొంటుంది. మరి ఇలాంటి సమయంలో సీనియర్లు అందర్నీ పక్కన పెట్టేయడం టిడిపి వేస్తున్న సరైన స్టెప్పో కాదో భవిష్యత్ రాజకీయాలే నిర్ణయిస్తాయి.

# ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు

## పార్టీకి, పార్టీ శ్రేణులకు రుణపడి ఉంటా

## కేతావత్ శంకర్ నాయక్

మిర్యాలగూడ: ఎమ్మెల్యే కోటాలో తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ , పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,రాష్ట్ర భారీ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గార్లు, ఎంపీలు రఘువీర్ రెడ్డి, శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల అందరికీ డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారుకాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మా నాన్న కూడా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ రెండుసార్లు సర్పంచ్ గా పని చేశాడని వివరించారు. తాను గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఎంపీపీగా, జెడ్పిటిసిగా, గత ఏడు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, పార్టీ శ్రేణులందరికీ రుణపడి ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# హోలీ సందర్భంగా సైదరాబాద్లో పోలీసుల ఆంక్షలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హోలి పండగ నేపథ్యంలో సైబరాబాద్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమలు లో వుంటాయి. రోడ్డు మీద వెళ్లేవారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు తీసుకుంటాం. రోడ్లపై గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్న సీపీ అవినాష్ మహంతి హెచ్చరించారు.

# తిరుమలలో నెయ్యి కష్టాలు



తిరుమల, మార్చి 13, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రసాదాలకు నెయ్యి సేకరణ రోజు రోజు కష్టంగా మారుతోంది. సరిపడా నెయ్యి అందుబాటులో లేకపోవడంతో ప్రసాదాల తయారీలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. మరోవైపు నెయ్యి కొరతను పసిగట్టిన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇతర సంస్థల నుంచి నెయ్యి సేకరణకు చర్యలు తీసుకుంటున్నారు.తిరుమల శ్రీవారి ప్రసాదం (లడ్డూ) అంటే ఇష్టపడని వారు ఉండరు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి ప్రసాదానికి ప్రియులు ఉన్నారు. శ్రీవారి ప్రసాదమంటే అమృతంగా భావించిన వారు ఉన్నారు. ఆ ప్రసాదం దొరకడం కూడా పూర్వ జన్మ శుక్రుతమనుకునేవారు కూడా ఉన్నారు. ప్రపంచ అభిమానులు ఉన్న ఈ శ్రీవారి ప్రసాదం తయారీ చేయడానికి కీలకమైన పదార్థం నెయ్యి ఇప్పుడు తగినంత అందుబాటులో లేదు. నెయ్యి సేకరణ కష్టంగా మారింది. గత పది రోజులుగా టీటీడీ ఆధీనంలో ఉన్న తిరుమలతో పాటు తిరుపతి, పరిసర ఆలయాలకు సరిపడా నెయ్యి సరఫరా జరగటం లేదు. దీంతో శ్రీవారి ప్రసాదం తయారీలో ఇబ్బందులు తలెత్తున్నాయి.శ్రీవారి ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్ద ఎత్తున రగడ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ప్రకటన చేశారు. దీంతో ఈ అంశం రాష్ట్రంలో సంచలనం అయింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ ఏకంగా దీక్ష చేయడం, అలాగే తిరుమల వెళ్లి బహిరంగ సభ పెట్టి సనాతన ధర్మ పరిరక్షణను కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా తిరుమల వెళ్తానని ప్రకటించడం, అప్పుడు డిక్లరేషన్ అంశం తెరపైకి రావడం, ఆ తరువాత అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఆయన తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల వెళ్లి ప్రమాణం చేయడం, పోలీసులు అడ్డుకోవడం ఇలా కొన్ని రోజుల పాటు రాష్ట్రంలో ఇదే అంశం చర్చ జరిగింది. అయితే చివరికి సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో రాష్ట్రంలో చర్చకు పుల్‌స్టాప్ పడింది. ప్రస్తుతానికి సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ జరుపుతుంది.ప్రస్తుతం శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యి కొరత ఏర్పడింది. తిరుమలలో రోజూ ప్రసాదాల తయారీకి 14 టన్నుల నెయ్యి అవసరం అవుతుంది. ప్రస్తుతం టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్), ఢిల్లీకి చెందిన ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేస్తున్నాయి. కెఎంఎఫ్ నుంచి వచ్చే ఒక్కోక్క లారీలో 40 నుంచి 50 టన్నుల నెయ్యి ఉంటుంది. దీని నాణ్యతను ల్యాబ్‌లో నిర్ధారించేందుకు దాదాపు రోజున్నర (36 గంటల) పడుతుంది.గతంలో టీటీడీ నెయి నిల్వ కేంద్రంలో ముందస్తుగా 40 నుంచి 50 టన్నుల నెయ్యి నిల్వ చేయడంతో కొరత సమస్య రాలేదు. కానీ ప్రస్తుతం అలా జరగటం లేదు. ముందస్తు నిల్వ కింద నెయ్యిని నిల్వ చేయటం లేదు. ఇటీవలి ఒక రోజు నెయ్యి సరఫరా ఆలస్యమైంది. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు లడ్డూ తయారీకి సంబంధించిన బూందీ పోటు తయారీ ఆగింది. వేసవిలో భక్తులు రద్దీ ఉంటుంది. దీంతో లడ్డూ ప్రసాదాలు తయారీకి భారీగా నెయ్యి అవసరం ఏర్పడుతుంది. అయితే ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయకపోతే ఇబ్బందులు తప్పేలా లేవని టీటీడీ ఉద్యోగులు చెబుతున్నారు.తిరుపతిలోని స్థానిక ఆలయాల్లోనూ నెయ్యి సరఫరా తగ్గడంతో తిరుచానూరు ఆలయం నుంచి కొద్ది మేర పంపుతున్నారు. సరఫరాదారుల సంఖ్య పడిపోవడంతో కూడా నెయ్యి కొరతకు ఒక కారణమని టీటీడీ ఉద్యోగి చెప్పారు. అయితే టీటీడీ ప్రొక్యూర్‌మెంట్ (సేకరణ) డిప్యూటీ ఈవో ప్రసాద్ నెయ్యి కొరతపై స్పందిస్తూ త్వరలోనే ఇతర సంస్థల నుంచి నెయ్యి సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అప్పటి వరకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అయితే శ్రీవారి ప్రసాదాలకు ఎటువంటి లోటు లేకుండా చేయాలని భక్తులు అంటున్నారు.

## కనిపించకుండా పెరిగిన లిక్కర్ ధరలు

నెల్లూరు. మార్చి 13, ఏపీలో మద్యం ధరల్లో మతలబు జనాలకు తెలిసొచ్చింది. కొద్ది రోజుల క్రితం మద్యం విక్రయాల్లో కమిషన్ చెల్లింపు కోసం బాటిల్‌పై రూ.10 అదనంగా వసూలు చేసేందుకు ఎక్సైజ్ శాఖ అనుమతించింది. మద్యం ధరల పెంపుపై విమర్శలు రావడంతో ప్రభుత్వం కూడా స్పందించింది. మద్యం బాటిళ్ల గరిష్ట ధరలపై అప్పట్లో ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్‌కుమార్ ప్రకటన కూడా చేశారు. కేవలం రూ.10 మాత్రమే పెరిగినట్టు చెప్పారు. ప్రస్తుతం మద్యం దుకాణాల్లో మాత్రం బాటిల్ పరిమాణం బట్టి అదనపు ధరలు వసూలు చేస్తున్నారు.మద్యం ధరల పెంపుపై ఎక్సైజ్ కమిషనర్ ధర పెరుగుదల కేవలం రూ.10 మాత్రమేనని వివరణ కూడా ఇచ్చారు. బ్రాండ్ లేదా పరిమాణంతో సంబంధం లేదని చెప్పారు. మద్యం క్వార్టర్/హాఫ్/ఫుల్ బాటిల్ అనేదానితో సంబంధం లేకుండా, అన్ని బాటిళ్లపై రూ.10 మాత్రమే పెరిగిందని చెప్పారు.మద్యం ధర రూ. 15, రూ 20 పెరిగిందనేది అవాస్తవమని, అపోహలకు గురి కావొద్దని అప్పట్లో విజ్ఞప్తి చేశారు. మద్యం ధరల వివరాలను అన్ని షాపుల్లో ప్రదర్శించాలని దుకాణదారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు ప్రకటించారు.కమిషనర్ ప్రకటనకు ప్రస్తుతం వసూలు చేస్తున్న మద్యం ధరలకు పొంతన లేదని క్లారిటీ వచ్చేసింది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది అక్టోబర్ 16 నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు మొదలయ్యాయి. అదే సమయంలో రెండు పాపులర్ బ్రాండ్ల మద్యం ధరల్ని రూ.40 వరకు తగ్గించారు. ప్రముఖ సినీ నటుడు బ్రాండింగ్ చేస్తున్న బ్రాందీతో పాటు మరో రెండు రకాల విస్కీ ధరల్ని గణనీయంగా తగ్గించారు. రూ.220 క్వార్టర్ బ్రాందీ ధరను రూ. 180కు తగ్గించారు. మరో ప్రముఖ బ్రాండ్ విస్కీ ధరను కూడా తగ్గించారు. గత ఐదేళ్లలో పాపులర్ బ్రాండ్ల మద్యం కొరత ఏపీలో తీవ్రంగా ఉండేది. ఈ క్రమంలో ప్రైవేట్ మద్యం దుకాణాల్లో అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.ఏపీలో మద్యం ధరల్ని తగ్గిస్తామని, నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు విస్తృతంగా ప్రచారం చేశాయి. రాష్ట్రంలో నాసిరకం మద్యం విక్రయిస్తున్నారని, ధరల్ని అదుపు చేస్తామని విస్తృత ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు మూడు పాపులర్ బ్రాండ్ల ధరలు మాత్రమే కాస్త తగ్గాయి. 2019 మే నాటికి ఉన్న ధరలతో పోలిస్తే ప్రస్తుతం మద్యం ధరలు దాదాపుగా రెట్టింపు అయ్యాయి. దాదాపు రూ.30వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి మద్యం ద్వారా లభిస్తోంది. ఈ క్రమంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోతామనే ఉద్దేశంతో ధరలు తగ్గించడానికి ప్రభుత్వం సాహసించలేదు.గత ఐదేళ్లలో మద్యం వ్యాపారం నేరుగా ప్రభుత్వమే నిర్వహించింది. దీంతో కమిషన్లు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం మద్యం విక్రయాలను ప్రైవేట్ వ్యాపారులకు అప్పగించడంతో వారికి కమిషన్ చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇస్తానన్న కమిషన్‌కు చెల్లిస్తున్న దానికి పొంతన లేక పోవడంతో వ్యాపారులు ఆందోళన బాట పట్టారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా మద్యం ధరల్ని పెంచారు.క్వార్టర్ బాటిల్ ధర రూ.10 పెంచినట్టు చెప్పినా, ప్రస్తుతం ప్రతి క్వార్టర్‌కు అదనంగా రూ.10వసూలు చేస్తున్నారు. హాఫ్ బాటిల్‌కు రూ.20, ఫుల్ బాటిల్ ధరపై రూ.40 చొప్పున కొత్త ధరల్ని ముద్రించి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఏపీలో బీరు, రూ 99 మద్యం సీసాలపై ఎటువంటి పెంచలేదు2023-24లో దాదాపు రూ.36వేల కోట్ల రుపాయలు ప్రభుత్వానికి ఆదాయంగా లభించింది. ఇందులో డిస్టిలరీలకు చెల్లించిన డబ్బుతో పాటు ఉద్యోగుల జీతాలకు పోగా రూ.28-30వేల కోట్ల రుపాయల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ ఆదాయంపై స్పష్టత రావాల్సి ఉంది.మద్యం దుకాణాల్లో విక్రయాలకు 20శాతం కమిషన్ లభిస్తుందని ప్రచారం చేయడంతో పోటీ పడి దరఖాస్తులు చేశారు. ఈక్రమంలో లిక్కర్ వ్యాపారంలో పెట్టుబడులకు తగిన విధంగా లాభాలు రావడం లేదని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబర్‌లో కమిషన్ పెంచకపోతే అమ్మకాలు నిలిపివేస్తామని అల్టిమేటం కూడా ఇచ్చారువ్యాపారులకు 14శాతానికి మార్జిన్ పెంచడం వల్ల రూ.వెయ్యి కోట్ల వరకు ప్రభుత్వం కోల్పోతుందని దీని స్థానంలో ధరలు పెంచాలని ఎక్సైజ్ శాఖ పలు ప్రతిపాద నలు సిద్ధం చేసింది. గరిష్ట చిల్లర ధర రూ.150 దాటిన బ్రాండ్లపై రూ.10 ధర పెంచాలని ప్రతి పాదన రెడీ చేసింది. మద్యం బ్రాండ్లలో అన్ని కేటగిరీలకు 14శాతం మార్జిన్ ఇచ్చి , రూ.150 ఖరీదు దాటిన బ్రాండ్లపై రూ.10 పెంచితే ప్రభుత్వానికి రూ.135 కోట్లు మాత్రమే నష్టం అని లెక్కలు వేసింది. అయితే ప్రస్తుతం ప్రతి క్వార్టర్‌కు రూ.10 చొప్పున ధర పెంచి విక్రయిస్తున్నారు.క్వార్టర్ రూ.99 బ్రాండ్లు మినహా అన్నిటి పై రూ.10 పెంచి, 14శాతం మార్జిన్ ఇస్తే ప్రభుత్వానికి రూ.320 కోట్లు అదనంగా లభిస్తుంది. రూ.150 దాటిన బ్రాండ్లపై రూ.10 పెంచి మార్జిన్ను రెండు కేటగి రీల్లో 10.5, 14 శాతాలుగా అమలుచేస్తే రూ.220 కోట్ల ఆదాయం పెరుగుతుందని లెక్కలు వేస్తున్నారు. తాజా ధరలతో దుకాణాలకు చెల్లించాల్సిన కమిషన్ వెయ్యి కోట్లను మద్యం తాగే వారి నుంచి వసూలు చేస్తున్నట్టు స్పష్టమైంది.

## జగిత్యాల జిల్లాలో ఆన్ లైన్ మోసం

### లక్ష పెట్టుబడి పెడితే రోజుకు రెండు వేలు ఇస్తామని మోసం

### జిల్లా వ్యాప్తంగా వందలాది మంది బాధితులు

జగిత్యాల అమాయక ప్రజల నమ్మకమే పెట్టుబడిగా నయా మోసానికి తెర లేపాడు జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఫోటో గ్రాఫర్ కస్తూరి రాకేష్. మెటా ఫౌండ్ అనే ఆన్ లైన్ సంస్థ లో పెట్టుబడి పెడితే లక్షకు రోజుకు రెండు వేల లాభం వస్తుందని నమ్మబలికాడు. మొదట్లో కొందరికి లాభం నమ్మించేలా వ్యవహరించాడు. నిజమేనని భావించిన అమాయక ప్రజలు వందలాది మంది లక్షలాది రూపాయలు ఆన్ లైన్ లో పెట్టుబడి పెట్టారు. ఒకరు కాదు ఇద్దరు కాదు జిల్లా వ్యాప్తంగా 1200 మంది వరకు పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. కొడిమ్యాల కు చెందిన పది మంది 70 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. రోజులు నెలలు గడిచిన లాభం మాట దేవుడెరుగు అసలు కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో మోస పోయామని భావిస్తు రాకేష్ ఇంటికి చేరి ఆందోళనకు దిగారు. రాకేష్ భార్య డయల్ 100 కు కాల్ చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. రాకేష్ ఇంటి వద్ద ఆందోళనకు దిగిన బాధితులను స్టేషన్ కు తరలించి విచారించగా ఆన్ లైన్ మోసం వెలుగులోకి రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. నయా మోసం పై ఆరా తీస్తున్నారు.

# మారుతోన్న చైనా.... కాళ్ల బేరానికి

చైనా దేశం టోన్ మార్చింది. అంతర్జాతీయంగా భారత్‌కు పెరుగుతున్న పరపతి ఒకవైపు.. ప్రపంచంలో చైనా ఒంటరిగా మారుతుండటం మరోవైపు.. ఇక, ట్రంప్ చేసే టారిఫ్ వార్‌కి చైనా మార్కెట్లో ముచ్చెమటలు పడుతున్నాయి. భారత్‌లాగా దౌత్యం నేర్చుకోని డ్రాగన్ కంట్రీ.. పొగర్ని తగ్గించుకొని కలిసిపోదామనే పాట పాడుతోంది. ఆర్థికంగా భారత్ పరుగులుపెడుతుంటే.. అనుకున్న లక్ష్యాలు చేరుకోలేక చైనా నానాపాట్లు పడుతుంది.చిన్నా చితకా దేశాలకు అప్పులిచ్చి, వాళ్లను తన గుప్పెట్లోకి లాగాలనుకున్న డ్రాగన్ కంట్రీ.. అంతర్జాతీయంగా అభాసుపాలయ్యింది. స్వదేశంలో సవాలక్షా సమస్యలతో సతమతమవుతోంది. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను నమ్ముకుంటే తీవ్రవాదం తప్ప తిరిగొచ్చేది ఏమీ లేదని అర్థమయ్యింది. ఇప్పుడు చైనాకున్న ఒకే ఒక్క దారి.. భారత్‌తో రాజీ పడటమే. అమెరికా వేసే టారిఫ్ బరువులు తట్టుకోవాలంటే.. భారత్ లాంటి భాగస్వామ్యం అత్యవసరం అయ్యింది. బ్రిక్స్ వేదిక ఎలాగూ ఉంది కాబట్టి భారత్‌తో బంధం పెంచుకోవాలని అనుకుంటుంది.చైనా-భారత్‌లు ఒకదానికి ఒకటి అతిపెద్ద పొరుగు దేశాలనీ.. రెండు దేశాలూ ఒకరి విజయానికి ఒకరు దోహదపడే విధంగా భాగస్వాములుగా ఉండాలని చైనా ఎల్లప్పుడూ నమ్ముతున్నట్లు చైనా విదేశాంగ మంత్రి వెల్లడించారు.

అందుకే, డ్రాగన్-ఎలిఫాంట్‌లు కలిసి సహకారించుకోవాలని అన్నారు. అయితే, వాంగ్ కేవలం మంత్రి మాత్రమే కాదు, చైనాలో అతిపెద్ద, అధికార పార్టీ అయిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాకు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా వాంగ్ ఉన్నారు. కాబట్టి, ఆయన మాట కచ్చితంగా చైనా అధ్యక్షుడి మాటతో సమానంగానే పరిగణించాల్సి ఉంటుంది. అందుకే, గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన దేశాలుగా ఉన్న భారత్-చైనాల సాంగత్యం స్ట్రాంగ్ అవ్వాలని కోరారు.ఇక, గ్లోబల్ సౌత్‌లో ఆధిపత్యం, అధికార రాజకీయాలు వంటివి లేకుండా ఇరు దేశాలు బాధ్యతగా వ్యవహరించాలని పిలునిచ్చారు. రెండు దేశాల చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడమే కాకుండా అంతర్జాతీయ సంబంధాలను నియంత్రించే ప్రాథమిక నిబంధనలను కూడా నిలబెట్టాలని మంత్రి వాంగ్ ఆశించారు. చైనా-భారత్‌లు చేతులు కలిపితే.. అంతర్జాతీయ సంబంధాలలో గొప్ప ప్రజాస్వామ్యానికి ప్రాతినిధులుగా ఉంటామనీ.. గ్లోబల్ సౌత్‌ని బలంగా మార్చుకోడానికి అవకాశాలు బాగా మెరుగుపడతాయని అన్నారు.అయితే, చైనా మంత్రి వాంగ్ చెప్పిన మాటల్లో.. అభివృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాలుగా.. చైనా-భారత్‌లు ఒకరినొకరు తగ్గించుకునే బదులు ఒకరినొకరు సహకరించుకుందామనే ధోరణి కనిపిస్తోంది. అలాగే, ఒకరినొకరు రక్షించుకోవడానికి బదులుగా ఒకరితో ఒకరు కలిసి పనిచేయాలనే అభిప్రాయం ఉంది. చైనా తన అవసరం కోసం ఎంత ఆత్రుత పడుతుందంటే.. ఇటీవల వరకూ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైన సరిహద్దు వివాదాలను ద్వైపాక్షిక సంబంధాలతో ముడిపెట్టొద్దని కోరుతోంది.ఇలాంటి చిన్న చిన్న అంశాలు రెండు దేశాల మధ్య దౌత్యాన్ని మొత్తంగా ప్రభావితం చేయకూడదని అంటోంది. ఈ క్రమంలో.. భారత్-చైనాలు రెండూ పురాతన నాగరికతలని చెబుతూ చారిత్రక సారుప్యతను కూడా తెరమీదకు తీసుకొస్తుంది. అందుకే, న్యాయమైన పరిష్కారం కోసం సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని కొనసాగించడానికి రెండు దేశాలకు తగినంత జ్ఞానం, సామర్థ్యం ఉన్నాయంటూ చైనా మైత్రి మంత్రం చదువుతోంది.

తూర్పు లడఖ్‌లో సైనిక విరమణ ప్రక్రియను పూర్తి చేయడానికి రెండు దేశాలు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. అయితే, ముందుగా భారత్ దీనిపై స్పందించింది.

చైనాతో సంబంధాలను నార్మలైజ్ చేయడం కోసం జాగ్రత్తగా నడవాలని కోరుకుంది. అలాగే, ఇటీవల, చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌తో జరిగిన సమావేశంలో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఇందులో, ఇరుదేశాల మధ్య సంబంధాల్లో పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరించాలనీ.. సరిహద్దు శాంతిని సంయుక్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు.అమెరికాకు చైనాకు మధ్య టారిఫ్‌ల చిచ్చు రాజుకుంది. దీనితో, అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా వస్తువులపై 20% సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి ప్రతిస్పందనగా చైనా.. అమెరికా దిగుమతులపై ప్రతి-సుంకాలను విధించింది. ఈ చర్య ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధానికి కారణం అయ్యింది. అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలను ఉల్లంఘిస్తున్నాయని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అమెరికా-చైనాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ, పరిష్కారం కోసం ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. రాబోయే రోజుల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రెసిడెంట్ ట్రంప్ మాట్లాడే అవకాశం ఉంది. ఇద్దరు నాయకులు ఇద్దరికీ ప్రయోజనం చేకూరే ఒప్పందంపై చర్చలు జరపుతారనే అంచాలు ఉన్నాయి. ఇవి వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించగలవని, ఆర్థిక అంతరాయాలను నివారించవచ్చని భావిస్తున్నారు. అయితే, ఈ వాణిజ్య యుద్ధం ప్రభావం అంతకుమించింది. అందుకే.. ట్రంప్ టారీఫ్‌లపై మండిపడిన చైనా.. "అమెరికా యుద్ధం కోరుకుంటే అది టారిఫ్ వార్ అయినా, ట్రేడ్ వార్ అయినా, లేదా మరే ఇతర యుద్ధమైనా.. మేము తుది వరకు పోరాడేందుకు సిద్ధం" అని చైనా రాయబార కార్యాలయం తేల్చి చెప్పింది.రెండు దేశాలు ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అమెరికా దిగుమతులపై చైనా విధించే సుంకాలు.. అమెరికన్ వ్యాపారాలు, వినియోగదారులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే, చైనా వస్తువులపై అమెరికా విధించే సుంకాలు వల్ల ధరలు పెరిగి, డిమాండ్ తగ్గడానికి దారితీయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి, ఈ పరిస్థితుల్లో చైనాకు మరో అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్ సహకారాన్ని డ్రాగన్ కంట్రీ కోరకుంటుంది. అమెరికా, చైనాల మధ్య టారీఫ్ వార్ నడిచినప్పుడు భారత్ భారీగా లాభపడింది. ట్రంప్ మొదటి పదవీ కాలంలో చైనాపై సుంకాలు పెంచిన తర్వాత? భారత్ నుండి అమెరికాకు ఎగుమతులు పెరిగాయి. ఆ సమయంలో అమెరికాకు ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ నాలుగో అతిపెద్ద లబ్దీదారుగా నిలిచింది. అలాగే, ప్రస్తుతం చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలు విధించడంతో మరోసారి యూఎస్ ప్రత్నమ్నాయ సరఫరాదారుల కోసం చూస్తుంది.భారత్‌పై కూడా ట్రంప్ పరస్పర సుంకాలు విధించడం.. ఏప్రిల్ నుండి అవి అమల్లోకి వస్తుండగా.. భారత్ తెలివైన స్టెప్ తీసుకుంది. అమెరికా, భారత్ మధ్య ఫ్రీ ట్రేడ్‌ను తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అంటే, ఇరు దేశాల మధ్య వాణిజ్యంలో సుంకాలు నామమాత్రంగా ఉంటాయి. దీనితో ఇప్పుడు ట్రంప్ కూడా భారత్ వైపు మొగ్గారు. ఈ పరిణామంతో భారత్ అమెరికా వాణిజ్య సంబంధాలు మరింత మెరుగ్గా నడుస్తాయి. ఇది కచ్చితంగా చైనా ఆర్థిక వ్యవస్థకు నష్టమనే చెప్పాలి.ప్రస్తుతం ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయంతో ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై భారీ ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే, అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలైతే.. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన ఈ రెండు దేశాలపైనే కాకుండా, ప్రపంచ దేశాలపైనా తీవ్ర ప్రభావం పడనుంది. ఈ తరుణంలో.. చైనా భారత్‌ను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తోంది. అమెరికాతో చెడినప్పటికీ.. భారత్‌తో వాణిజ్యాన్ని నడిపే విధంగా వ్యూహాలు రచిస్తోంది. ఎందుకంటే, భారతదేశంలో చైనా యాప్‌లు నిషేధానికి గురైనప్పటికీ.. సరిహద్దుల్లో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు వచ్చినప్పటికీ.. భారత్, చైనా మధ్య వాణిజ్యం లాభసాటిగానే సాగింది.ఇటీవల భారతదేశంతో చైనా ద్వైపాక్షిక వాణిజ్య గణాంకాలను చూస్తే.. 2021 నుండి 2022 వరకు, సుమారు వి130 బిలియన్ల వాణిజ్యం జరిగింది. ఇది మునుపటి ఆర్థిక సంవత్సరం కంటే 44 శాతం ఎక్కువ. అలాగే, చైనాకు భారతదేశం ఎగుమతులు కూడా 202-21లో ఉన్న వి17.51 బిలియన్లతో పోల్చుకుంటే.. 2021-22 నాటికి వి26.46 బిలియన్లుగా పెరిగాయి. ఇక, ఒక దేశం ఎగుమతి ప్రధాన దేశంగా ఉండాలంటే.. అది దిగుమతి ప్రధాన దేశంగా కూడా ఉండాలి. దాని ధర కారణంగా చైనా భారతదేశానికి అత్యంత ముఖ్యమైన దిగుమతి వనరు. కాబట్టి, చైనాకు భారత్ అవసరం ఉంది. మరి, చైనా కొత్త బాణీ ఈ బంధాన్ని ఎక్కడ వరకూ తీసుకెళ్తుందో.. ఎప్పటిలాగే, మధ్యలో వదిలేస్తుందో చూడాలి.

## మళ్లా పాత నేతలకు లైన్ క్లియర్

రాజమండ్రి, మార్చి 13, భారతీయ జనతా పార్టీలోని సీనియర్ నేత సోము వీర్రాజు ఎమ్మెల్సీగా ఎన్నికవుతున్నారు. మరో రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే సోము వీర్రాజు సరే.. మరో కీలక నేత జీవీఎల్ నరసింహారావు మాటేంటి? అన్న చర్చ పార్టీలో నడుస్తుంది. వీర్రాజు మాదిరిగానే త్వరలోనే జీవీఎల్ కు కూడా పదవి దక్కుతుందన్న అంచనాలు పార్టీలో ఊపందుకున్నాయి. సోము వీర్రాజు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాసనమండలిలో కాలు మోపినట్లుగానే జీవీఎల్ నరసింహారావును కూడా కీలకపదవి వరించడానికి సిద్ధంగా ఉందన్న ప్రచారం ఊపందుకుంది. నిజానికి బీజేపీలో సోము వీర్రాజు, జీవీఎల్ నరసింహరావు, విష్ణువర్ధన్ రెడ్డి వంటి నేతలు యాంటీ టీడీపీగా ముద్రపడ్డారు. వీరికి పదవులు కూటమి ప్రభుత్వంలో లభించవని అందరూ భావించారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం ప్రతిపాదించినా అందుకు చంద్రబాబు అంగీకరించరని తెలుగు తమ్ముళ్లతో పాటు బీజేపీలోని మరొక వర్గం కూడా గట్టిగా విశ్వసించింది. ఎందుకంటే ప్రో జగన్ గా ముద్రపడిన ఈ నేతలకు పదవుల విషయంలో చంద్రబాబు మోదీ, అమిత్ షా ల వద్ద అభ్యంతరం చెబుతారని అంచనా వేసింది. అయితే చంద్రబాబును ఒప్పించి కేంద్ర నాయకత్వం నేరుగా సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేయడానికి సిద్ధమయింది. అంటే బీజేపీ కేంద్ర నాయకత్వం ఈ బ్యాచ్ ను వదులుకునేందుకు సిద్ధంగా లేదన్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది. కేంద్రంతో నిధుల అవసరం కూడా ఉండటంతో చంద్రబాబు కూడా ఏమీ చేయలేని పరిస్థితి. ఇక సోము వీర్రాజుకు పదవి వచ్చింది కాబట్టి తర్వాత నేత జీవీఎల్ నరసింహారావు అని అంటున్నారు. తొలి నుంచి పార్టీలో ఉంటూ ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న నేతలకు ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ కేంద్ర నాయకత్వం నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మిత్రపక్షంలో ఉన్నప్పటికీ తమ మాట చెల్లుబాటు అయ్యేలా ఢిల్లీ నుంచి అధినాయకత్వం పావులు కదుపుతున్నట్లే కనపడుతుంది. రానున్న కాలంలో ఖాళీ అయ్యే ప్రతి ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవుల్లో బీజేపీ తన భాగాన్ని కోరుకుంటుంది. అందులో ఎటువంటి సందేహం లేదు. రానున్న కాలంలో ఖాళీ అయ్యే పదవుల్లో జీవీఎల్ నరసింహారావుకు కూడా పదవి లభించడం ఖాయమని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి. బీజేపీ అధ్యక్ష పదవి నుంచి పురంద్రీశ్వరిని తప్పించి ఆమె స్థానంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ను ఎంపిక చేయాలన్న ఉద్దేశ్యంతో అధినాయకత్వం ఉందని తెలిసింది.

## విద్యార్థులకు దండం పెట్టి

## గుంజీలు తీసిన హెచ్‌ఎం సారు

విజయనగరం బొబ్బిలి మండలం పెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విచిత్ర సన్నివేశం చోటు చేసుకుంది. హెడ్ మాస్టర్ రమణ విద్యార్థులకు దండం పెట్టి గుంజీలు తీసారు. 'మేము కొట్టలేము.. తిట్టలేము.. ఏమి చేయలేము.. మీ దగ్గర చేతకాని వారిలాగా చేతులు కట్టుకుని ఉండాల్సిన పరిస్థితి వచ్చింది మాకు' అంటూ విద్యార్థులు వద్ద ఆవేదన వ్యక్తం చేసారు. ఉదయం ప్రార్థన సమయంలో రమణ సాష్టాంగ నమస్కారం చేసి గుంజీలు తీసారు. మాకు చేతనైనా వరకు మేం చేస్తున్నాం.. మీ పిల్లల్నీ మీరు కంట్రోల్ చేయకపోతే పాఠశాలకు పంపించడం వృథా అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులును ఉద్దేశించి వాపోయారాయన.

# దేశం కాలుష్యానికి కేరాఫ్‌గా మారుతోందా..

న్యూఢిల్లీ, మార్చి 13 (న్యూస్ పల్స్) దేశం కాలుష్యానికి కేరాఫ్‌గా మారుతోందా.. దేశంలో గాలి నాణ్యత వేగంగా పడిపోతుందా అంటే పర్యావరణ నివేదికలు అదే చెబుతున్నాయి. రోజు రోజుకూ దేశంలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలి నాణ్యత పడిపతోంది. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాలు 20 ఉండగా, అందులో 13 దేశాలు భారత్‌లోనే ఉండడం గమనార్హం.

ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో భారత్ ఒక ప్రముఖ స్థానంలో ఉంది. 2024లో స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ సంస్థ ఎళింతితీ విడుదల చేసిన 'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్' ప్రకారం, ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారతదేశంలోనివే ఉన్నాయి. ఈ జాబితాలో మేఘాలయలోని బైర్నీహాట్ అగ్రస్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానిగా గుర్తింపు పొందింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే చాలా ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భారత్‌లోని 13 కాలుష్య నగరాలు

బైర్నీహాట్(మేఘాలయ) అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది.

ఢిల్లీ అత్యంత కాలుష్య రాజధానిగా రికార్డు సష్టించింది.

ముల్లన్‌పూర్ (పంజాబ్)

ఫరీదాబాద్ (హర్యానా)

లోనీ(ఉత్తరప్రదేశ్)

న్యూఢిల్లీ

గురుగ్రామ్(హర్యానా)

గంగానగర్(రాజస్థాన్)

గ్రేటర్ నోయిడా(ఉత్తరప్రదేశ్)

భివాడీ(రాజస్థాన్)

ముజఫ్ఫర్‌నగర్(ఉత్తరప్రదేశ్)

హనుమాన్‌గఢ్ (రాజస్థాన్)

నోయిడా (ఉత్తరప్రదేశ్)

ఈ రిపోర్ట్‌లో కాలుష్య స్థాయిలను ఖఓ2.5 (పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5) ఆధారంగా కొలుస్తారు. ఖఓ2.5 అనేది 2.5 మైక్రోమీటర్ల కంటే చిన్న కణాలను సూచిస్తుంది, ఇవి ఊపిరితిత్తుల్లోకి, రక్తప్రవాహంలోకి చొచ్చుకుపోయి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. భారత్‌లో సగటు ఖఓ2.5 స్థాయి 2024లో 50.6 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్‌గా నమోదైంది, ఇది 2023లో 54.4తో పోలిస్తే 7% తగ్గినప్పటికీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన సురక్షిత స్థాయి (5 మైక్రోగ్రామ్స్) కంటే ఇంకా 10 రెట్లు ఎక్కువగా ఉంది. ఢిల్లీలో సగటు ఖఓ2.5 స్థాయి 91.6 మైక్రోగ్రామ్స్‌గా ఉంది. ఇది చిఊూ సురక్షిత పరిమితి కంటే దాదాపు 18 రెట్లు ఎక్కువ.

కాలుష్యానికి కారణాలు..

భారత్‌లో కాలుష్యం పెరగడానికి ప్రధాన కారణాలు:

వాహన ఉద్గారాలు: ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్ వంటి నగరాల్లో ట్రాఫిక్ సాంద్రత వల్ల ఎక్కువ కాలుష్యం.

పారిశ్రామిక కాలుష్యం: ఫరీదాబాద్, భివాడీ వంటి ప్రాంతాల్లో పరిశ్రమల నుండి వెలువడే ఉద్గారాలు.

పంటల అవశేషాల దహనం: పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో స్టబుల్ బర్నింగ్ వల్ల ఉత్తర భారతదేశంలో కాలుష్యం పెరుగుతోంది.

నిర్మాణ ధూళి: వేగంగా అభివద్ధి చెందుతున్న నగరాల్లో నిర్మాణ కార్యకలాపాలు.

వాతావరణం: శీతాకాలంలో ఉష్ణోగ్రత తలక్రిందులు కావడం వల్ల కాలుష్య కణాలు గాలిలో చిక్కుకుంటాయి.

ఆరోగ్య ప్రభావం

భారత్‌లో వాయు కాలుష్యం ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షోభంగా మారింది. ఇది సగటు జీవిత కాలాన్ని 5.2 సంవత్సరాలు తగ్గిస్తుందని అంచనా. లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం ప్రకారం, 2009?2019 మధ్య ఏటా సుమారు 15 లక్షల మరణాలు ఖఓ2.5 కాలుష్యంతో సంబంధం కలిగి ఉన్నాయి.ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారత్‌లో ఉండటం ఆందోళనకరం. ఢిల్లీ వంటి రాజధాని నగరం కాలుష్యంతో కొట్టుమిట్టాడుతుంటే, బైర్నీహాట్ వంటి చిన్న పట్టణాలు కూడా ఈ జాబితాలో చేరడం వాయు కాలుష్య సమస్య విస్తృతిని చూపిస్తోంది. ప్రభుత్వం 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' వంటి చర్యలు చేపడుతున్నప్పటికీ, కఠిన నియంత్రణలు, ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టం. వాయు కాలుష్యాన్ని తగ్గించడం కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

# ఆర్టిఫిషియల్ హార్ట్ తో 100 రోజులు

న్యూఢిల్లీ, మార్చి 13, వైద్య చరిత్రలో మరో అద్భుతం చోటు చేసుకుంది. కృత్రిమ గుండెతో ఓ వ్యక్తి ఏకంగా వంద రోజులు జీవించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గుండె దాత కోసం ఎదురు చూస్తున్న ఆస్ట్రేలియాకి చెందిన 40 ఏళ్ల రోగికి వైద్యులు కృత్రిమ టైటానియం గుండెను అమర్చారు. అయితే అతడు 100 రోజులు జీవించాడు. ఈ సాంకేతికతతో ఇప్పటివరకు ఎక్కువ కాలం జీవించిన వ్యక్తి అతడే. గత ఏడాది నవంబర్‌లో సిడ్నీలోని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్‌లో సదరు రోగికి కృత్రిమ టైటానియం గుండెను వైద్యులు ఇంప్లాంట్ చేశారు. అయితే ఈ నెల ప్రారంభంలో గుండె దాత దొరకడంతో అప్పటి వరకు ఆ రోగి కృత్రిమ గుండెతో బతికేలా వైద్యులు చికిత్స అందించారు.తీవ్రమైన గుండె వైఫల్యంతో బాధపడుతున్న ఆ వ్యక్తి ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నాడని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్, మోనాష్ విశ్వవిద్యాలయం, ఈ పరికరం వెనుక ఉన్న యుఎస్-ఆస్ట్రేలియన్ కంపెనీ బివాకర్ మీడియాకు తెలిపారు. గుండె వైఫల్యంతో బాధపడుతున్న వ్యక్తులకు కృత్రిమ హృదయం దీర్ఘకాలిక ఎంపికను అందించగలదనే సంకేతంగా ఈ పరికరం అతని ప్రాణం ఇంత కాలం నిలబెట్టగలిగింది. అయితే ఈ పరికరం ఇంకా ట్రయల్ దశలో ఉంది. సాధారణ ఉపయోగం కోసం ఇంకా ఆమోదించబడలేదని వైద్యులు తెలిపారు. ఃతిఎంఆఖీ (ఆర్టిఫిషియల్ గుండె) వ్యవస్థాపకుడు, ఆస్ట్రేలియన్ బయో ఇంజనీర్ డేనియల్ టిమ్స్.. తన తండ్రి గుండె జబ్బుతో మరణించిన తర్వాత ఈ పరికరాన్ని కనిపెట్టాడు. తాజాగా ఓ రోగి దీని ఆధారంగా 100 రోజులు బ్రతకం చూసి దశాబ్దాల తన కృషి ఫలించడం చూడటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మా ఆర్టిఫిషియల్ హార్ట్ పై నమ్మకం ఉంచినందుకు రోగికి, అతని కుటుంబానికి ఃతిఎంఆఖీ బృందం కృతజ్ఞతలు తెలుపుతోందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. వారి ధైర్యం లెక్కలేనన్ని రోగుల ఈ ప్రాణాలను రక్షించే సాంకేతికతను పొందడానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు ఆర్టిఫిషియల్ గుండె అనేది టోటల్ ఆర్టిఫిషియల్ హార్ట్. ఇందులో ఒకే కదిలే భాగం ఉంటుంది. ఇది అయస్కాంతాల ద్వారా ఉంచబడే లెవిటేటెడ్ రోటర్. దీని పేరు మాదిరిగి ఇది టైటానియంతో నిర్మించబడింది. ఇది శరీరానికి, ఊపిరితిత్తులకు రక్తాన్ని పంప్ చేస్తుంది. గుండె రెండు జఠరికల పనిని ఇది చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 18 మిలియన్ల మంది హృదయ సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారు. దాతల కోసం వెయిటింగ్ లిస్టులో కొట్టుమిట్టాడుతున్న ఎక్కువ మందిని కాపాడటానికి ఈ పరికరాన్ని ఉపయోగించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికా ఆరోగ్య శాఖ ప్రకారం 2024 లో దాదాపు 3,500 మందికి గుండె మార్పిడి జరిగింది. అదే సంవత్సరం దాదాపు 4,400 మంది వెయిటింగ్ లిస్టులో చేరారు. ఆర్టిఫిషియల్ గుండె.. గుండె మార్పిడికి పూర్తిగా కొత్త ఆశలకు నాంది పలికిందని అన్నారు. రాబోయే దశాబ్దంలో దాత గుండె కోసం వేచి ఉండలేని రోగులకు లేదా దాత గుండె అందుబాటులో లేనప్పుడు కృత్రిమ గుండె ప్రత్యామ్నాయంగా మారడాన్ని మనం చూస్తాం' అని ఆస్ట్రేలియన్ రోగి కోలుకోవడాన్ని పర్యవేక్షిస్తున్న క్లినికల్ ట్రయల్స్ కోసం పరికరాన్ని సిద్ధం చేయడంలో పాల్గొన్న వైద్యుడు హేవార్డ్ అన్నారు.ఈ పరికరాన్ని ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రారంభ సాధ్యాసాధ్య అధ్యయనంలో పరీక్షించారు. దీనిలో భాగంగా ఐదుగురు రోగులు ఈ పరికరాన్ని విజయవంతంగా అమర్చారు. మొదటిది గత జూలైలో, టెక్సాస్ మెడికల్ సెంటర్‌లో శస్త్రచికిత్స సమయంలో ఎండ్-స్టేజ్ గుండె వైఫల్యంతో బాధపడుతున్న 58 ఏళ్ల వ్యక్తికి ఇంప్లాంట్ చేశారు. దాత అందుబాటులోకి వచ్చే వరకు అది అతన్ని ఎనిమిది రోజులు సజీవంగా ఉంచింది. ఇలా ఈ అధ్యయనంలో మరో నలుగురు రోగులకు అమర్చారు. ఈ ట్రయల్ 15 మంది రోగులకు అమర్చాలని వైద్యులు భావిస్తున్నారు.


# 144 కోట్లు దాటిన భారత జనాభా

న్యూఢిల్లీ, మార్చి 13, పంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశంగా గుర్తింపు ఉన్న భారత్‌లో జనాభా రోజు రోజుకూ పెరుగుతూనే ఉంది. 150 కోట్లవైపు వేగంగా దూసుకెళ్తోంది. మరో 77 ఏళ్లలో భారత జనాభా 2011 లెక్కల ప్రకారం రెట్టింపు అవుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనా వేసింది. ఈమేరకు తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈమేరకు పేర్కొంది. ఈ నివేదికలో ఇంకా చాలా ఆసక్తికర విషయాలను వెల్లడించింది. పదేళ్లుగా ఇండియాలో శిశు మరణాలు బాగా తగ్గాయని తెలిపింది. 2011లో జరిపిన జనాభా లెక్కల ప్రకారం భారత జనాభా 121 కోట్లు. ఇప్పుడు అది 144.17 కోట్లకు చేరిందని ఐక్యరాజ్య సమితి జనాభా నిధి అంచనా వేసింది. 13 ఏళ్లలో 23 కోట్ల మంది పెరిగినట్లు తెలిపింది. ఇక చైనా 142.5 కోట్ల జనాభాతో ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.ఇక ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత్‌లో యువ జనాభా పెరిగింది. జనాభాలో 14 ఏళ్లలోపు వారు 24 శాతం మంది ఉన్నారు. 10 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న టీనేజర్లు 17 శాతం ఉండగా, 10 నుంచి 24 ఏళ్ల మధ్య యువత 68 శాతం ఉంది. ఇక 65 ఏళ్లు దాటిన వారి జనాభా కేవలం 7 శాతంగా ఉంది. ఇండియాలో యువ జనాభా ఎక్కువగా ఉండడం దేశ అభివృద్ధికి అనుకూల అంశం.ఇక భారత్‌లో ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరిగాయని ఐక్యరాజ్య సమితి తెలిపింది. అందుకే ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తున్నట్లు వెల్లడించింది. దేశంలో పురుషుల సగటు ఆయుష్షు 71 ఏళ్లు ఉండగా, మహిళల ఆయుష్షు 74 ఏళ్లుగా ఉందని వివరించింది.మొత్తంగా ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం భారత్‌లో జనాభా పెరుగుతున్నా.. దేశంలో ఆర్థిక, సామాజిక పరిస్థితులు కూడా మెరుగవుతున్నాయి. ఆరోగ్య రంగం మెరుగుపడుతోంది. ఆయుష్షు పెరుగుతోంది. శిశు మరణాలూ తగ్గుతున్నాయి. ఇవన్నీ శుభసూచకమే అని భారతీయులు అభిప్రాయపడుతున్నారు. భారత జనాభా 150 కోట్లకు చేరిన తర్వాత.. తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

# జయకేతనానికి భారీ ఏర్పాట్లు

పిఠాపురంమార్చి 13, మార్చి 14న జనసేన 12వ ఆవిర్భావ సభ నిర్వహించబోతున్నామని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఆవిర్భావ సభకు జయకేతనం అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేరు పెట్టినట్లు వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద నిర్వహించే జయకేతనం సభ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు జయకేతనం సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.జయకేతనం సభకు ఏపీ నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, మహిళలు, పవన్ కల్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని నాదేండ్ల మనోహర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిర్వహించబోయే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ వెల్లడించారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వివరించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు.రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన దొక్కా సీతమ్మ పేరు పెట్టామని, ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టామని నాదెండ్ల పేర్కొన్నారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామని మనోహర్ వెల్లడించారు.భారతదేశ రాజకయా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మానవ చరిత్ర మలుపుల గుట్టు విప్పిన మహోన్నతుడు' కారల్ మార్క్స్ -నేడు ఆయన వర్థంతి



మానవ జాతి చరిత్ర అంతా అతీత శక్తుల, పుణ్యపురుషుల సృష్టింగా గోషిస్తుంటే మానవుడే చరిత్ర నిర్మత అన్న మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స . ప్రకృతిలోని సకల జీవకోటికి భిన్నంగా మానవుడు పరికరాలు ఉత్పత్తి చేసి ప్రకృతిని తనకు బానిసగా చేసుకొని మానవ చరిత్రను తానే నిర్మించాడని మార్క్స ఉద్బోధించాడు .చారిత్రక భౌతిక వాదంతో గత చరిత్రనే కాదు భవిష్యత్ ఎలా నడుస్తుందో వివరించి చెప్పిన మహోన్నతుడు. అద్భుతమైన అధ్యయనంతో అనితర సాధ్యమైన కృషితో మానవజాతిని ప్రభావితం చేశాడు.

మరణించి 134 ఏళ్ళు లైనా ప్రపంచాని ప్రభావితం చేస్తూనే వున్నాడు. ఆయన చూపిన మార్గంలో కోటాను కోట్ల మంది పయనిస్తూనే వున్నారు.

మార్క్స జీవించి నాటిక ప్రపంచ పరిస్థితి

అప్పటికి వెనుకబడివున్న ఐరోపాఖండంలో "ఫ్యూడలిజం"కు వ్యతిరేకంగా సాగిన పోరాటాలు కొత్తసమాజ నిర్మాణానికి బాటలువేశాయి. ఈ పోరాటాలు14వ శతాబ్దం నుండి సాంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలే వేశాయి. 1455లో గూటెన్‌బర్గ్ అచ్చుయంత్రం తయారీ తో ప్రారంభించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం 1765 ఆవిరి యంత్రం రంగంలోకి రావటంతో నూతనదశకు చేరింది. పెట్టుబడిదారీ వర్గంతోపాటు ఆవిర్భావించిన కార్మికవర్గం అర్ధబానిస జీవితానికి విముక్తి లభిస్తుందని అనుకున్న వేతన బానిస గా మార్చింది. "లాభం" లతో కొత్త దోపిడీకి తెరలేచింది.

ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం ఉదృతమైన పోరాటాలను ప్రారంభించింది. పనిగంటల తగ్గింపు, జీవించటానికి సరిపడే వేతనం, మెరుగైన పనిపరిస్థితులు, ప్రజాస్వామిక హక్కులకోసం కార్మిక సంఘాలు పెట్టుబడిదారీ,భూస్వామ్య ప్రభుత్వాలపై తిరుగుబాటు చేశాయి.

1818 మే 5న ఐరోపా ఖండం జర్మనీలోని "ట్రయర్" నగరంలో కారల్ మార్క్స జన్మించాడు. తొమ్మిది మంది తోబుట్టువులలో మూడవవాడు "మార్క్స". "ట్రయర్" నగరం ఫ్రెంచి విప్లవ ప్రభావం కలిగి నగరం. స్వేఛ్చా, స్వాతంత్ర్యాల గురించి చర్చ సాగుతుండేది. ఆ ప్రభావం మార్క్స కుటుంబంపై వుంది.

17 ఏళ్ళ వయసుకు స్కూలు చదువు ముగించిన మార్క్స గురించి ప్రోగ్రెస్ రిపోర్టులో ఇలా వుంది. "అతడు చాలా తెలివిగల విద్యార్థి. ప్రాచీన సాహిత్యంలోనూ, జర్మన్‌భాషలోనూ, చరిత్ర పాఠాల్లోనూ అత్యంత ప్రతిభ కనబరిచాడు. గణితంలో అమోఘమైన ప్రజ్ఞచూపాడు. ఫ్రెంచి భాష విషయంలో అంత పరిశ్రమ చేయనట్లుంది." ఈ విధంగా స్కూలు చదువులోనే మార్క్స ప్రతిభా వంతుడుగా వున్నాడు.

వృత్తి ఎంపికలో యువకుని భావాలు అనే తొలి వ్యాసంలోనే మార్క్స "అత్యధిక ప్రజలకు అమిత సంతోషం కలిగించే వాడే నిజమైన అదృష్టవంతుడు" అన్నాడు. ఆవిధంగానే తన జీవిత సర్వస్వాన్ని ప్రజల శాస్విత సంతోషానికి అంకితం చేసినవాడయ్యాడు. 1835 బెర్లిన్ విశ్వవిద్యాలయం నుండి "లా" పట్టాపొంది, 1839లో "డెమోక్రటిస్ ఎపిక్యురస్ తత్వాల మధ్య వ్యత్యాసం"అనే ధీసిస్‌కు డాక్టరేట్ పొందాడు. ఆనాటి విప్లవభావాలను వంటబట్టించుకొన జర్మన్ తత్వవేత్త "హెగెల్" శిస్యుడుగా మారాడు. రాబర్డ్‌ఓపెన్, సెయింట్ సైమన్ రచనల అధ్యయనంతో సోషలిస్టుభావాలతో ముందడుగు వేశాడు. కొత్తభావాలతో పదునెక్కిన ఆయన ఒక ప్రగతిశీల పత్రికకు సంపాదకుడుగా మారి అనేక వ్యాసాలు ప్రచురించాడు. 1842లో ఎంగేల్సుతో పరిచయమై జీవిత పర్యంతం శ్రామికవర్గానికి నిజమైన మిత్రులుగా నిలబడ్డారు.

1843లో తను ప్రేమించిన "జెన్నీవేస్ట్‌ఫాలెన్" వివాహమాడాడు. నూతన పత్రికను ప్రారంభించటం కోసం ఫ్రాన్స్ రాజధాని పారిస్ చేరాడు. ఫ్రాన్స్ విప్లవం కార్మివర్గానికి ద్రోహం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ "వ్యక్తిగత ఆస్తిపై ఆధారపడిన వ్యవస్థ కార్మికుల శ్రమను దోచుకునే అవకాశం పెట్టుబడిదారులకిచ్చింది" అని విశ్లేషించాడు. 1846లో "జర్మన్ భావజాలం" అనే గ్రంథం ద్వారా నూతనసిద్ధాంతమైన "చారిత్రక భౌతికవాద" సిద్ధంతం ప్రతిపాదించాడు." తత్వవేత్తలు ప్రపంచాన్ని పరిపరివిధాల వ్యాఖ్యానించారు. అసలు విషయం దాన్ని మార్చటం" అని ప్రతిపాదించాడు . కార్మికవర్గ సిద్ధాంతానికి శ్రీకారం చుట్టి పెట్టుబడిదారీ సిద్ధాంత సమర్ధకులతో పోరాటానికి కార్మికుల కు ఆయుదం ఇచ్చాడు.

ప్రవాసుల లీగుతో ప్రారంభించి అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘం వరకు అనేక కార్మికవర్గ సంస్థలను నిర్మించంలో మార్క్స్ ప్రధానపాత్ర నిర్వహించాడు. ఆకాలంల్లో జరిగినపోరాటాలన్నింటికీ మార్క్స మార్గదర్శి. సిద్ధాంతకర్త. ఎదురైన అనేక ప్రశ్నలకు సమాధానాలిచ్చాడు. చారిత్రక భౌతికవాదం, వర్గపోరాటం, సోషలిస్టు విప్లవాల గురించి వివరణ ఇస్తూ "ప్రపంచ కార్మికులారా ఏకంకండి,పోయేదేమిలేదు బానిస సంకెళ్ళుతప్ప" అనే పిలుపుతో " కమ్యూనిస్టు ప్రణాళికను" ప్రపంచ కి ఇచ్చారు. అది ప్రపంచ కార్మికవర్గ నికి వెలుగుబాట చూపింది. యూరప్‌లో ని అన్ని విప్లవాల్ల అనుభవంనుండి మార్క్స, "కార్మికవర్గానికి బలమైన కమ్యూనిస్టుపార్టీ నిర్మాణం" అవసరం అని పిలుపునిచ్చారు.

మార్క్స జీవితం కష్టాలతో సహవాసం'క్లిష్టమైన నిరంతరం అధ్యయనం .

జర్మనీలో పుట్టి యూరప్‌లోని అనేక దేశాల నుండి బహిష్కరణకు గురై 1849 నుండి లండన్‌లో ప్రవాసిగా జీవితం గడుపుతూ చివరివరకు అక్కడే మరణించారు. దుర్భర దారిద్రంలో వుంటూకూడా కడవరకు కార్మికవర్గంతోనేలిచాడు. ప్రపంచంలో అతిపెద్ద గ్రంధాలయమైన లండన్ లోని బ్రిటీష్ మ్యూజియంలో 25 ఏళ్ళ వెచ్చించి పెట్టుబడిదారీ విధానాన్నం గుట్టు విపే "పెట్టుబడి" గ్రంధాం కార్మికవర్గం చేతిలో నూతన ఆయుధాన్ని వుంచాడు.


న్యూయార్క్ డైలీ ట్రిబ్యూన్‌కు వ్యాసాలు వ్రాస్తూ భారతదేశాన్ని గురించికూడా పరిశీలన చేశాడు. 1853లో 3 వ్యాసాలు, 1857 సిపాయిల తిరుబాటు అనంతరం ఎంగిల్స్‌తో కలసి 16 నెలల కాలంలో 28 వ్యాసాలు వ్రాశాడు. వలస దోపిడీ తీవ్రంగా ఖండిరచడమేకాక వలసాధిపత్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలను బలపర్చాడు.

1883 మార్చి 14న కన్నుముసినాయన సమాధివద ఎంగెల్స్ చేసిన ప్రసంగం "మార్క్స అందరికంటె ఎక్కువగా ద్వేషించబడిన, నిందించబడిన వ్యక్తి. ప్రభుత్వాలు నియంతృత్వం, ప్రజాస్వామికం ఏపేర్లతో వున్నా తమ భూభాగాలనుండి ఆయన్ని బహిష్కరించాయి. బూర్జువాలు, మితవాదులు, అతివాదులు, ఆయనమీద నిందలు గుప్పించడానికి పోటీపడ్డారు. అయినా ఆయన సైబీరియా నుండి కాలిఫోర్నియా దాకా యూరప్, అమెరికా ఖండాల్లోని సకలభాగాలలోని లక్షోపలక్షల విప్లవకార్మికులచేత ప్రేమించబడి, పూజింపబడి, వాళ్ళకు దుఖం కలిగిస్తూ మరణించాడు. ఆయనకు చాలా మంది వ్యతిరేకులున్నపటికీ వ్యక్తిగత శత్రువు ఒక్కరుకూడా లేదని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఆయన పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. ఆయన కృషికూడా సఫలమౌతుంది.

ఈ దుర్మార్గపు దోపిడీ వ్యవస్ద సమర్ధకులు మార్క్సిజం మరణించిందని వాదిస్తున్నానా ప్రపంచంలోని కార్మికులు, పీడిత వర్గాలు, తమ విముక్తికోసం మార్క్సిజం గురించి చర్చిస్తున్నారు. ప్రపంచం అంతా పోరాడే కార్మికుల నుండి పోప్ వరకూ ప్రస్తుతం సంక్షోభానికి కపరిష్కారంగా మార్క్సను అధ్యయనం చేస్తున్నారు. ఏప్పటికీ మార్క్సిజమే సమాజాన్ని ముందునడిపించగలమార్గం. మారుస్తున్న అధ్యయనం చేయడం మార్చు అనుసరించడం నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు ఉత్తమ పరిష్కారం .

# నిజాం నిరంకుశపాలనకు, పెత్తందారి వ్యవస్థకు, వెట్టిచాకిరిలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన గొప్ప విప్లవవీరుడు అనభేరి ప్రభాకర్ రావు

## -నేడు ఆయన వర్ధంతి




నిజాం నిరంకుశపాలనకు, పెత్తందారి వ్యవస్థకు, వెట్టిచాకిరిలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన గొప్ప విప్లవవీరుడు మన అనభేరి ప్రభాకర్ రావు, కొందరి చావు చరిత్రకు ప్రాణం పోస్తది... త్యాగానికి చిరునామాగా నిలుస్తది. స్ఫూర్తిగా నిలిచి గుండె గుండెను తట్టిలేపి ఉద్యమాలకు ఊపిరిపోస్తది. ఎదురు తిరగడం.. తుపాకీ గొట్టానికి ఎదురేగడం.. రొమ్ములు నిక్కబొడిచి దమ్ముంటే కాల్చరా..? అని గర్జించడం వీరులకు మాత్రమే సాధ్యమైతది. అనుభవించాడనికి అన్ని ఉన్న విద్య నేర్పిన విజా&జనంతో పేదలకోసం ... సాయుధ పోరాటం చేసి తొలి అమరుడైన అనభేరి ప్రభాకర్ రావు 76వ వర్ధంతి నేడు.

15 ఆగస్టు 1910 లో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలేపల్లి గ్రామంలో ఓ తిరుగుబాటు జెండా పుట్టింది. అణచివేయబడుతున్న జనం కోసం ఓ ఉద్యమ కెరటం ఉదయించింది. ఆ జెండే అనభేరి ప్రభాకర్ రావు. ప్రభాకర్ రావు ఇంటిపేరు అనభేరి.. చేసింది రణభేరి. వెంకటేశ్వర్ రావు దేశ్ ముఖ్ , రాధాబాయిల గారాల బిడ్డ అనభేరీ ప్రభాకర్ రావు. ఈయన భార్య పేరు సరళాదేవి. వీరికి నాలుగురు సంతానం. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన అనభేరి.. మచిలీపట్నం హిందూ హైస్కూల్ లో ప్రాథమిక విద్యను , హైదరాబాద్ చాదర్ ఘాట్‌లో హైస్కూల్ విద్యను , నిజాం కాలేజిలో ఇంటర్ పూర్తి చేసి బనారస్ లోని కాశీ విద్యపీఠ్ లో ఉన్నత విద్యనభ్యసించారు. పై చదువులకు బనారస్ వెళ్లొచ్చిన అనభేరి సక్కగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం బాటపట్టిండు. దొరల పేరు చెబితే ఆ రోజుల్లో ఊళ్లన్ని వణికిపోయేవి. కానీ అనభేరీ ప్రభాకర్ రావు దొర పేరు చెబితే మాత్రం చేతులెత్తి దండంపెట్టేవారు. ఇప్పటికి అనభేరి అంటే అదే ప్రేమ అదే గౌరవం. దొర అని పిలుచుకునే అనభేరి ప్రభాకర్ రావు ప్రజల మనిషి అయ్యిండు. నైజాం అరాచాకాలను ఎదురించే మొనగాడైండు. వెట్టిచాకీరి , బానిసత్వాలను తన ఇంట్లో నుంచే సంస్కరించిన ప్రభాకర్ రావు .. రైతులకు సుంఖం నుంచి విముక్తి కలిగించిండు.

గుండెల పుట్టిన మంట గూట్లే ఉండనియ్యదంటరు. కడుపుల సల్ల కదలకుండ సుఖపడే ఇంట్ల పుట్టినా.. గుండెలో చదువు రగిలించిన స్వేచ్ఛ నినాదం అనభేరిని కుదురుగా ఉండనియ్యలేదు. సదువు పూర్తి చేసుకొని ఇంటికివచ్చిన అనభేరి కుటుంభాన్ని విడిచి నేరుగా తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం బాటపట్టిండు. అజా&జతంలోకి వెళ్లిన అనభేరి ఊరూరా దొరల గడీలపై దాడులు చేసి దస్తావేజులను దగ్ధం చేసిండు. విప్లవ కెరటమై నైజాం సర్కారును గజ్జుమనిపించాడు. అయితే 1948 మార్చి 14న ద్రోహులు అనభేరి కదిలికల గురించి నిజాం సైన్యానికి సమాచారం అందించడంతో.. రజాకార్లు , నిజాం సైన్యం భోజనం చేస్తున్న అనభేరి టీంపై కాల్పులకు దిగింది. కాల్పులను ప్రతిఘటిస్తూ హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గుట్టల్లోకి వెళ్లింది. కానీ దురదృష్టం వెంటాడింది... అనభేరి ప్రభాకర్ రావు ఈ కాల్పుల్లో వీరమరణం పొందిండు. ప్రభాకర్ రావుతో పాటు మరో 12 మంది ఉద్యమకారులు చనిపోయారు.

అనభేరి ప్రభాకర్ రావు మరణం రజాకార్లు.. నిజాం సైన్యానికి కొండంత సంతోషాన్నిచ్చింది. అనభేరి మరణం తరువాత ఆయన కోటును మరణసూచకంగా ఓ చెట్టుకు వేలాడదీసిన నిజాం సైన్యం షేర్ మరగయారే.. అంటూ నినాదాలు చేశారు. ఉద్యమకారులను ఊళ్లోకి తీసుకొచ్చి సమూహిక దహనం చేశారు. అనభేరి రణం ఆగిపోవడంతో పేదలు ఉద్యమకారులు కన్నీరు మన్నీరైండ్రు. అనేక మంది ఉద్యమకారులు యేండ్లకొద్ది అనభేరి ప్రభాకర్ రావు స్ఫూర్తిగా ఉద్యమం కొనసాగించారంటే అనభేరి ఉద్యమం ప్రజల్లో ఎంత ప్రభావం చూపిందో అర్థం చేసుకోవచ్చు. అందుకే ఉద్యమకారులంతా అనభేరి గుర్తుగా గ్రామంలోని గుట్టవద్ద అనభేరి సమాధిని నిర్మించారు. ఇక్కడే ప్రతియేడు అనభేరి జయంతి , వర్ధంతులను నిర్వహిస్తున్నారు.

# తెలంగాణ ఆర్టీసీలో ఏం జరుగుతోంది



హైదరాబాద్,ప్రజాబలం ప్రతినిధి: మార్చి 13, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంగళవారం జరిగిన ఈ సంఘటన తెలంగాణ వ్యాప్తంగా చర్చకు కారణమైంది. తెలంగాణ ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా సజ్జనార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. విధి నిర్వహణలో ఎంతో నిక్కచ్చిగా ఉంటారని ఆయనకు పేరు ఉంది. సజ్జనార్ గతంలో వరంగల్ ఎస్పీగా పని చేసినప్పుడు ఇద్దరు అమ్మాయిల మీద ఓ దుండగుడు యాసిడ్ తో దాడి చేశాడు. ఆ తర్వాత రోజుల వ్యవధిలోనే బాధిత కుటుంబానికి న్యాయం చేసేలా సజ్జనార్ చర్యలు తీసుకున్నారు. ఇక వెటర్నరీ డాక్టర్ పై జరిగిన సామూహిక హత్యాచారం గతంలోనూ సజ్జనార్ కీలక చర్యలు తీసుకున్నారు. ఈ రెండు ఘటనలు సజ్జనార్ ను తెలంగాణ ప్రజలకు దగ్గర చేశాయి. విధి నిర్వహణలో ఎంతో సమర్ధవంతంగా ఉంటారు.. అవినీతికి తావు ఇవ్వరని సజ్జనార్ కు పేరుంది. కరోనా సమయంలో హైదరాబాద్ లోని ఓ కమిషనరేట్ కు సీపీ గా పనిచేస్తున్న సమయంలో సజ్జనార్ ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి.. అవసరమైన వారికి ప్లాస్మా అందేలా చేశారు. ఇక వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన కూలీలకు పోలీస్ శాఖ తరపు నుంచి సహాయ సహకారాలు అందేలా చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ.. సజ్జనార్ కు ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చింది. ఆయనను ఆర్టీసీ ఎండిగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏడాది నుంచి సజ్జనార్ ఆర్ టి సి ఎం డి గా సేవలందిస్తున్నారు. ఆర్టీసీలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటు ఆయన ఆలోచనలో నుంచి పుట్టుకు వచ్చినదే. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల ఆర్టీసీపై భారం భారీగా తగ్గుతున్నది. అయితే అటువంటి సజ్జనార్ అవినీతికి పాల్పడ్డారంటూ మంగళవారం ఆర్టీసీలోని కొంతమంది ఉద్యోగులు వినూత్న నిరసనకు దిగడం సంచలనగా మారింది.సజ్జనార్ అవినీతికి పాల్పడ్డారంటూ ఉద్యోగులు తొమ్మిది పేజీలతో కూడిన లేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పంపించారు. అయితే దీనిపై ఆర్టీసీ వెంటనే స్పందించింది. ఆర్టీసీ లో పనిచేస్తున్న కొంతమంది డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ గార్డులు సంస్థ నిబంధనలకు వ్యవహరించారట. దీనిపై ఫిర్యాదులు రావడంతో సజ్జనార్ వేగంగా చర్యలు చేపట్టారట. ఆరోపణలు నిజమని తేలడంతో 400 మందిని ఉద్యోగాలలో నుంచి తొలగించారట. ఇలా ఉద్యోగాలు కోల్పోయిన వారు మొత్తం మంగళవారం నిరసనకు దిగారు. ఏకంగా సజ్జనార్ పై అవినీతి ఆరోపణలు చేశారు. మరోవైపు ఆర్టీసీ సంస్థ కూడా తొలగించిన ఆ 400 మంది ఉద్యోగులకు సంబంధించిన కీలక వీడియోలను విడుదల చేసింది. దీంతో ఈ వ్యవహారం ఒక్కసారిగా రంజుగా మారింది. సజ్జనార్ ఇప్పటివరకు ఎన్నో చోట్ల పని చేశారు. ఎక్కడ కూడా అవినీతి ఆరోపణలు రాలేదు. ఆడపిల్లలపై దాడులకు పాల్పడే వ్యక్తులపై సజ్జనార్ కఠినంగా వ్యవహరించారు. అటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూశారు. ఇక శాంతి భద్రతలను కాపాడే విషయంలో సజ్జనార్ ఏమాత్రం రాజీ పడేవారు కాదు. అయితే అటువంటి వ్యక్తిపై ఉద్యోగులు ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. మరి ఈ సంఘటన ఇంకా ఎన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

## జగిత్యాలలో భారీ చోరీ

జగిత్యాల జిల్లా కోరుట్లలో దొంగలు రెచ్చిపోయారు. ఉదయం పూట రాంనగర్ కాలనీ లో తాళం వేసిన ఇంట్లో చొరబడి భారీ చోరీకి పాల్పడ్డారు. జ్యోతి అనే మహిళ ఉదయం తన కూతురు ఇంటర్మీడియట్ సెకండియర్ ఎగ్జామ్ కోసం వెళ్ళగాగ ఆమె బట్టల షాపుకు వెళ్ళింది. ఇంటికి తిరిగి వచ్చే సరికి డోర్ కు ఉన్న తాళం పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూసింది. ఇంట్లో ఉన్న 4 లక్షల నగదు రెండు తులాల బంగారం దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఇంట్లోకి చొరబడిన వ్యక్తులు ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందరిగా చేసి నాలుగు లక్షల రూపాయల నగదు ఎత్తుకెళ్లడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సంఘటన స్థలం చేరుకొని విచారణ చేపట్టారు.

## భార్యలు తాగుతున్నారని పోలీస్ స్టేషన్లో భర్తల ఫిర్యాదు

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: మా ఇంటాయన తాగు బోతు అయిపోయాడు సంసారం నాశనమై పోతుందని అడవాళ్లు ఆవేదన వ్యక్తం చేయడం సహజం. కానీ, ఇక్కడ మాత్రం మా ఆడాళ్లు తాగుబోతులైపోయారని, తమ కష్టాన్ని తాగుడుకే దారపోస్తున్నా రని,పురుష మా లోకం లబోదిబోమంటున్నారు. మద్యానికి బానిసలైన మా పెళ్లాలు తాము కూలి పనులు చేసిన సంపాదిస్తున్నదంతా సారాకు తాగేస్తున్నారని, మీరే తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని భర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విస్మయానికి గురిచేసే ఈ సంఘటన ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో వెలుగుచూసింది.బొరిగుమ్మ సమితిలోని పూజారిపుట్ పంచాయతీ కొండగూడ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు. తమ భార్యలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు యువకులు గత నాలుగేళ్లుగా నాటు సారా తయారుచేస్తూ విక్రయిస్తు న్నారని తెలిపారు. ఊళ్లో మగాళ్లంతా కూలిపనులు చేస్తూ డబ్బులు సంపాది స్తుంటే.. అడవాళ్లు తమ కష్టాన్ని మద్యానికి ధారబోసేస్తున్నారని వాపోయారు. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమై తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని వారికి ఏడుపు ఒక్కటే తక్కువయ్యింది.

# ఫ్యూచర్ సిటీ పరిధిలోకి 56 గ్రామాలు

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:మార్చి 13, తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర విస్తరణపై ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఫోర్త్ సిటీ పేరుతో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సిద్ధమైంది. హైదరాబాద్ సౌత్ పార్ట్‌లో 30 వేల ఎకరాల్లో కొత్త నగరాన్ని అభివృద్ధి చేయనున్నారు. తాజాగా.. ఫ్యూచర్ సిటీ కోసం ప్రత్యేకంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పేరిట కొత్త సంస్థను రేవంత్ సర్కార్ ఏర్పాటు చేసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా 7 మండలాల పరిధిలోని 56 రెవెన్యూ గ్రామాలతో ఎఫ్ సీడీఏ పరిధిని డిసైడ్ చేశారు. ఈ అథారిటీలో సీఎం ఛైర్మన్‌గా, మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, పరిశ్రమలు, ఐటీ వాణిజ్య శాఖ మంత్రులు వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. సీఎస్ ఫైనాన్షియల్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, పరిశ్రమలు, ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మున్సిపల్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ, పర్యావరణ, అటవీ శాఖ చీఫ్ సెక్రటరీ, ుఉఎఎఅ మేనేజింగ్ డైరెక్టర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, హెచ్ఎండీఏ కమిషనర్, హైదరాబాద్ డీటీసీపీ సభ్యులుగా ఉంటారు. అథారిటీ కమిషనర్ మెంబర్ సెక్రటరీగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ బుధవారం (మార్చి 12) ఉత్తర్వులు జారీచేశారు. హైదరాబాద్ ఓటర్ రింగు రోడ్డు అవతల ఉన్న ప్రాంతాలు.. ముఖ్యంగా శ్రీశైలం నేషనల్ హైవే-నాగార్జునసాగర్ హైవేకు మధ్య ఉన్న ప్రాంతాలను ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకొచ్చారు. ఫ్యూచర్‌సిటీ పరిధిలోకి వచ్చే 36 గ్రామాలు గతంలో హెచ్ఎండీఏ పరిధిలో ఉండగా.. తాజాగా వాటిని ఎఫ్‌సీడీఏకు బదిలీ చేశారు. ఎఫ్ సీడీఏ పరిధిలోకి మొత్తంగా 7 మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలను చేర్చుతూ గెజిట్ విడుదల చేశారు.

కందుకూరు మండలం: దాసర్లపల్లి, అన్నోజిగూడ, దెబ్బడగూడ, గూడూర్, గుమ్మడవల్లె, కందుకూరు, కొత్తూర్, గఫూర్‌నగర్, లేమూర్, మాదాపూర్, మీర్‌ఖాన్‌పేట, మొహమ్మద్ నగర్, ముచ్చర్ల, పంజాగూడ, రాచలూర్, సర్వరావులపల్లె, తిమ్మాయిపల్లె, తిమ్మాపూర్

ఇబ్రహీంపట్నం మండలం: కప్పపహాడ్, పోచారం, రామ్‌రెడ్డిగూడ, తులేకలాన్, తుర్కగూడ, ఎలిమినేడు, ఎర్రకుంట, తడ్లకల్వ

యాచారం మండలం: చౌదరిపల్లి, గున్‌గల్, కొత్తపల్లి, కుర్మిద్ద, మేడిపల్లి, మల్కాజిగూడ, మొగుళ్లవంపు, నక్కర్త, నానక్‌నగర్, నందివనపర్తి, నజ్దిక్ సింగారం, తక్కెళ్లపల్లి, తాటిపర్తి, తులేఖుర్ద్, యాచారం, చింతపట్ల, నల్లవెల్లి.

కడ్తాల్ మండలం: చెర్లికొండపట్టి కల్వకుర్తి, చెర్లికొండపట్టి పద్కల్, ఏక్‌రాజ్‌గూడ, కడ్తాల్, కర్కాల్ పహాడ్, ముద్విన్‌ఆమన్‌గల్ మండలం: కోనాపూర్, రామనూతులమహేశ్వరం మండలం: , మొహబ్బత్‌నగర్, తుమ్మలూర్‌మంచాల మండలం: ఆగపల్లి, నోముల, మల్లికార్జునగూడకాగా, ఈ గ్రామాలకు మహర్దశ పట్టనుంది.ప్రస్తుతం పల్లెలుగా ఉన్న ఈ గ్రామాలు పట్టణాలుగా మారనున్నాయి. ఊహించని విధంగా అభివృద్ధి జరగనుంది. భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. హైదరాబాద్‌కు 60 కి.మీ దూరంలో ఉన్న యాచారం మండలం నల్లవెల్లి లాంటి గ్రామంలో ప్రస్తుతం ఎకరం రూ. కోటి వరకు ఉండగా.. ఆ ధర మరింత పెరగనుంది. కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలు రానున్నాయి.

# సామాజిక తనిఖీ కొరకు రబీ ముసాయిదా జాబితా ప్రదర్శన తుగ్గలి,మద్దికేర మండల వ్యవసాయ అధికారులు పవన్,రవి.

తుగ్గలి/మద్దికేర: సామాజిక తనిఖీ కొరకు ఈ-పంట నమోదు రబీ 2024-25 సంవత్సరానికి సంబంధించి రైతుల ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తున్నట్లు తుగ్గలి మరియు మద్దికేర మండల వ్యవసాయ అధికారులు పవన్ కుమార్,రవి లు తెలియజేశారు.గురువారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్లు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ నందు 9626 ఎకరాలలో 3158 మంది రైతులకు రెవెన్యూ శాఖ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ పంట నమోదు పూర్తి చేసామని,మండల పరిధిలోని గల అన్ని గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో పంట నమోదు ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించినట్లు ఏవో తెలియజేశారు.గురువారం రోజున పెండేకల్లు గ్రామంలో రబీ జాబితాను వీఆర్వో తిమ్మయ్య, గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జాబితాను ప్రదర్శించారు.11వ తేదీ నుండి 21 తేదీ వరకు సామాజిక తనిఖీ కొరకు గ్రామసభలు నిర్వహించబడతాయని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే 21 లోపు రాతపూర్వకంగా వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని ఆయన తెలియజేశారు.అదేవిధంగా మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ నందు 19798 ఎకరాలలో 4907 మంది రైతులకు రెవెన్యూ శాఖ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ పంట నమోదు పూర్తి చేసామని,మండల పరిధిలోని గల అన్ని గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో పంట నమోదు ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించినట్లు ఏవో తెలియజేశారు.మార్చి 11వ తేదీ నుండి 21 తేదీ వరకు సామాజిక తనిఖీ కొరకు గ్రామసభలు నిర్వహించబడతాయని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే 21 లోపు రాతపూర్వకంగా వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు,సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మరింత పెరిగిన హెచ్ఎండీ పరిధి

హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి: మార్చి 13, హైదరాబాద్ విస్తరణపై ఫోకస్ పెట్టిన రేవంత్ సర్కార్ తాజాగా హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఊఓఆం స్థానంలో కొత్తగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌ను తీసుకొచ్చింది. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు చుట్టూ.. తెలంగాణ ముఖచిత్రం మార్చేలా రీజనల్ రింగు రోడ్డు ప్రాజెక్టు పట్టాలెక్కిస్తుండటంతో భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని నగర పరిధిని విస్తరించారు. అందులో భాగంగానే హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం హెచ్ఎండీఏ విస్తీర్ణం 7,257 చదరపు కిలోమీటర్లు ఉంది. 7 జిల్లాలు, 74 మండలాలు, సుమారు 1000 గ్రామపంచాయతీలు, ఎనిమిది కార్పొరేషన్లు, 38కి పైగా మన్సిపాలిటీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి. తాజాగా.. మరో 3 వేల చదరపు కిలోమీటర్లు విస్తరస్తూ.. హెచ్ఎంఆర్ పరిధిని 10,472.72 చదరపు కిలోమీటర్లగా నిర్ణయించారు. హెచ్ఎంఆర్ పరిధిలో 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 రెవెన్యూ గ్రామాలు ఉండనున్నాయి. ప్రస్తుతం ఉన్న ఊఓఆం పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలు ఉన్నాయి. వీటితో పాటుగా కొత్తగా నల్గొండ, వికారాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలను చేర్చారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 533 రెవెన్యూ గ్రామాలున్నాయి. అతి తక్కువగా నాగర్‌కర్నూల్ జిల్లాలో మూడు గ్రామాలు మాత్రమే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే హెచ్ఎండీఏ పరిధిలో రెవెన్యూ గ్రామాలు ఉండగా.. వాటికి అదనంగా కొత్త గ్రామాలు హెచ్ఎంఆర్‌లో కలిపారు.జిల్లాల వారీగా గ్రామాలు చూసుకుంటే.. రంగారెడ్డి జిల్లాలో 533, మేడ్చల్-మల్కాజిగిరి163, యాదాద్రి-భువనగిరి 162, సంగారెడ్డి 151, మెదక్ 101, సిద్దిపేట 74, హైదరాబాద్ 64, వికారాబాద్ 54, నల్గొండ 31, మహబూబ్ నగర్ 19, నాగర్ కర్నూల్ 3 గ్రామాలతో కలిపి మె?త్తం 1,355 గ్రామాలు హెచ్ఎంఆర్ పరిధిలో ఉండనున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసే హెచ్ఎంఆర్ పరిధితో ఆయా మండలు, గ్రామాల్లో భూములకు రెక్కలు రానున్నాయి. నగర శివారు ప్రాంత భూములకు ఇప్పటికే డిమాండ్ లక్షలు, కోట్లలో ఉండగా.. కొత్తగా చేరే మండలాల్లో భూముల ధరలు ఆకాశాన్ని తాకే ఛాన్స్ ఉంది.

డబుల్ డెక్కర్ కారిడార్

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మౌళిక వసతుల కల్పనపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరంలో ట్రాఫిక్ ప్రధాన సమస్య కాగా.. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే నగరంలో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించారు. ఇక ఉత్తర తెలంగాణ ప్రజలు హైదరాబాద్ నగరంలోకి ఈజీగా చేరుకునేందుకు జాతీయ రహదారి 44పై సికింద్రాబాద్ జంక్షన్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీఫాం వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ ఇప్పటికే ఈ పనులకు శంకుస్థాపన చేశారు.తాజాగా ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. ఈ ఎలివెటేడ్ కారాడార్ నిర్మాణంలో భాగంగా.. బేగంపేట వద్ద సొంరగం నిర్మించాల్సి ఉంది. ఈ టన్నెల్ మార్గం పనులకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ నుంచి తాజాగా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మొత్తం కారిడార్ పొడవు 5.40 కిలోమీటర్లు కాగా.. ఇందులో టన్నెల్ మార్గం 0.6 కిలోమీటర్లు ఉండనుంది. బోయినపల్లి కూడలి నుంచి బాలంరాయి రోడ్డును కనెక్ట్ చేస్తూ ఈ సొరంగ మార్గం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎలివేటెడ్ కారిడార్ కోసం ప్రైవేటు ఆస్తులను అధికారులు గుర్తించారు. త్వరలో బాధితులకు నష్టపరిహారం అందజేయనున్నారు. రోడ్డుకు రెండు వైపులా 200 మీటర్ల వరకు వెడల్పు చేయాల్సి ఉంది. దీంతో ఆ మేరకు ఆస్తులను అధికారులు గుర్తించారు. కంటోన్మెంట్‌లో రక్షణశాఖ ఆస్తులను కూడా హెచ్ఎండీఏకు అప్పగించే ప్రక్రియ జరుగుతోంది.కాగా, నేషనల్ హైవే 44పై రూ.1,580 కోట్ల వ్యయంతో ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫామ్ రోడ్డు వరకు 5.40 కిలోమీటర్ల డబుల్డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్, జేబీఎస్ నుంచి శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డును కలుపుతూ 18.1 కిలోమీటర్ల మేర మరో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పడనుంది. మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ రూట్లలో వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పనున్నాయి. ప్రస్తుతం నగరం నుంచి బయటకు వచ్చి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే 3 నుంచి 4 గంటలకు పైగా సమయం పడుతోంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్

## వైయస్సార్సీపి పార్టీ లీగల్ సెల్ ఆఫీస్ ప్రారంభం

### ముఖ్యఅతిథిగా మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి

నరసరావుపేట, పల్నాడు జిల్లా నరసరావుపేట లో నూతనంగా ప్రారంభించిన వైఎస్ఆర్ సీపీ లీగల్ సెల్ పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు రోళ్ల మాధవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా మాచర్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దారా చెన్నయ్య పాల్గొన్నారు.

# కొండపర్తి గ్రామానికి మహర్దశ

**వరంగల్/ప్రజాబలం ప్రతినిధి: మార్చి 13,** కొండపర్తి.. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఆదివాసీ కుగ్రామం. బయటి ప్రపంచంతో పెద్దగా సంబంధాలు లేని చిన్నపాటి పల్లె. అంతగా అభివృద్ధి కూడా ఎరుగని ఆ ఊరు గతేడాది ఆగస్టు 31న కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. గ్రామంలోని ఇళ్లు ధ్వంసం కాగా.. అక్కడి జనాలు కూడా కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. అక్కడి ప్రజల దీనావస్థను తెలుసుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చలించిపోయారు. ఆ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు.అప్పటి నుంచి ఆ గ్రామానికి మహర్దశ పట్టుకుంది. గవర్నర్ దత్తత తీసుకోవడం, మంత్రి సీతక్క చొరవ కలిసి రావడంతో ఆ ఊరు అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. గ్రామాన్ని సంపూర్ణ అభివృద్ధి వైపు అడుగులు వేయించాలన్న గవర్నర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ అధికారులు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కార్యాచరణ ప్రారంభించారు. ఈ మేరకు నిరుడు గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టగా.. అందులో పూర్తయిన కొన్ని పనులను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం తన చేతుల మీదుగా ప్రారంభించారు.ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కొండపర్తి అనే కుగ్రామంలో కనీస సౌకర్యాలు లేక అక్కడి జనాలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామంలో మొత్తంగా 68 కుటుంబాలు ఉండగా.. 324 మంది జనాభా ఉన్నారు. కాగా జాతీయ రహదారికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉన్నప్పటికీ కొండపర్తి గ్రామానికి సరైన రవాణా మార్గం లేదు. దాదాపు ఐదేళ్ల కిందట గిరిజన సంక్షేమశాఖ రూ.కోటి అంచనా వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినప్పటికీ అటవీశాఖ అభ్యంతరం వ్యక్తం చేయడంతో పనులు ఆగిపోయారు.దీంతో గ్రామానికి రోడ్డు సౌకర్యం కరువైంది. అంతేగాకుండా గ్రామంలో మురుగుకాల్వలు కూడా లేక జనాలు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. దశాబ్దాల కిందట నిర్మించిన భవనంలోనే అక్కడ స్కూల్ నడిపిస్తుండగా.. అది కూడా శిథిలావస్థకు చేరింది. దీంతో ఇక్కడి ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వచ్చేది2024 ఆగస్టు 31న కురిసిన భారీ వర్షాలు, టోర్నడో కారణంగా కొండపర్తి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎకరాల మేర చెట్లన్నీ నేలకూలాయి. అదే సమయంలో కొండపర్తి గ్రామంలో 18 ఇళ్లు కూడా ధ్వంసమయ్యాయి. ఒకేచోట పెద్ద ఎత్తున చెట్లు నేలకూలడం, అది కాస్త రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో స్థానిక మంత్రి సీతక్క, జిల్లా అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ సమయంలోనే కొండపర్తి గ్రామాన్ని సందర్శించి, అక్కడి ఇబ్బందులను గుర్తించారు.కాగా కొండపర్తి దీనావస్థ తెలుసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు అదే విషయాన్ని ప్రకటించి, గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా ఆఫీసర్లకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో అధికారులు గ్రామాన్ని సందర్శించి, అక్కడున్న సమస్యలన్నింటినీ గుర్తించారు. ఆ తరువాత గవర్నర్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించారు.అభివృద్ధి బాట పట్టించడంలో భాగంగా మొదట గ్రామస్తులందరికీ పక్కా ఇళ్లు కట్టించే పనికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో రెండే పక్కా ఇళ్లు ఉండగా.. మిగతా వారందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. రూ.68 లక్షలు వెచ్చి రెడ్కో ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.గ్రామంలో అన్ని వీధులకు సిమెంట్ రోడ్లు, మురుగు కాల్వలు ఏర్పాటు చేస్తున్నారు. రూ.70 లక్షలతో రెండు కమ్యూనిటీ భవన నిర్మాణాలు ప్రారంభించారు. గ్రామంలోని పురుషులు, మహిళలను ఐదు టీమ్లుగా విభజించి, విస్తరాకుల తయారీ, కుట్లు, అల్లికలు, శానిటరీ వస్తువులు, మసాలల తయారీపై శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్థానిక మంత్రి సీతక్కతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.35 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ బిల్డింగ్ ను ప్రారంభించారు. అందులోనే మహిళలు, యువతకు వృత్తి, నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు.రూ.10 లక్షలు వెచ్చించి శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు రిపేర్లు చేసి ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించారు. రూ. 6.50 లక్షలతో ఏర్పాటు చేసిన కుమ్రం భీం, బిర్సాముండా విగ్రహాలను ఆవిష్కరించారు. 300 ఎకరాల భూమికి సాగు నీరు అందేలా ఇందిరా జలప్రభ పథకం కింద వేసిన బోర్లను గవర్నర్, మంత్రి సీతక్క కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు బ్యాక్ టూ పెవిలియన్

**హైదరాబాద్/ప్రజాబలం ప్రతినిధి: మార్చి 13,** తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికర ఇన్సిడెంట్స్ చోటు చేసుకుంటున్నాయి. అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ ఆఫీసులో ఉన్న గులాబీ బాస్ కేసీఆర్‌ను..పటాన్‌చెర్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిశారు. తన తమ్ముడి పెళ్లికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అయితే ఇన్విటేషన్ కార్డు ఇచ్చేందుకే కలిసినా గూడెం తిరిగి బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది.కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన గూడెం మహిపాల్‌రెడ్డికి పటాన్‌చెరులో పరిస్థితులు అంతగా అనుకూలించడం లేదట. లోకల్ కాంగ్రెస్ లీడర్లను గూడెం అసలు పట్టించుకోవడం లేదట. కాంగ్రెస్ పార్టీ విధానాలపై ఆయన అసంతృప్తిగా ఉన్నారన్న చర్చ జరుగుతోంది.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ ఫోటో పెట్టుకోలేదని లోకల్ కాంగ్రెస్ లీడర్లు ఆ మధ్య రచ్చ చేశారు. ఇంకా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోటోనే ఉందని హంగామా సృష్టించారు. గూడెం మాత్రం బరాబర్ కేసీఆర్ ఫోటో పెట్టుకుంటా అంటూ స్టేట్ మెంట్ ఇచ్చేశారు. అంతేకాదు వివాహాలు, విందు కార్యక్రమాలకు వెళ్ళినప్పుడు పిచ్చాపాటిగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు హాట్ టాపిక్ అవుతున్నాయి.ఏదో కాంగ్రెస్‌లో చేరాను కానీ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని అంటున్నారట గూడెం. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ తీసుకొనే కార్యక్రమాలకు ఆయన డుమ్మా కొడుతున్నారు. కాంగ్రెస్ ఓ పార్టీనా అంటూ గూడెం చేసిన కామెంట్స్ కూడా దుమారం లేపుతున్నాయి. ఇలా ఆయన మనసు బీఆర్ఎస్ వైపు లాగుతోందన్న చర్చ జరుగుతోంది. త్వరలోనే గూడెం మహిపాల్‌రెడ్డి తిరిగి కారు ఎక్కుతారని అంటున్నారు.ఆయనే కాదు మరొకరిద్దరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్నారట. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అయితే..ఏకంగా తాను కాంగ్రెస్‌లో చేరలేదంటూ పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. ఆ మధ్య అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కనిపించారు. దీంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరారన్న ప్రచారం జరిగింది. ఆయనకు లోకల్‌గా జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్యతో పొసగడం లేదట.మొన్నటి ఎన్నికల్లో కృష్ణమోహన్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు సరిత. బీఆర్ఎస్ నుంచి గెలిచిన కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడంతో ఇద్దరి మధ్య ఉప్పు నిప్పుగా ఉందట వ్యవహారం. సేమ్ టైమ్ సుప్రీంకోర్టులో ఉన్న అనర్హత కేసు కూడా భయపెడుతోందట. కాంగ్రెస్ పెద్దల తీరుపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. చేరే వరకు ఎన్నో హామీలిచ్చి..ఇప్పుడు కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారట. దాంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారన్న ప్రచారం జరుగుతోంది.మరో ఎమ్మెల్యే దానం నాగేందర్..ఆ పది మందిలో అందరి కంటే ముందే కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి కంటెస్ట్ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన రేవంత్ సర్కార్‌పై అసంతృప్తి రాగం వినిపిస్తున్నారు. హైడ్రా విషయంలో అయితే ఓపెన్‌గానే తన వైఖరేంటో చెప్తూ..కూల్చివేతలను అడ్డుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేస్తున్నారు.రాజకీయ వర్గాల్లో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేస్‌పై దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని చెప్పారు దానం. అల్లు అర్జున్ అరెస్ట్‌ను కూడా ఖండించారు. కేసీఆర్‌ను కూడా పొగడ్తలతో ముంచెత్తారు దానం. కొన్ని రోజులుగా సైలెంట్‌గా ఉన్న దానం తిరిగి బీఆర్ఎస్‌కు టచ్‌లోకి వెళ్లారన్న ప్రచారం జరుగుతోంది.సుప్రీంకోర్టు తీర్పు వస్తే ఫస్ట్ వేటు పడేది దానం మీదేనని అందరూ భావిస్తున్నారు. పైగా కాంగ్రెస్‌లోనే ఉంటే బైపోల్స్ వస్తే తనకు టికెట్ కూడా దక్కదని.. బీఆర్ఎస్‌లోకి వెళ్లడమే బెటర్ అనుకుంటున్నారట దానం. ఒకవేళ ఆయన వస్తానంటే బీఆర్ఎస్ చేర్చుకుంటుందా లేదా అన్నదే పెద్ద క్వశ్చన్‌గా మారింది.కాంగ్రెస్ పార్టీలోకి ఎంట్రీ అదుర్స్ అనిపించినా..కంటిన్యూ అవడం కష్టంగా ఉందట. ఓవైపు కాంగ్రెస్ పెద్దలు తమకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదన్న అసంతృప్తి, మరోవైపు అనర్హత గుబులు..ఇంకోవైపు నియోజకవర్గంలో లోకల్ కాంగ్రెస్ లీడర్లతో పొసగక..ఏం చేయాలో అర్థం కావడం లేదట జంపింగ్ ఎమ్మెల్యేలకు. ఈ నేపథ్యంలోనే ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు తిరిగి కారు ఎక్కేందుకు రెడీ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోందిమాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడాక కాంగ్రెస్ గూటికి చేరారు.

బీఆర్ఎస్ సర్కార్ హయాంలో తన నియోజకవర్గానికి మంజూరు అయిన ఓ బ్రిడ్జికి కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లు క్యాన్సిల్ చేయడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. ఆయన కూడా తిరిగి తెలంగాణ భవన్ వైపు చూస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇందులో భాగంగానే గులాబీ బాస్ కాంగ్రెస్ పార్టీకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయమన్న ప్రచారం జరుగుతోంది. ఏం జరగబోతోందో చూడాలి మరి.

# అక్రమ దందాతో అధికారులకు బెదిరింపులు

**కరీంనగర్/ప్రజాబలం ప్రతినిధి: మార్చి 13** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మెట్ పల్లి మండలాల్లో గత కొంత కాలంగా అక్రమ ఇసుక రవాణాతో పాటు భూమి సెటిల్మెంట్ దందాలు చేస్తూ ఎదిరించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించిన ముగ్గురిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రెండు సెల్ ఫోన్లు, 80 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.మీడియా సమక్షంలో వారిని చూపించి మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మెట్ పల్లి మండలం రాజేశ్వరరావు పేట కు చెందిన రెంజర్ల అజయ్, మెట్ పల్లి కి చెందిన బత్తుల భరత్, జెట్టి లక్ష్మణ్ ముగ్గురు ముఠాగా ఏర్పడి అక్రమ దందాకు తెరలేపారు.నిందితులు మెట్‌పల్లిలో అక్రమంగా ఇసుక రవాణా చేయడమే కాకుండా సెటిల్మెంట్ దందాలు చేస్తూ అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసి జల్సాలు చేశారు. చెప్పినట్టు ఎవరైన వినకపోతే వారిపై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించి అందిన కాడికి దండుకునేవారని పోలీసులు తెలిపారు.గత నెల ఫిబ్రవరి 12న రేంజర్ల అజయ్.. రాజేశ్వరరావు పేటలో అక్రమంగా మొరం రవాణా చేస్తుండగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ కుమార్ అడ్డుకున్నారు. అజయ్ ఈ విషయాన్ని రమేష్ కు ఫోన్ ద్వారా చెప్పగా రమేష్ అక్కడికి చేరుకొని అరుణోదయ కుమార్ ను దూషించాడు.అక్రమ రవాణాను అడ్డుకున్న అరుణోదయ్ కుమార్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించడంతో అతను అక్కడి నుండి పారిపోయాడు. ఆ తర్వాత అరుణోదయ కుమార్ కు బత్తుల భరత్ ఫోన్ చేసి, కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించాడు.కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో భయపడ్డ అరుణోదయకుమార్ ఫోన్ ఫే ద్వారా రెండుసార్లు మొత్తం 1,10,000 రూపాయలు పంపించాడు. 40,000 నగదు ఇచ్చాడు. అయినప్పటికీ, ఇంకా 1,50,000 ఇవ్వాలని అధికారిపై ఒత్తిడి తీసుకురావడంతో, ఉదయ్ కుమార్ ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇబ్రహీంపట్నం శివారులోని గండి హనుమాన్ వద్ద ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో విలేకరిగా చలామణి అవుతూ అమాయకుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వ అధికారులపై నిరాధరమైన ఆరోపణలు చేస్తున్న గట్టేపల్లి రాజశేఖర్ అనే వ్యక్తిని మెట్ పల్లి పోలీసులు చేశారు. కళానగర్ కు చెందిన గట్టేపల్లి రాజశేఖర్ గత కొంత కాలంగా ఆర్ ఆర్ న్యూస్ పేరిట విలేకరి ముసుగులో అమాయక ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి ప్రకటించారు.ప్రస్తుతం అరెస్ట్ అయిన ముగ్గురితో ఈ విలేకరి అక్రమ దందాలకు పాల్పడమే కాకుండా బ్లాక్ మెయిల్ కు పాల్పడంతో చీటింగ్ కేసు నమోదు చేసి అధికారులను బెదిరించడం పై చట్ట పరంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఎవరైనా అక్రమ దందాలకు పాల్పడినా, బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరించినా పోలీసులను ఆశ్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాములమ్మ ఎంట్రీతో ఇబ్బంది తప్పదా...



**మెదక్/ప్రజాబలం ప్రతినిధి: మార్చి 13,** తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీల ఎంపిక కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా పరిస్థితి మారిందట. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎంపికలో అధిష్టానం ఒకటి తలిస్తే..జరుగుతున్నది మాత్రం మరొకటి అన్నట్లుగా ఉందట. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాస్త బలహీనంగా కాంగ్రెస్ పార్టీని స్ట్రెంథెన్ చేసేందుకు విజయశాంతికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందట కాంగ్రెస్ పార్టీ.గత అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ జిల్లాలో బీఆర్ఎస్‌కు ఏడు స్థానాలు వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పర్ఫామెన్స్ చాలా వీక్‌గా అనిపించిందట. దీంతో అక్కడ పార్టీని బలోపేతం చేయడం కోసమే..గతంలో మెదక్ ఎంపీగా పనిచేసిన విజయశాంతిని శాసనమండలికి సెలెక్ట్ చేశారట కాంగ్రెస్ పెద్దలు.ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం విజయశాంతిని ఎమ్మెల్సీగా సెలెక్ట్ చేస్తే..అక్కడ పార్టీ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మెదక్ జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గంలో గ్రూపు తగాదాలు పీక్ లెవల్‌కు చేరాయి. ఇక ఇప్పుడు విజయశాంతి ఎంట్రీతో కొత్త గ్రూపు ఫామ్ అయ్యిందనే చర్చ జరుగుతోంది.విజయశాంతి పేరు ప్రకటన వెలువడగానే మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా చూసి షాక్ కు గురయ్యానని కామెంట్స్ చేశారు. అయితే విజయశాంతి అంటే ఉమ్మడి మెదక్ జిల్లాలోని సీనియర్లకు ఏమాత్రం గిట్టదట. మంత్రి దామోదర రాజనర్సింహాకు విజయశాంతికి మధ్య ఏమాత్రం పొసగదట. ఇక జగ్గారెడ్డి, విజయశాంతి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుందనే టాక్ ఉంది.ఎమ్మెల్సీగా విజయశాంతి ఎంపికే చర్చకు దారితీస్తుంటే..మరో ప్రచారం ఆసక్తి రేపుతోంది. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో విజయశాంతికి ఛాన్స్ ఉంటుందనే టాక్ నడుస్తోంది. ఇదే గనుక జరిగితే పరిస్థితి మరింత క్లిష్టంగా మారేలా ఉందట. ఉమ్మడి మెదక్ జిల్లాలో సీనియర్ నేత దామోదర రాజనర్సింహకు.. విజయశాంతికి మధ్య గ్యాప్ ఉందట.ఇక విజయశాంతికి మంత్రిగా అవకాశం ఇస్తే.. దామోదర రాజనర్సింహ హవా తగ్గే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. విజయశాంతి కేంద్రంగా కొత్త గ్రూప్ ఏర్పడి మరింత రచ్చ జరిగే అవకాశం లేకపోలేదనే చర్చ జరుగుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లా విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఒకటి తలిచి రాములమ్మకు అవకాశం ఇస్తే.. భవిష్యత్‌లో జరిగేది మాత్రం అందుకు భిన్నంగా ఉండబోతుందట.మాజీ సీఎం కేసీఆర్ సొంత జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ చేస్తున్న ప్రయోగం.. బూమరాంగ్ అవుతోందన్న టాక్ వినిపిస్తోంది. రాములమ్మ రాకతో మెదక్ జిల్లా కాంగ్రెస్‌లో ఎలాంటి మార్పులు రాబోతున్నాయో చూడాలి మరి.

# ఇంటర్ పరీక్షల్లో తప్పులు

**హైదరాబాద్/ప్రజాబలం ప్రతినిధి: మార్చి 13,** తెలంగాణలో మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. ప్రశాంతంగానే పరీక్షలు జరుగుతున్నాయి. ఒక నిమిషం నిబంధన ఎత్తివేయంతో విద్యార్థుల్లో టెన్షన్ పోయింది. అయితే ఈ సారి పరీక్షల్లో వరుసగా తప్పులు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రశ్నపత్రాల్లో అనేక తప్పులు గుర్తించబడ్డాయి, దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలు గతంలోనూ (ఉదా., 2019లో) చూసినట్లే మళ్లీ తలెత్తాయి, ఇంటర్ బోర్డు నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

ప్రశ్నపత్రాల్లో అక్షర దోషాలు: మార్చి 11 జరిగిన ఫస్ట్ ఇయర్ బొటనీ, మ్యాథ్స్ పేపర్లలో చిన్నచిన్న తప్పులు గుర్తించారు. ఇంటర్ బోర్డు ఈ తప్పులను సవరించి విద్యార్థులకు తెలపాలని ఆదేశించింది.

ముద్రణ లోపాలు: ఇంగ్లిష్ ప్రశ్నపత్రంలో 4, 5 పేజీల్లో మసకగా ముద్రణ జరిగిందని, దీనివల్ల ప్రశ్నలు స్పష్టంగా కనిపించలేదని తెలిపింది. దీనికి బోర్డు మార్కులు కేటాయిస్తామని ప్రకటించింది.

ఆరు తప్పులతో తిప్పలు: మార్చి 12న ప్రశ్నపత్రాల్లో ఆరు తప్పులు గుర్తించారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత సవరణలు చేయాలని బోర్డు సూచించడంతో విద్యార్థులు ఒత్తిడికి గురయ్యారు.

గతంలోనూ సమస్యలు:

2019లో పరీక్షలకు హాజరైనా ఆబ్సెంట్‌గా చూపడం, 900కు పైగా మార్కులు వచ్చినా ఫెయిల్ చేయడం వంటి తప్పిదాలు జరిగాయి, ఇవి ఇప్పటికీ పూర్తిగా సరిదిద్దబడలేదని సూచనలు ఉన్నాయి.

హాల్ టికెట్ జారీలో లోపం: జనవరి 30, 2025న ఫీజు చెల్లించినా హాల్ టికెట్లు జారీ చేయకపోవడం, సాంకేతిక సమస్యల కారణంగా జనరేట్ కాకపోవడంతో విద్యార్థులను అనుమతించాలని బోర్డు ఆదేశించింది.

ఈ తప్పుల వల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. ముఖ్యంగా పరీక్ష సమయంలో సవరణలు చేయాలని చెప్పడం వారిపై ఒత్తిడిని పెంచుతోంది. ఇంటర్ బోర్డు తప్పులను గుర్తించి, సంబంధిత ప్రశ్నలకు మార్కులు కేటాయించడం లేదా సవరణలు జారీ చేయడం వంటి తాత్కాలిక చర్యలు తీసుకుంటోంది. అయితే, ఈ సమస్యలు పునరావృతం కాకుండా నిరోధించడానికి ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, మరియు హాల్ టికెట్ జారీలో కఠిన నాణ్యతా నియంత్రణ అవసరమని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

## కాశి నాయన జ్యోతి క్షేత్రాన్ని పరిశీలించిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి వైకాపా నాయకులు

బద్వేలు నియోజకవర్గం కాశినాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో కూల్చివేసిన భవనాలను ఎంపీ అవినాష్ రెడ్డి , ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే సుధ , మాజీ ఎమ్మెల్యే మైదుకూరు రఘురాం రెడ్డి పరిశీలించారు. ఫారెస్ట్ అధికారులు కూల్చివేయడం బాధాకరమన్నారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, ఫారెస్ట్, పోలీస్ అధికారులు కూల్చివేస్తుంటే ప్రభుత్వానికి తెలియదు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేవలం బస్సులు పున: ప్రారంభించడం కాదు, ఫారెస్ట్ నుంచి పర్మిషన్ తీసుకువచ్చిన తర్వాత ఇవన్నీ చేయాలన్నారు. కార్యక్రమం లో బద్వేలు నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్మూర్ లో ఎండిపోతున్న పంటలు

**నిజామాబాద్/ప్రజాబలం ప్రతినిధి: మార్చి 13,** యాసంగి ప్రారంభం నుండి రైతులను కష్టాలు వెంటా డుతున్నాయి. పంటల సాగుకు ప్రకృతి సహకరించకపోవడం తో పాటు, ప్రభుత్వం నుండి వచ్చే పంట సాయం కూడా అందక పోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. అప్పులు తెచ్చి పంటలు సాగు చేస్తే, సాగునీరందక పూర్తిగా పంటలు ఎండిపో వడంతో మేతగా మారాయి. మెట్ట ప్రాంత మైన కోనరావుపేట మండలంలో ప్రధాన పంట సాగు వారి కావడంతో, ఎక్కువగా సాగు చేసేందుకు ఆసక్తి చూపారు.ముఖ్య జలవనురులైన మల్కపేట ప్రాజెక్టుతో పాటు నిమ్మ పెల్లి మూల వాగు ప్రాజెక్టు లపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. రిజర్వాయర్ నిర్మాణం పూర్తయినప్పటికీ ఆశించిన స్థాయిలో నీటి నిలువలు లేకపోవ డంతో పూర్తిగా భూగర్భ జలాలు అడుగంటి పోయి, బోరు బావులు, బోరు మంటు న్నాయి. వాటిపై ఆధారపడి సాగు చేయగా, వాటికి సరిపడా నీరు అందకపోవడంతో మొలకెత్తి దశలోనే ఎండిపోయే పరిస్థితి దాపురించింది.వరి పంట పొలాలను పశువులకు,మేకలకు మేతగా రైతులు వదిలిపెట్టారు. గంపెడాశతో వరి పంటలు సాగు చేస్తే, సాగునీరు లేక ఎండిపోవడంతో, పెట్టుబడులు మీద పడే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిడ్ మానేరు లో ఆశించినంతగా నీటి నిల్వలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంతో పూర్తిస్థాయిలో మలకపేట రిజర్వాయర్ను నింపడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రాజెక్టులో నీటి నిలువలు ఉంటే బోరు బావులలో పెరిగి, వరి పంట పొలాలకు సాగినీరు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు లేక నిజామాబాద్ మల్కపేట, కనగర్తి, వెంకట్రావుపేట గ్రామాల్లో వరి పంట పొలాలు పూర్తిస్థాయిగా ఎండిపోయాయి. నిజామాబాదులో వరి పంటను కాపాడుకునేందుకు రైతులు వాటర్ ట్యాంకులతో నీటిని అందిస్తున్నారు.

రెండు ఎకరాలు ఎండిపోయింది.

యాసంగి పంటపై ఎంతో ఆశతో వరి పంట సాగు చేస్తే సాగునీరు లేక పూర్తిగా ఎండిపోయింది. పంటపై పెట్టిన పెట్టుబడులు మీద పడతాయని భయంతో వాటర్ ట్యాంకులతో నీటిని పట్టిస్తున్నామని, అయినప్పటికీ ఎండ తీవ్రతలు ఎక్కువ ఉండడంతో పంటకు నీరు అందడం లేదు. ఎండిపోయిన పంటలను గుర్తించి ప్రభుత్వం పరిహారం అందించి రైతులను ఆదుకోవాలి.

కొండం మోహన్ రెడ్డి, రైతు నిజామాబాద్

## రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్






**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ సూచించారు.

జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం సాయంత్రం హైదరాబాద్ ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారుసమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ లు రత్న కళ్యాణి,కోమల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పై బదిలీ వెళుతున్న అధికారికి సన్మానం




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 13** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, మందమర్రి ఏరియాలోని ఆర్కే ఓసిపి కాలరీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సుదీర్ జక్కులవార్ మందమర్రి ఏరియా నుండి జీడీకే బి1 ఏరియాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి.దేవేందర్, ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ, ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవులు రావడం ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యమని అన్నారు. ఈ సందర్భంగా సుదీర్ జక్కులవార్ మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జనరల్ మేనేజర్ కార్యాలయం మరియు అన్ని గనుల, అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు, అధికారులు, పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులతో జి.ఎం సమీక్షా సమావేశం




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 13** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అధ్యక్షతన జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎన్విరాన్మెంటల్ డిపార్ట్మెంట్ యొక్క సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఎం.డి ఖాదిర్, పర్యావరణ అధికారి వెంకట్ రెడ్డి, మరియు సంబంధిత సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## లోటస్ పాండ్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### మెరుగైన విద్యను అందించడమే లోటస్ పాండ్ పాఠశాల లక్ష్యం

### కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి13:** జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో యుకేజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుటకు లీడ్ ప్రొపెల్ ఎడ్యుకేషన్ సంస్థతో కలిసి విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు.. దీనిలో భాగంగా స్మార్ట్ క్లాస్, టీచర్ ట్యాబ్ తోపాటు పియర్సన్ పుస్తకాలు పుస్తకాలు ప్రవేశ పెడుతున్నామని, విద్యార్థులకు తరగతి గదిలో టీచర్ విద్యాబోధన తో పాటు ఆన్ లైన్ స్క్రీన్ ద్వారా సులభంగా విద్యార్థులకు అర్థం కావడానికి వీడియో ద్వారా చూపించడం జరుగుతుందని అన్నారు.. ఇప్పటికి వరకు పాఠశాల నిర్వహణకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.. భవిష్యత్ లో పాఠశాల నిర్వహణకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.. ఆనంతరం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ల ప్రధానోత్సవంలో ఉత్సాహంగా పాల్గొని చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు.. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అలరించాయి.. హార్ట్ ఫుల్ నెస్ యోగ సంస్థ వారిచే పాఠశాలలో 16వారాలు విద్యార్థులకు యోగ శిక్షణ ఇచ్చి సెర్టిఫికెట్ ని విద్యార్థులకు అందించారు. విద్యార్థులకు గిజుబాయ్ బుక్స్ సంస్థ వారిచే ప్లే వే పద్దతిలో విద్యను అందించి టీచర్లకు, విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు.. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..




## యువకులను క్రీడల వైపు ప్రోత్సహించాలి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చ్ 13** :మందమర్రి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 60వ క్రీడా వార్షికోత్సవంను గురువారం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాక్టింగ్ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్, ( ప్రెసిడెంట్ ఆఫ్ మందమర్రి ఏరియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎం.డి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని, సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని వారన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు. అనంతరం మందమర్రి ఏరియా, కోల్ ఇండియా స్థాయిలో మెడల్స్ సాధించిన కళాకారులకు,క్రీడాకారులకు, సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అదేవిధంగా డిపార్ట్మెంటల్ స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర సత్యనారాయణ బ్రాంచ్ సెక్రటరీ ఎ.ఐ.టి.యు.సి మందమర్రి ఏరియా, రమేష్ సీ.ఎం.ఓ ఏ.ఐ ప్రెసిడెంట్ మందమర్రి ఏరియా, మైత్రేయ బందు డి.వై.పి.ఎం (చీఫ్ కోఆర్డినేటర్ మందమర్రి ఏరియా ), ఎం.కార్తీక్ (సీనియర్ పి.ఓ కేకే -5)క్రీడల గౌరవ కార్యదర్శి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, శాఖ శ్రీను జనరల్ కెప్టెన్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



## భూకబ్జాలపై తాసిల్దార్ కు వినతిపత్రం

### నవ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 13** జమ్మికుంట పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కి వినతిపత్రం అందజేసిన నవ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్. ఈ సందర్భంగా అమ్మ వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ

జమ్మికుంట పట్టణ కేంద్రంలోని 647 సర్వే నెంబర్లో గల రెండు ఎకరాల స్థలాన్ని సుమారు 50 సంవత్సరాల క్రితం కృష్ణంరాజు సర్పంచ్ గా ఉన్నప్పుడు సర్పంచ్ తన పాలకవర్గం అప్పటి శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ వ్యవస్థాపకులు అయినటువంటి కాంతారావు కి లీజ్ మీద స్థలం ఇవ్వడం జరిగింది.శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూలు వ్యవస్థాపక అధ్యక్షులు కాంతారావు మరణించగా ఆ స్కూల్ మూసి వేయడం జరిగింది.అప్పటికి నిరుపయోగంగా మారినటువంటి ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించకుండా గత ప్రభుత్వంలోని కొంతమంది అధికారులు,అధికార యంత్రాంగం ఆ స్థలాన్ని కబ్జా చేసి ఆ భూమిని ప్లాట్లు చేసి అమాయకులైనటువంటి ప్రజలకు అమ్మడం జరిగిందని అన్నారు. వాళ్లు నిర్మాణం చేపట్టే క్రమంలో విద్యార్థి సంఘాలుగా మున్సిపాలిటీకి కంప్లైంట్ చేసినప్పుడు ఇంటి నిర్మాణం పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకోవడం జరిగింది. ఆ స్థలాన్ని తిరిగి మళ్ళీ విక్రయాలు చేసి అమ్ముతున్నారు. 647 సర్వే నెంబర్లు గల భూమిని గత 20 సంవత్సరాల క్రితం ఎంత భూమి ఉండే ప్రస్తుతం ఎంత భూమి ఉన్నది,అలాగే 647 సర్వే నెంబర్లో కొంతమంది అక్రమ కబ్జాదారులు ధరణి పోర్టల్ లో వారి పేరు చూపెడుతుంది కానీ వారి తండ్రి పేరు గాని,జెండర్ పేరు గాని, ఈ కేవైసీ అప్డేట్ లేదని చూపెట్టడం గమనార్హం.దీని గురించి జమ్మికుంట తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసి ఎంక్వయిరీ చేసి అక్రమ భూకబ్జా చేసిన కబ్జాదారుల పైన శాఖ పరమైనటువంటి కఠిన చర్యలు తీసుకుంటామని మండల రెవెన్యూ అధికారి తెలపడం జరిగిందని అన్నారు.

## స్థానిక ప్రజలకు ఆటంకం లేకుండా జుమెరాత్ బజార్ లో గురువారం అంగడి నిర్వహించుకోవాలి

### – జి హెచ్ ఎం సి అధికారులకు గోషామహల్ సమగ్రాభివృద్ధి కమిటి వినతి

**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి** గోషామహల్నియోజకవర్గం లోని జుమ్మే రాత్ బజార్ లో ప్రతి గురువారం నిర్వహిస్తున్న అంగడి ( సంత) లో వ్యాపారాలు చేసే వారు స్థానికప్రజల రాకపోకలకు కలిగిస్తున్న ఆటంకాలను నివారించేలా జి హెచ్ ఎం సి అధికారులు చర్యలు తీసుకోవాలని గోషామహల్ సమగ్రాభి వృద్ధి కమిటి కన్వీనర్ పి.నాగేశ్వర్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు కమిటి ఆధ్వర్యం లో స్థానికంగా ఆయా బస్తీలప్రజలను,విద్యా సంస్థల అభిప్రాయాలను సేకరించింది.బస్తీల ప్రజలు,విద్యా సంస్థలకు వెల్లె విద్యార్థులు పేరెంట్స్,అధ్యాపకులకు రోడ్డుకిరువైపుల క్రమబద్ధీకరణ లేకుండా చేస్తున్న అంగడి రోజు వ్యాపారుల తీరువల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం జరుగుతున్నదని కమిటి పరిశీలనలో తేలింది. అందువల్ల జి హెచ్ ఎం సి సెంట్రల్ జోన్ కమీషనర్ జే. అనురాగ్ జోక్యం చేసుకొని పరిష్కరించాలని గోషామహల్ నియోజకవర్గ సమాగ్రాభి వృద్ధి కమిటి ప్రతినిధులు నేడు వినతి పత్రం అందజేశారు

.అధికారులను కలిసిన వారిలో కన్వీనర్ పి.నాగేశ్వర్, సభ్యులు కే.జంగయ్య,బీ.సత్యనారాయణ తదితరులున్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సరిహద్దు బోర్డులు ఏర్పాటు




**కూకట్పల్లి (ప్రజబలం) మార్చ్ 13:** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ప్రజల సౌకర్యార్థం, స్థానికులకు పోలీస్ స్టేషన్ సరిహద్దుల గురించి అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో బాలానగర్ సిఐ నరసింహ రాజు పోలీసు స్టేషన్ అధికార పరిధిలను సూచించే బోర్డులను ఏర్పాటు చేశారు.

బాలానగర్ ఏసీపీ హనుమంతరావు చేతుల మీదుగా ఐడిపిఎల్ కూడలిలో ఈ బోర్డులను ప్రజల అవసరార్థం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాంనారాయణ, సరళ, ఏఎస్ఐ ప్రభాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతరావు మాట్లాడుతూ,ఈ బోర్డుల ఏర్పాటుతో ప్రజలకు తమ ప్రాంతం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో తెలుస్తుంది. దీనివల్ల వారు తమ సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్లో త్వరగా పరిష్కరించుకోవచ్చు" అని అన్నారు.

అనంతరం సిఐ నరసింహరాజు మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ స్టేషన్ పరిధి గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. దీనివల్ల నేరాలు తగ్గుతాయి ప్రజలకు పోలీసులకు మధ్య సంబంధాలు మెరుగుపడతాయి" అని పేర్కొన్నారు. ఈ బోర్డులపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలు, వీధులు మరియు కూడళ్ల వివరాలతోపాటు పోలీస్ స్టేషన్, అధికారుల ఫోన్ నెంబర్లు సమకూర్చమన్నారు. ఈ బోర్డులు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వ్యాపారులు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

# ప్రమాదంలో గాయపడ్డ కరాటే మాస్టర్ కి ఆర్థిక సాయం



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 13 :మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ భూమయ్య నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురికాగా నడుము భాగంలో బలమైన గాయాలు తగిలాయి. వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారని ఆపరేషన్ ఖర్చు 2 లక్షలు అవుతాయన్న విషయం తెలుసుకున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు 25000 రూపాయలు వసూలు చేసి మందమర్రి లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి కనపర్తి రమేష్ చేతుల మీదుగా ఈ మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నాగలక్ష్మి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, సీనియర్ మాస్టర్ లు హరికృష్ణ, సరేష్, ప్రసాద్, రమేష్ రాజా, రవి, రాజేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

## మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 13: నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికారిక లేఔట్ల ప్లాట్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించిన కలెక్టర్ గౌతమ్.

ఈ రోజు 13-03-2025 న నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వార్డు ఆఫీసర్లతో ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియపై ఆరాతీసి , ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ఏ విదంగా చేస్తున్నారు, మొబైల్ ఆప్ ద్వారా అప్లికేషన్ నంబరు , పేరు , మొబైల్ నెంబర్ మొదలగు వివరాల ద్వారా ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ కాపీలను వీలైనంత తొందరగా అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, దాని వలన ప్రజల్లో నమ్మకం కలిగి మిగితా వారు కూడా రుసుము చెల్లించడానికి ముందుకొచ్చే అవాకారం ఉందని తెలిపారు.

అప్లికేషన్లను క్రమబద్ధమైన మాపింగ్ చేసి ప్రతి ఒక్క వార్డు ఆఫీసర్లు నిర్ణీత వ్యవధిలో నిర్దేశించిన ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు.

ఈ నెల 31లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించినట్లయితే ప్రభుత్వం 25 శాతం రాయితీ అందిస్తుందని దరఖాస్తుదారులకు వార్డు ఆఫీసర్లు తెలపాలని ఆ దిశగా జిల్లాలోని మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టరు ఆదేశించారు. ఈ క్రమంలో ప్రతిరోజు క్రమబద్ధికరణ దరఖాస్తుల పై పురోగతిని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు కారణాలు తెలపాలని సూచించారు. ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ లో వచ్చే ఫిర్యాదులను కూడా పరిగణలోకి తీసుకొని సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

సాంకేతిక సమస్యలద్వారా వచ్చే ఇబ్బందులను అధిగమిస్తూ ఈ ప్రక్రియను కొనసాగించాలని ఆదేశించారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూలు చేసే ప్రక్రియ వేగవంతం చేసి నిర్ధేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని కోరారు.

వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కార్పొరేషన్ పరిధిలో యూనిఫామ్ టాక్స్ పద్ధతిని అమలు పర్చడానికి కృషి చేయాలనీ అందుకు కాను తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా కంచె నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ షబ్బీర్ అలీ , బాచుపల్లి ఎం ఆర్ ఓ ఫూల్ సింగ్ , మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.

**సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి.**

**లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి.**

**జిల్లా ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన:జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్.**




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/జిల్లా ప్రజలు హెూలీ పండగను సంప్రదాయ పద్ధతుల్లో ప్రకృతిలో లభించే,చర్మానికి, పర్యావరణానికి హాని కలిగించని న్యాచురల్ కలర్స్ ను వినియోగించి, ప్రశాంత వాతావరణంలో,ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం, బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్ల చల్లకూడం వంటివి చేయకూడదు అన్నారు బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు,ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలను తరుచూ గమనిస్తూ వారికి సరైన మార్గాలను నిర్దేశించాలన్నారు. యువత వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటివి మానుకోవాలని సూచించారు. హెూలీ పండగ సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు,ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయాలని సూచించారు. ఈ హెూలీ మీ జీవితాలలో రంగులు నింపాలని కోరుకుంటూ సిబ్బందికి, సంగారెడ్డి జిల్లా ప్రజలకు హెూలీ పండగ శుభాకాంశాలు తెలియజేశారు.

## చలో పిఠాపురం కు బయలుదేరిన జనసైనికులు

కౌతాళం జనసేన పార్టీ 12వ ఆవిర్భవ సభ శుభ సందర్భముగా మంత్రాలయం నియోజకవర్గ కౌతాళం మండలం నుంచి ఈరోజు జన సైనికులు కార్యకర్తలు భారీ ఎత్తున బయలుదేరడం జరిగింది. ముందుగా ఏరిగేరి పులిగొట్టయ్య ఆంజనేయ స్వామి ఆలయం లో విజయవంతం గా ప్రత్యేక పూజలు నిర్వహించరు.ఈ యొక్క కార్యక్రమంలో జనసేన మండల నాయకులు రామాంజనేయులు ఆకాష్ మహమ్మద్ మహాదేవ గణేష్ అబ్దుల్ ఖాదర్ ఏసోబు రాంప్రసాద్ చంద్ర, రాఘవేంద్ర,పాల్గొన్నారు.

## ఐదు లక్షల రూపాయల విరాళం ప్రకటించిన బేరి విక్రమ్,డాక్టర్ దిడ్డి హరిప్రకాష్

## మొదటి విడతగా రెండు లక్షల రూపాయల చెక్కు అందజేత



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13 : కోకాపేటలో నిర్మిస్తున్న పెరిక కుల ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం బేరి విక్రమ్ డాక్టర్ హరిప్రకాష్ సంయుక్తంగా ఐదు లక్షల రూపాయల విరాళం గురువారం రోజున ప్రకటించారు.మొదటి విడతగా రెండు లక్షల రూపాయల చెక్కును విక్రమ్ - అనూష దంపతులు గురువారం ఆత్మగౌరవ భవన కమిటీ చైర్మన్ గటిక విజయ్ కుమార్ కు అందించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటీ వైస్ చైర్మన్ చుంచు ఉషన్న, పెరిక విద్యార్థి వసతిగృహం అధ్యక్షుడు డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి అచ్చా రఘుకుమార్, పెరిక కుల పరపతి సంఘం అధ్యక్షులు అందే శ్రీనివాస్ పాల్గొన్నారు.బేరి ఓవర్సీస్ పేరిట విక్రమ్ తార్నాక లో ఫారిన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ నడుపుతున్నారు. ఆర్థోపెడిక్ సర్జన్ అయిన డాక్టర్ దిడ్డి హరి ప్రకాష్ కిమ్స్ లో సేవలు అందిస్తున్నారు.ఈ సందర్బంగా విక్రమ్,హరిప్రకాష్ లకు పెరిక సంఘం నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## దాతృత్వం చాటిన తాజా మాజీ సర్పంచ్ దంపతులు.

పజల దాహార్తి కోసం చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ఏర్పాటు.

చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు ల పెళ్లిరోజు సందర్భంగా బహుకారణ.

పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు.




దుబ్బాక నియోజకవర్గం చెగుంట, మార్చి, 13 ప్రజాబలం ప్రతినిధి :-దాతృత్వం చాటి ప్రజల దాహార్తి కోసం మెదక్ జిల్లా చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు లు గురువారం బహుకరించారు. ఆ ఆది దంపతులకు ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు ధన్యవాదములతో పాటు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాన ధర్మాలు దాతృత్వాన్ని పెంపొందించి, సమాజానికి మేలు చేస్తాయన్నారు. ప్రతి నిత్యం ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వస్తున్న వారికే గాకుండా దాహార్తి

అవసరంలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా సహాయం చేసిన స్వర్ణలత భాగ్య రాజ్ ల పెళ్లిరోజు తీపి గుర్తుగా ఏర్పాటు చేశారు. దాతృత్వ ద్వారా సమాజానికి సహాయపడటం ద్వారా దాన ధర్మాలు చేయవచ్చు అనే దానికి చక్కటి తార్కాణం అని అన్నారు. అందరూ చేస్తారు కానీ స్వర్ణలత భాగ్య రాజ్ లు కలకాలం గుర్తుండేలా చలి కాలం లో వేడి నీరు, ఎండా కాలంలో చల్ల నీరు వచ్చే డిస్పెన్సర్ యంత్రాన్ని బహుకరించిన అందరి మనసులు హృదయాలు దోచుకున్నారు. దాన ధర్మాలు చేయడం ద్వారా పుణ్యాలు లభిస్తాయనే సత్ సంకల్పంతో ఈ మంచి సేవలు అందించే గొప్ప మనసున్న మంచి మనసులు అని వారి సేవలను కొనియాడారు. దానం చేసే వ్యక్తి దానం స్వీకరించే వ్యక్తి అని ఆలోచించకుండా సమాజానికి మేలు చేస్తుంది అనే విశ్వాసం తో నమ్మకంతో చేసిన గొప్ప పని అన్నారు.దానం చేయడం ద్వారా సకల శుభాలు చేకూరతాయి, మనశ్శాంతి లభిస్తుందనే సదుద్దేశ్యంతో సేవా చేసి తరించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెగుంట తహసీల్దార్ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్.రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భారత్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్యశ్రీ. సర్వేర్ రవీందర్.శ్రావణ్.రాజేష్. ప్రవీణ్.గాంధీరాజ్.రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జోగిపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ




అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 13, ( ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా : సంగారెడ్డి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన, అనంతరం నిన్న సాయంత్రం పారితోష్ పంకజ్, ఐపీఎస్, అందోల్ జోగిపేట, పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు, ఆవరణ సిబ్బంది, బ్యారెక్ పరిశుభ్రతను పరిశీలిస్తూ మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలం అని అందుకే ప్రతి ఒక్కరు పారిశుభ్రతను పాటించాలని అన్నారు, స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న, కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని సూచించారు,( యు,ఐ) కేసులు పరిమిత లిమిట్ లో ఉండేలా చూడాలని అన్నారు , తరచూ వాహనాల తనిఖీ( నాకబంది) వంటి స్పెషల్ డ్రైవ్ చేపట్టి అనుమానితా వ్యక్తుల వాహనాలను,అదుపులోనికి తీసుకోవాలని సూచించారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ,కేడి, సస్పెక్ట్ లను తరచూ చెక్ చేస్తూ ఆన్లైన్ రికార్డులో ఉన్న వాటిని అప్డేట్ చేయాలని అన్నారు,సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల గురించి, జిల్లా ప్రజలలో



అవగాహన కార్యక్రమాలు, నిర్వహించాలని, (ఎస్ హెచ్ ఓ కు ) పలు సూచనలు చేశారు, అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధతతో ఉండాలని కేటాయించిన విధులను పూర్తి బాధ్యతతో నిర్వహించాలని అన్నారు, స్టేషన్కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని వారి సమస్యను ఓపిగ విని సత్వర న్యాయం జరిగేలా చూడాలని, అలాగే పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకమని రోజు వ్యాయామం చేస్తూ ఫిట్నెస్ కాపాడుకోవాలని అన్నారు, డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా నా దృష్టికి తీసుకురావాలని సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

## డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్ వెల్లడి

పిడుగురాళ్ల, ఈనెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత సౌకర్యం కల్పిస్తున్నట్లు పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్ గురువారం తెలిపారు. విద్యార్థులు ఎటువంటి బస్సు పాసు లేకుండానే కేవలం వారి టెన్త్ క్లాస్ హాల్ టికెట్ చూపించి ఈ ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చు అన్నారు. పరీక్షల సందర్భంగా పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో నుండి వివిధ ప్రాంతాలకు అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.


# సీతానగర్ లో సీసీ రోడ్ల పనులు ప్రారంభం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 13,(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలం లోని,సీతానగర్ గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆదేశానుసారం ( ఎన్ఆర్ఈజీఎస్ )కింద, సిసి రోడ్ల నిమిత్తం మంజూరైన, నిధులతో గురువారం నాడు పనులు ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో సీతానగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగయ్య, అల్లాదుర్గ్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, మండల ఉపాధ్యక్షుడు బేతాయ, నాయకులు సాయిలు,కిష్టయ్య,నర్సింలు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పరీక్షల దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణ.





Bharatha Rashtra Samithi
Manikonda Municipality, Gandipet Mandal, R.R.District

Dated the 13th March, 2025.

To
The Commissioner of Police,
Cyberabad Traffic,
Cyberabad.

Sir,

Sub:- 10th Class examinations – posting of staff at vulnerable places to avoid traffic jams – Request – Regarding.

The Telangana State Govt has announced the 10th Class examination schedule from 21st March to 4th April 2025 and the examination timings are 9.30 am to 12.30 noon. You are aware that morning 9.30 am is a very peak hour for traffic and there is every possibility of traffic congestions in some parts of Manikonda especially sairam colony renukamma temple junction, Andhra Bank junction (where the govt school is also an examination centre), Marrichettu,NeknampurChinthachetta and towards Floatilla Apartments,Panchavati colony, etc. Many a time there were lot of traffic jams causing lot of inconvenience to the commuters. In this connection it is submitted that the students appearing for 10th class examinations should not undergo tension or may not be reaching the examination centre in time due to delays on account of traffic congestions. Hence, we request that the Traffic Police may kindly be posted at all vulnerable points to clear the traffic, in case of traffic jam, so that the students will not get stuck in the traffic congestion. Kindly do the needful in this regard and oblige.

Thanking you,
Yours sincerely,

(GUTTAMEDI NARENDER) General Secretary
(P.RUPA REDDY) President – Mahila Wing
(K.DHANRAJ) Working President
(SITARAM DHULIPALA) President

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 13 మార్చి 2025** భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ ఆద్వర్యంలో ట్రాఫిక్ డి.సీ.పి – టీ.సాయి మనోహర్ ని కలిసి మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటలకు పదవ తరగతి పరీక్షలు జరుగు సందర్భముగా వాహనాల రాక పోకలతో విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని కావున మణికొండ మట్టిచెట్టు, చింతచెట్టు, పాత ఆంధ్రా బ్యాంకు, లాలమ్మ గార్డెన్, పంచవటి కాలనీ కుడల్లలో వాహనాల రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది కావున అట్టి రద్దీని నియంత్రించడానికి వ్యవస్థ సమకూర్చి విద్యార్థులకు, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగినది అందుకు సదరు డి.సి.పి సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత సహకారాన్ని అందింస్తానని తెలియ పరచినారని అతన్ని కలసిన కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేంద్ర, ముత్తంగి లక్ష్మయ్య, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, యాలాల బెన్నీ, సయ్యద్ రఫీక్ లు తెలియ చేసారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సర్కిల్ ఇన్స్పెక్టర్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 13(ప్రజాబలం)**వికారాబాద్ జిల్లా/ మర్పల్లి మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన మోమీన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకట్ మరియు మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ మర్పల్లిలో గల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిసరాలను ఆకస్మికంగా తనిఖీ చేసినారు,మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ మర్పల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించినారు మరియు సిబ్బందికి పలు శాఖా పరమైన సలహాలు సూచనలు చేశారని అని మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ తెలిపారు

# భౌతికకాయానికి నివాళులర్పించి అంత్యక్రియలలో పాల్గొన్న మువ్వ విజయ్ బాబు రాంరెడ్డి గోపాల్ రెడ్డి మేకల మల్లి బాబుయాదవ్

## దనియాకుల హనుమంతరావు కు పితృవియోగం



**ఇల్లందు ప్రతినిధి మార్చి 13 (ప్రజాబలం)** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొండాయి గూడెం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తండ్రిగారైన ధనియాకుల వీరయ్య బుధవారం సాయంత్రం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం గురువారం భౌతికకాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి తదనంతరం జరిగిన అంత్యక్రియలలో మల్లి బాబు యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. కన్న తండ్రి లేని లోటు తీర్చలేనిదని వీరయ్య చాలా సౌమ్యు లని గ్రామంలో ఇప్పటివరకు ఎవరితో తగవు అనే విషయం తెలియదని అలాంటి వ్యక్తి లేని కుటుంబం చాలా దురదృష్టకరమని, ఆ బాధను ఎవరు పూడ్చలేదని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కొండబాల కోటేశ్వరరావు దూళిపాల నాగేశ్వరావు మండల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి దమ్మాలపాటి సత్యం, భూక్య నాగేంద్రబాబు షేక్ ఫతేమహమ్మద్, మద్దినేని రమేష్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు బానోత్ నరసింహ నాయక్ మేకపోతుల మహేష్, దొడ్ల మల్లేశం, పాటిబండ్ల ప్రసాద్ చల్ల మల్లయ్య బండి లక్ష్మీనర్సు అంతోటి అచ్చయ్య, తోటకూరి శివయ్య, వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు:ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 13(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి నియోజకవర్గ, జిల్లా ప్రజలకు సంగారెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు,ప్రేమ,ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా,శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హెూలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు,వసంతాన్ని తమ జీవితాల్లోకి ఆహ్వానిస్తూ జరుపుకునే హెూలీ పర్వదిన సందర్భంగా ఆ ప్రకృతీమాత ప్రజలందరినీ చల్లగా చూడాలని చింత ప్రభాకర్ ప్రార్థించారు.

# నాకు న్యాయం చేయండి విలేకరుల సమావేశంలో బాధితుడు పతాని కృష్ణయ్య




**ఖమ్మం మార్చి 13 (ప్రజాబలం బ్యూరో)** ఖమ్మం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు పతాని కృష్ణయ్య మాట్లాడుతూ తాటిపూడి గ్రామం వైరా మండలం. నేను సివిల్ ఇంజనీరింగ్ లో మాస్టర్స్ డిగ్రీ ఉంది T G E W I D C శాఖలో సైట్ ఇంజనీర్ గా 23 సంవత్సరములు సంతృప్తికరంగా సేవలు అందించి యున్నాను . 2017 సంవత్సరంలో నేను %బూాూ% నుండి తెలంగాణ విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ లో విలీనం అయిన తర్వాత వారి మాతృశాఖ వారు జీతాలు తీసుకొని మాకు ఇవ్వలేదు . ప్రస్తుత కలెక్టర్ అనుమతి ఉన్నప్పటికీ నన్ను ఉద్యోగంలోనికి తీసుకొనకుండా బకాయి జీతాలు ఇవ్వకుండా తీవ్ర మానసిక వేదనకు తెలంగాణ విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. విన్సెంట్ రావు మానసికంగా గురి చేశారు . వైరా శాసనసభ్యులు వారి లెటర్ తెచ్చినప్పటికిని పై అధికారి స్పందించలేదు . పైగా నాపై లేనిపోని సాడీలు సంస్థ ఎండికి ఈ చెప్పారు . దాంతో సంస్థ ఎండి నన్ను వ్యక్తిగత దూషణ చేసేలా దోహదపడ్డారు . నాకు ఉద్యోగము మరియు పెండింగ్ బకాయిలు ఇస్తానని నమ్మించి నా ఆర్టిఐ దరఖాస్తును విర మింపజేసి , నాకు ఉద్యోగము మరియు బకాయలు ఇవ్వకుండా మోసం చేశారు . కనుక నా ఉద్యోగము మరియు నా బకాయిలు ఇప్పించి నన్ను ఆదుకోవాలని కోరారు

# హెూలీ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి -పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 13** :హెూలీ పండుగను ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్తగా జరుపుకోవాలని మందమర్రి పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపారు. హెూలీ పేరుతో రోడ్డు మీద వెళ్లే సంబంధంలేని వారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోడ్లపై గుంపులు గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దని కూడా సూచించారు. మద్యం సేవించి రోడ్లపై న్యూసెన్స్ క్రియేట్ చేసినా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపారు.

పండుగ రోజున నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# వైకుంఠ రథంతో భగవద్గీతను తీసివేయాలి -మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 13 :** మందమర్రి పట్టణంలో దహన సంస్కారంమునకు తీసుకెళ్లే వైకుంఠ రథం లో భగవద్గీత రికార్డు వేయడం ఆపివేలను కోరుతూ బిజెపి పట్టణ నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ తుంగపిండి రాజలింగును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ వైకుంఠ రథం వాహనంలో శివయాత్ర జరిగే సమయంలో భగవద్గీత రికార్డు వేస్తున్నారని దాని వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని దానిని వెంటనే ఆపి వేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, రాష్ట్ర నాయకులు రామటెంకి దుర్గరాజు, పట్టణ కన్వీనర్ కోలోటి శివ లు పాల్గొన్నారు.

# బోధి పాఠశాలలో హోలీ సంబరాలు



పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు లోని బోధి పాఠశాల లో హోలీ పండుగను ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకున్నారు. మొత్తం క్యాంపస్ రంగులతో కళకళలాడింది, విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఈ ప్రత్యేక సందర్భాన్ని మరింత ఉత్సాహంగా జరుపుకున్నారు.

హోలీ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రహ్లాదుడు మరియు హోలికా కథ వివరిస్తూ, మంచి ఎప్పుడూ చెడు పై గెలుస్తుందని, హోలీ పండుగను పర్యావరణహితంగా మరియు సురక్షితంగా జరుపుకోవాలని పాఠశాల కరెస్పాండంట్ సునీత రెడ్డి అన్నారు. రంగులు, సంగీతం తో అసలు వేడుక మొదలైంది. విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ, సంగీతానికి తాళం వేసి నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ముఖ్యంగా సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి, ఇందులో విద్యార్థులు నృత్యం, సంగీతం, నాటకాల ద్వారా హోలీ యొక్క మహత్తును ప్రదర్శించారు.

స్కూల్ యాజమాన్యం ఈ వేడుకలు శుభ్రత, సురక్షితత నిబంధనలకు లోబడి నిర్వహించారు. బోధి పాఠశాల లో హోలీ సంబరాలు అందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని అందించాయి. రంగులతో మెరుస్తూ, చిరునవ్వులతో, ఉల్లాసంతో, ఉత్సాహంతో హోలీ వేడుకలు ముగిశాయి. పాఠశాల డైరెక్టర్ కళ్యాణ్ రామ్ అందరికి హోలీ శుభాకాంక్షలు తెలియ చేశారు. పాఠశాల యాజమాన్యం అందరికి స్వీట్స్ పంచారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వం పంచుతదా?

## -లేకుంటే పేదలతో గృహప్రవేశం చేయించమంటారా?
## -సిపిఎం రాష్ట్ర నాయకుల డిమాండ్




**ప్రజా బలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 13** :మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం పాల చెట్టు వద్ద గల డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన పేదలకు ప్రభుత్వం పంచకుంటే, సిపియం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలతో గృహప్రవేశం చేయిస్తామని పైళ్ళ ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు,సంకె రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి తెలియజేశారు. గురువారం సిపియం మందమర్రి మండల కమిటీ ఆధ్వర్యంలో పాలచెట్టు ప్రాంతంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. పైళ్ల ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, సంకె రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిందన్నారు. మందమర్రి ఏరియాలోని పాలచెట్టు ప్రాంతంలో కోట్లాది రూపాయలతో దాదాపు 500 వరకు డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించిందని,. సర్వేల పేరుతో సంవత్సరాలు గదిపింది కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్నిరోజులు ఒక్కరికి కూడ ఇళ్ళు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు పంచడంలో చాలా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించి, నేడు ఎవ్వరికి ఇవ్వకపోవడంతో మొత్తం పిచ్చి మొక్కలతో, గోడలు బీటలు వారి, కీటికిల అద్దలు పగిలి, పందులు, కుక్కలకు అవసాలుగా అంతేకాకుండా



మందుబాబులకు, పేకాటరాయులకు ఇతర అసాంఘిక కార్యకారపాలకు అడ్డగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మారుతున్నాయన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం తమ గౌరవాన్ని నిలుపుకునే విధంగా అర్హులైన పేదలందరికీ పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పంచాలని, లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలతో ఇండ్లు లేని నిరుపేదలందరితో గృహప్రవేశం చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, ఎర్మ పున్నం, బోడెంకి చందు, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, గోమాస అశోక్, దుంపల రంజిత్ కుమార్, సామల ఉమారాణి, దాగం శ్రీకాంత్, భాగ్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగను ఆనందంగా, జరుపుకోవాలి. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

## రోడ్లపై గుమి గుడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, పరిచయంలేని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవు.




**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి-13 (ప్రజాబలం ప్రతినిధి)**హోలీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో , సురక్షితంగా జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం,పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం,బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... హోలీ వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని. యువకులు అత్యుత్సాహం ప్రదర్శింస్తూ ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన , చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. హోలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం,లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేసిన,గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా,ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని,తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేసినారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 13 :** మందమరి పట్టణానికి చెందిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సందెల మహిర పుట్టినరోజు సందర్భంగా వారి తల్లితండ్రుల సహకారంతో మందమర్రి మండలం పొన్నారం హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పంపిణీ చేశారు. అనంతరం వ్యవస్థాపన అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ 10 వ తరగతిలో మంచి మార్కులతో సాధించాలని ఆశిస్తున్నానన్నారు. పదవ తరగతి పరీక్షలు విజయానికి తొలిమెట్టు కావున
పిల్లలందరూ సాధించాలని కోరారు.
అలాగే ఇంతటి మహా కార్యక్రమానికి సహకరించిన సందెల మహీర కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్ మందమర్రి పట్టణ అధ్యక్షుడు నంది పాటరాజు, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, దాడి రాజు,ఎండీ జావిద్ పాషా ,రవీందర్, నాగరాజు, చరణ్ లు పాల్గొన్నారు.

# శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుమ్మరి మొల్లమాంబ జయంతి వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి మార్చి 13 (ప్రజాబలం)** ఖమ్మం కుమ్మర్ల ఆడపడుచు,తొలి తెలుగు కవయిత్రి శ్రీ శ్రీ శ్రీ కుమ్మర మొల్లమాంబ 585 వ జయంతి సంధర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రం లో శనగరపు ఉపేందర్ నివాసం లో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ,మజ్జిగ పంపిణి చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డాక్టర్ పద్మశ్రీ వనజీవి దరిపల్లి రామయ్య కార్పొరేటర్ కన్నం వైష్ణవి సంఘం గౌరవ సలహాదారుడు సిలివేరు జనార్దన్ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు ప్రధానకార్యదర్శి దరిపల్లి చంద్రశేఖర్ యూత్ అధ్యక్షులు దరిపల్లి వీరబాబు కోశాధికారి చలిగంటి బిక్షం కొనిజర్ల మండల అధ్యక్షులు పరుశురాములు డాక్టర్ హేమవరపు మహేష్ దేర్ విద్యాసంస్థల అధినేత దరిపల్లి కిరణ్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మీడియా ఎడిటింగ్ దరిపల్లి మహేష్ ప్రముఖ న్యాయవాది ఓరుగంటి శేషగిరిరావు కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, బాణాల లక్ష్మణ్, నాళ్ళం సతీష్, గౌరవ సలహాదారు కుదారపు సూరిబాబు,రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల్ల సుబ్బారావు మల్లెల బిక్షపతి, గౌరవ సలహాదారులు మొగిలిచర్ల భద్రయ్య, శనగారపు ఉపేందర్ ఊట్కూరు అంజి సంధ్య స్కూల్ కరస్పాండెంట్ హరినాద్ మరియు బంధుమిత్రులు దళితుల పాల్గొన్నారు

# సింగరేణి మైనింగ్ సూపర్ వైజర్ పై ప్రయివేటు కంపనీ భౌతిక దాడి

## -చోద్యం చూస్తున్న యాజమాన్యం.




మందమరి ఏరియాలోని కళ్యాణి ఖనీ ఓసి మైన్ లో బ్లాస్టింగ్ కు సంబంధించిన ఐడియల్ కంపనికి చెందిన ప్రయివేటు ఉద్యోగులు కేకే హెడ్ ఓవర్మెన్ ల పై దౌర్జన్యంగా భౌతిక దాడులు చేసి ప్రయత్నం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఏఐటీసీ నాయకులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఓవర్మేన్ యొక్క డ్యూటీలో భాగంగా పై అధికారుల ఆజ్ఞల ప్రకారం డ్యూటీ చేయవలసి ఉంటుందని, అయితే బ్లాస్టింగ్ కు సంబంధించిన రికార్డ్స్ మరియు మినిమేట్ రికార్డ్స్, ఎక్సప్లొసివ్స్ సంబంధించిన రికార్డ్స్ సంతకాలు చేయవలసి ఉంటుందని అయితే అట్టి రికార్డ్స్ సరిగ్గా లేవని,. ఐడియాలు కంపనీ ఉద్యోగులు బలవంతంగా సంతకం పెట్టించే ప్రయత్నం చేశారన్నారు. సరిగ్గా లేని రికార్డ్స్ పైనా సంతకం పెట్టనని అన్నందుకు ఐడియాలు కంపనీ చెందిన ఎంప్లాయిస్ ఓవర్మణ్ బెదిరిస్తూ, నీ అంతూ చూస్తాం అంటూ అరుస్తూ గొడవకు దిగి రచ్చ రచ్చ చేసి తన్నే ప్రయత్నం చేసినారు. కాబట్టి ఇట్టి సంఘటనను మేనేజర్ మెంటు దృష్టి కి తీసుకువేలితే కొందరు అధికారులు పట్టించు కోకుండ వ్యవహరించటం మూలంగా గురువారం మైన్ వద్ద మైనింగ్ స్టాఫ్ అంతా కలిసి నల్ల బాడ్జెస్ ధరించి నిరసన తెలియ చేయడం అయినది. మరి ఉత్పత్తి ఉత్పాదకత విషయం లో ముందు ఉండే ఫ్రంట్ లైన్ సూపర్వైసర్స్ అయిన మాకు రక్షణ లేదన్నారు. ముందు ముందు ఈ విధంగా ఉంటే ప్రయివేటు కాంట్రాక్టర్ల తోని ఉత్పత్తి విషయంలో మనుగడ లేకుండా పోతుందన్నారు. కాబట్టి ఇందుకు కారణం అయిన ప్రయివేటు ఉద్యోగుల పైనా కఠిన మైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే సింగరేణికి కాంట్రాక్టర్ల ద్వారా ప్రైవేట్ ఉద్యోగులద్వార మనుగడ లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి వంగరి రాజేశ్వర రావు, మందమర్రి మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జి గోపతి సత్యనారాయణ, ఏఐటీయూసీ బిపిఏ రీజియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి అడ్డు శ్రీనివాస్, మందమర్రి బ్రాంచి ఏఐటీయూసీ ఇన్చార్జి ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, కేకే ఓసి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రాజేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# పంచాయతీ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

## :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి-13(ప్రజాబలం ప్రతినిధి)** గ్రామాలలో ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయతీ శాఖ పని తీరు పై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీజుల వసూళ్ల పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న రెసిడెన్షియల్, కమర్షియల్ భవనాలు, ఇండ్ల ఆస్తి పన్ను 100% వసూలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో 17 రోజులు సమయం మాత్రమే ఉందని,ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను చేరుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తక్కువ ఆస్తి పన్ను వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ చేశారు. ఆస్తి పన్ను చెల్లించిన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. గ్రామాలలో అవసరమైన చోట ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను విలువ పెంచాలని, రీ - అసెస్మెంట్ చేసి సరైన ఆస్తుల విలువ ప్రకారం పన్ను వసూలు చేయాలని సూచించారు. గ్రామాలలో వ్యాపారాల ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సకాలంలో జరిగేలా చూడాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎక్కడైనా వ్యాపారాలు నిర్వహిస్తే సీజ్ చేయాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ పన్ను ముందుగా వసూలు చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్రామాలలో మల్టీ పర్పస్ సిబ్బంది వేతనాలు ఎప్పటికప్పుడు పంచాయతీ నిధుల నుంచి చెల్లించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల పరిసరాలలో అపరిశుభ్రత అధికంగా గమనిస్తున్నామని, దీన్ని నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పరిశుభ్రత పట్ల శ్రద్ధ పెట్టాలని అన్నారు. రోడ్లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, ప్రతి రోజు ప్రజల నుంచి చెత్త సేకరణ జరగాలని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు క్లియర్ చేయాలని అన్నారు. ఆమోదించిన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల నుంచి ఫీజు వసూలు చేయాలని, దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా చూడాలని, ప్రజలు ప్రభుత్వం కల్పించిన 25% రీబెట్ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ చేసుకోకపోతే ఇంటి నిర్మాణం అనుమతులు, ఇతరులకు అమ్మేందుకు ఆస్కారం ఉండదని, ఎల్.ఆర్.ఎస్. చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డి.పి.ఓ. శరిపుద్దీన్, డి.ఎల్.పి.ఓ. నరేష్, డి.టి.సి.పి.ఓ. అన్సర్, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com